V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

ప్రజా విశ్వంభర

అక్షరం సాక్షిగా..

బుధవారం
14-01-2026

సంపుటి : 01 | సంచిక : 184 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్

కేటీఆర్‌కు అరుదైన ఆహ్వానం

- అంతర్జాతీయ వేదికపై విశిష్ట వక్తగా కేటీఆర్
- కొలంబియా బిజినెస్ స్కూల్ నుంచి ఆహ్వానం

2

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల తుది ఓటర్ల జాబితా విడుదల

- 25,62,369 మంది పురుష ఓటర్లు కాగా.. 26,80,014 మంది మహిళా ఓటర్లు
- రాష్ట్రంలో గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్ల ఎన్నికలకు రంగం సిద్ధం

2

జమ్ము-కాశ్మీర్ సరిహద్దులో కలకలం

- పట్టుబడ్డ పాక్ బెలూన్.. డ్రోన్ల చొరబాటు విఫలం

విశ్వంభర, నేషనల్ బ్యూరో : జమ్ముకాశ్మీర్ అంతర్జాతీయ సరిహద్దు, నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్ వైపు నుంచి గూఢచర్య ప్రయత్నాలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. సోమవారం కథువా జిల్లాలో ఒక అనుమానాస్పద బెలూన్ లభించగా, ఆదివారం రాత్రి వివిధ ప్రాంతాల్లో పాక్ డ్రోన్లు చొరబడేందుకు ప్రయత్నించడం కలకలం రేపింది. కథువా జిల్లా పరిధిలోని పహర్‌పూర్ ప్రాంతంలో ఎరుపు రంగులో ఉన్న ఒక హృదయాకార బెలూన్‌ను భద్రతా బలగాలు సోమవారం స్వాధీనం చేసుకున్నాయి. ఈ బెలూన్ పాకిస్తాన్ వైపు నుంచే గాలికి కొట్టుకొచ్చినట్లు అధికారులు భావిస్తున్నారు. గతంలో అర్నియా సెక్టార్‌లో కూడా.. మిగతా2లో...

సీఎం రేవంత్ జిల్లాల బాట

జనవరి 16 నుంచి రెండు దఫాల్లో సాగనున్న పర్యటనలు

త్రిముఖ వ్యూహంతో ప్రచార భేరి..ఖరారైన రోడ్ మ్యాప్

- పట్టణ ప్రాంతాల్లో పార్టీ బలాన్ని పెంచేలా బహిరంగ సభలు, కార్నర్ మీటింగ్ లు
- వివిధ జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు శంకుస్థాపనలు

విశ్వంభర, తెలంగాణ న్యూస్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటనలకు సిద్ధమయ్యారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడంతో పాటు, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా నిరసన సభలు నిర్వహించడమే లక్ష్యంగా సీఎం రోడ్‌మ్యాప్ ఖరారైంది. జనవరి 16 నుంచి రెండు దఫాల్లో ఈ పర్యటనలు సాగనున్నాయి. ఈ సారి పర్యటనను సీఎం రేవంత్ రెడ్డి అత్యంత వ్యూహాత్మకంగా ప్లాన్ చేశారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా అటు అభివృద్ధి, ఇటు పోరాట పంథాను ఎంచుకున్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణ ప్రాంతాల్లో పార్టీ బలాన్ని పెంచేలా బహిరంగ సభలు, కార్నర్ మీటింగ్లు ఏర్పాటు చేయనున్నారు. దీంతో పాటు వివిధ జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ కేంద్రంపై పోరు బాట చేపట్టనున్నారు.

తొలి విడత షెడ్యూల్..

మొదటి విడతలో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల్లో సీఎం పర్యటించనున్నారు. జనవరి 16న నిర్మల్‌లో బహిరంగ సభ, అభివృద్ధి పనులకు శ్రీకారం చేయనున్నారు. 17న జడ్చర్లలో కార్యకర్తలతో భేటీ, ఎన్నికలపై దిశానిర్దేశం చేయనున్నారు.

18న పాలేరు, ఖమ్మం జిల్లా కేంద్రాల్లో పర్యటించనున్నారు. అదే రోజు మేడారంలో జరిగే కేబినెట్ భేటీలో పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం.

పెట్టుబడులే లక్ష్యంగా విదేశీ పర్యటన..

జనవరి 19న సీఎం రేవంత్ రెడ్డి మేడారం అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం నేరుగా విదేశీ పర్యటనకు బయలుదేరనున్నారు. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా సింగపూర్, అమెరికా, స్విట్జర్లాండ్‌లోని దావోస్ లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలు, సమావేశాల ముగింపు అనంతరం ఫిబ్రవరి 1న తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు.

ఫిబ్రవరి 3 నుంచి మలి విడత

విదేశీ పర్యటన ముగిసిన వెంటనే ఫిబ్రవరి 3వ తేదీ నుంచి రెండో విడత.. మిగతా2లో...

బాబుకు బిగ్ రిలీఫ్..

- స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కేసు క్లోజ్
- చంద్రబాబుతో పాటు 37 మందిపై కొనసాగుతున్న విచారణ నిలిపివేత
- ఈ కేసు 'మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్' కారణంగా నమోదైందిగా పేర్కొన్న న్యాయస్థానం
- ఉత్తర్వులు జారీ చేసిన ఏసీబీ కోర్టు

2

హైదరాబాద్ వేదికగా మరో అంతర్జాతీయ క్రీడా సంబరరం

- గచ్చిబౌలి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో మహిళల హాకీ వరల్డ్ కప్ క్వాలిఫైయర్స్
- మార్చి 8 నుంచి పోరు ప్రారంభం..
- తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న ఎఫ్ఐహెచ్
- పోస్టర్‌ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

విశ్వంభర, తెలంగాణ బ్యూరో : భాగ్యనగరం మరో అంతర్జాతీయ క్రీడా సంబరానికి వేదిక కానుంది. మహిళల హాకీ వరల్డ్ కప్ క్వాలిఫయింగ్ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చే అవకాశాన్ని హైదరాబాద్ దక్కించుకుంది. ఈ మేరకు అంతర్జాతీయ హాకీ సమాఖ్య (FIH) ప్రతినిధులు తెలంగాణ ప్రభుత్వంతో అధికారికంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మేరకు అంతర్జాతీయ హాకీ సమాఖ్య అధ్యక్షుడు తయ్యబ్ ఇక్రామ్ మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా టోర్నీ నిర్వహణ, వసతులు, క్రీడా ప్రాంగణాల అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఈ మెగా ఈవెంట్‌కు సంబంధించిన అధికారిక పోస్టర్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భారత హాకీ సమాఖ్య (హెచ్ఐ) అధ్యక్ష, కార్యదర్శులు దిలీప్ తిర్కీ, భోలానాథ్ సింగ్‌తో పాటు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, సలహాదారు జితేందర్ రెడ్డి, క్రీడా కార్యదర్శి జయేశ్ రంజన్, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీ బాలాదేవి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా హబ్‌గా హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణను గ్లోబల్ స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయి హాకీ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని చెప్పారు. ఈ టోర్నీ నిర్వహించడం ద్వారా మున్ముందు నగరాన్ని అత్యుత్తమ స్థాయి క్రీడా కేంద్రంగా మార్చే క్రమంలో ఇది మరో ముందడుగు అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

టోర్నీ విశేషాలివే

మహిళల హాకీ వరల్డ్‌కప్‌లో భాగంగా జరిగే క్వాలిఫయింగ్ టోర్నీని హైదరాబాద్ గచ్చిబౌలి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తారు. మార్చి 8వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఈ పోటీలు జరుగుతాయి. ఇందులో భారత్‌తో పాటు ఇంగ్లండ్, స్కాట్లాండ్, దక్షిణ కొరియా, ఇటలీ, ఉరుగ్వే, వేల్స్, ఆస్ట్రియా మొత్తం 8 జట్లు పాల్గొననున్నాయి. ఈ టోర్నీలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన జట్లు నేరుగా మహిళల హాకీ వరల్డ్ కప్‌కు అర్హత సాధిస్తాయి. సొంతగడ్డపై భారత మహిళల జట్టు సత్తా చాటి వరల్డ్ కప్ బెర్తును ఖాయం చేసుకోవాలని క్రీడాభిమానులు కోరుకుంటున్నారు. ఈ టోర్నీ కోసం గచ్చిబౌలిలోని హాకీ స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేయనున్నారు.

సీఎం రేవంత్ జిల్లాల బాట

(మొదటి పేజీ తరువాయి)

పర్యటనలు ప్రారంభమవుతాయి. వరుసగా ఆరు రోజుల పాటు నల్లగొండ, కరీంనగర్, రంగారెడ్డి, వరంగల్, మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో సీఎం పర్యటించనున్నారు. ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేస్తూనే, ఉపాధి హామీ నిరసన సభలను భారీ ఎత్తున నిర్వహించేలా స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలకు ఇప్పటికే ఆదేశాలు జారీ అయ్యాయి. మొత్తానికి, మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వాతావరణాన్ని కాంగ్రెస్‌కు అనుకూలంగా మార్చుకోవాలని రేవంత్ రెడ్డి పక్కా ప్లాన్‌తో ముందుకు సాగుతున్నారని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

ఆటో డెబిట్ కాదు.. అది ఆటో దోపిడీ

- దాసోజు శ్రవణ్

విశ్వంభర, హైదారాబాద్ : ట్రాఫిక్ చలాన్ల సొమ్మును వాహనదారుల బ్యాంక్ ఖాతాల నుంచి నేరుగా కట్ చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రేవంత్ రెడ్డికి కనీసం రాజ్యాంగంపై అవగాహన లేదని, ఆయన మాటలు అజ్ఞానానికి పరాకాష్ట అని మండిపడ్డారు. ప్రజల వ్యక్తిగత ఆస్తి హక్కులను హరించే అధికారం ముఖ్యమంత్రికి ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో రాజ్యాంగబద్ధమైన పాలన కాకుండా 'అనుముల రాజ్యాంగం' నడుస్తోందని దాసోజు శ్రవణ్ ఎద్దేవా చేశారు. పింఛన్లు, రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాలను ఆటో క్రెడిట్ చేయడంలో విఫలమైన ప్రభుత్వం, కేవలం పేదల సొమ్మును దోచుకోవడానికే ఆటో డెబిట్ విధానాన్ని తీసుకురావాలని చూడటం దారుణమన్నారు. చలాన్లు వేసే ముందు రోడ్ల మీద ఉన్న గుంతలను పూడ్చాలని డిమాండ్ చేశారు. ఆటో డెబిట్ కాదు.. అది ఆటో దోపిడీ అని విమర్శించారు. సీఎం వాడుతున్న కార్ల మీద కూడా మూడు చలాన్లు ఉన్నాయని, నోరు జారినందుకు రేవంత్ రెడ్డికి కూడా చలాన్లు వేయాలా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నోటి నుంచి వచ్చే ప్రతి మాటకూ చట్టబద్ధత ఉండాలని, అలా కాకుండా నోటికి ఏది వస్తే అది మాట్లాడితే ప్రభుత్వం ఒక జోకర్‌గా మిగిలిపోతుందని శ్రవణ్ హెచ్చరించారు. రేవంత్ రెడ్డి నిర్ణయాలు తుగ్లక్ నిర్ణయాలను తలపిస్తున్నాయని, ఇష్టం వచ్చినట్లు అకౌంట్ల నుంచి డబ్బులు వసూలు చేస్తే కోర్టులు ఊరుకోవని స్పష్టం చేశారు. ఈ అంశంపై ముఖ్యమంత్రికి ఐదు పేజీల బహిరంగ లేఖ రాస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

కేటీఆర్‌కు అరుదైన ఆహ్వానం

విశ్వంభర, తెలంగాణ బ్యూరో : తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుకు అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలోని ప్రతిష్టాత్మక కొలంబియా బిజినెస్ స్కూల్నిర్వహించే '21వ వార్షిక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్ 'లో ప్రసంగించాల్సిందిగా ఆయనకు ఆహ్వానం అందింది. 2026, ఏప్రిల్ 4న న్యూయార్క్ నగరంలో ఈ సదస్సు జరగనుంది. కొలంబియా యూనివర్సిటీకి చెందిన 'సౌత్ ఆసియా బిజినెస్ అసోసియేషన్ ' ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో కేటీఆర్ తెలంగాణను ప్రపంచ పటంలో నిలిపిన తీరు, ఐటీ, పరిశ్రమల రంగంలో ఆయన చేసిన అసాధారణ కృషిని గుర్తిస్తూ ఈ ఆహ్వానం పంపినట్లు నిర్వాహకులు తెలిపారు. భారతదేశ వ్యాపారం, ఆవిష్కరణలు, విధాన నిర్ణయ రంగాలపై మేధోమథనం జరిగే ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక వేదికలలో ఈ కాన్ఫరెన్స్ ఒకటి.

ప్రముఖుల సమక్షంలో..

ఈ సదస్సులో ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ సంస్థ 'జెరోధా' వ్యవస్థాపకులు నిఖిల్ కామత్ ప్రధాన వక్తగా పాల్గొననున్నారు. గతంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, పాలో ఆల్టో నెట్‌వర్క్స్ సీఈఓ నికేశ్ అరోరా వంటి హేమాహేమీలు ఈ వేదికపై ప్రసంగించారు. ఇప్పుడు కేటీఆర్ తన ఆలోచనలను పంచుకోనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

గ్లోబల్ లీడర్‌గా కేటీఆర్..

ఇటీవలే హార్వర్డ్ విశ్వవిద్యాలయం నుంచి కూడా కేటీఆర్‌కు ఆహ్వానం అందిన విషయం తెలిసిందే. గతంలో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఆయన చేసిన ప్రసంగం అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంది. వరుసగా ప్రపంచ ప్రసిద్ధ విద్యా సంస్థల నుంచి ఆహ్వానాలు రావడం, కేటీఆర్ నాయకత్వం, విజన్‌కు అంతర్జాతీయ స్థాయిలో ఉన్న గుర్తింపునకు నిదర్శనంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రజా సేవలో ఆయన పాత్ర, భారతదేశ అభివృద్ధి పథంలో ఆయన పోషించిన క్రియాశీలక బాధ్యతను కొనియాడుతూ నిర్వాహకులు ఆయనను 'విశిష్ట వక్త'గా ఆహ్వానించారు.

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల

తుది ఓటర్ల జాబితా విడుదల

విశ్వంభర, హైదరాబాద్ : తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. వీరిలో 25,62,369 మంది పురుష ఓటర్లు కాగా.. 26,80,014 మంది మహిళా ఓటర్లు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉండటం గమనార్హం.నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉండగా.. కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా.. అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు ఉన్నారు.రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలక శాఖ కసరత్తు ముమ్మరం చేసింది. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత నోటిఫికేషన్ విడుదల కానుంది. జనాభా ప్రాతిపదికన వార్డులు, డివిజన్లు, ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. మొత్తం ఎన్నికల పర్వంలో రిజర్వేషన్ల ప్రక్రియ అత్యంత కీలకం కావడంతో అధికారులు దీనిని సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్ల ఎన్నికలకు రంగం సిద్ధమైన సంగతి తెలిసిందే.

వేసవిలో బీర్ల కొరత రావద్దు

బీర్ల తయారీ మరింత పెంచండి

బ్రూవరీలకు ఎక్సైజ్ అధికారులు ఆదేశం

విశ్వంభర, హైదరాబాద్ : రాబోయే సమ్మర్ లో బీర్ల తయారీని మరింత పెంచాలంటూ తెలంగాణ ప్రభుత్వం బ్రూవరీలను ఆదేశించింది. సమ్మర్ లో బీర్లకు ఎక్కువ డిమాండ్ ఉంటుంది కాబట్టి.. ఆ మేరకు ఉత్పత్తికి ఏర్పాట్లు చేసుకోవాలని ఎక్సైజ్ కార్యదర్శి రఘునందన్ రావు, ఎక్సైజ్ కమిషనర్ హరి కిరణ్ తెలిపారు. మంగళవారం బ్రూవరీలను వీరిద్దరూ పరిశీలించి.. కంపెనీలకు కీలక సూచనలు చేశారు. గతేడాది వేసవిలో బీర్లు 2.30లక్షల కేసులు అమ్ముడయ్యాయని.. ఈ సమ్మర్ లో 2.50 లక్షల కేసుల దాకా చేరొచ్చని రఘునందన్ రావు, హరి కిరణ్ అంచనా వేశారు. బీర్ల సరఫరాలో ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలన్నారు.

బాబుకు బిగ్ రిలీఫ్

విశ్వంభర, ఏపీ బ్యూరో : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు న్యాయపరమైన ఊరట లభించింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆయనపై నమోదు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కేసును ఏసీబీ ప్రత్యేక కోర్టు ముగించింది. ఈ కేసులో చంద్రబాబు నాయుడుతో పాటు మొత్తం 37 మందిపై కొనసాగుతున్న విచారణను మూసివేస్తూ సోమవారం కోర్టు తుది ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ వ్యవహారం అధికారికంగా ముగిసినట్లైంది.వైసీపీ పాలనలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో రూ.371 కోట్ల మేర నిధులు దుర్వినియోగమయ్యాయంటూ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో చంద్రబాబు నాయుడును ప్రధాన నిందితుడిగా పేర్కొంటూ 2023 సెప్టెంబర్ 9న అరెస్టు చేసింది. అప్పట్లో ఈ అరెస్టు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనం రేపింది. అనంతరం ఈ కేసుపై టీడీపీ తరఫున ఏసీబీ కోర్టు, హైకోర్టుల్లో న్యాయపోరాటం కొనసాగింది. హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో చంద్రబాబు నాయుడు సుమారు 53 రోజుల పాటు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉన్న తర్వాత 2023 అక్టోబర్ 31న విడుదలయ్యారు. ఆ తర్వాత కూడా ఆయన బెయిల్‌ను రద్దు చేయాలని వైసీపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ, ఆ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. దీంతో అప్పట్లోనే చంద్రబాబుకు పెద్ద ఊరట లభించింది.ఇక తాజాగా, ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తును పూర్తి చేసిన సీఐడీ, తగిన నిర్ణయం తీసుకోవాలని కోరుతూ ఏసీబీ కోర్టులో తుది నివేదికను దాఖలు చేసింది. అయితే స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అప్పటి ఛైర్మన్ అజయ్‌రెడ్డి, తీర్పు వెలువరించే ముందు తన వాదనలు వినాలని కోరుతూ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై ప్రాసిక్యూషన్, సీఐడీ, పిటిషనర్ తరఫు న్యాయవాదులు విస్తృతంగా వాదనలు వినిపించారు.అన్ని పక్షాల వాదనలను పరిశీలించిన అనంతరం ఏసీబీ ప్రత్యేక కోర్టు అజయ్‌రెడ్డి పిటిషన్‌ను తోసిపుచ్చింది. సీఐడీ వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి, ఈ కేసు 'మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్' కారణంగా నమోదైనదిగా పేర్కొంటూ విచారణను పూర్తిగా ముగించారు. ఈ ఉత్తర్వులతో చంద్రబాబు నాయుడుతో పాటు కేసులో ఉన్న మొత్తం 37 మంది నిందితులు అన్ని ఆరోపణల నుంచి విముక్తి పొందారు. ఈ తీర్పు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా భావిస్తున్నారు.

పెల్లుబికిన ప్రజాగ్రహం.. 2 వేల మంది మృతి..!!

విశ్వంభర, నేషనల్ బ్యూరో: ఇరాన్‌లో గత రెండు వారాలుగా కొనసాగుతున్న నిరసనలు ఇప్పుడు దేశాన్ని కుదిపేసే స్థాయికి చేరుకున్నాయి. ఈ ఆందోళనల్లో భద్రతా సిబ్బందితో పాటు సామాన్య ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోయినట్లు తాజాగా ఒక సీనియర్ ఇరానియన్ అధికారి వెల్లడించారు. రాయిటర్స్ వార్తా సంస్థతో మాట్లాడిన ఆయన, ఇప్పటివరకు దాదాపు 2,000 మంది మరణించారని తెలిపారు. ఇంత భారీ సంఖ్యలో మరణాలు సంభవించాయని ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా అంగీకరించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అయితే మృతుల్లో ఎంతమంది పౌరులు, ఎంతమంది భద్రతా బలగాల సిబ్బంది ఉన్నారనే వివరాలను మాత్రం వెల్లడించలేదు.

దేశంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, స్థానిక కరెన్సీ రియాల్ విలువ భారీగా పడిపోవడం వంటి కారణాలతో ప్రజలు ఆగ్రహంతో రోడ్లపైకి వచ్చారు. ఈ నిరసనలు 2025 డిసెంబర్ 28న తెహ్రాన్‌లోని గ్రాండ్ బజార్‌లో ప్రారంభమై, తక్కువ సమయంలోనే దేశవ్యాప్తంగా ఉన్న 31 రాష్ట్రాలకు విస్తరించాయి. ప్రభుత్వం మాత్రం ఈ హింసాత్మక ఘటనలకు ఉగ్రవాద గుంపులే కారణమని ఆరోపిస్తోంది. ప్రజలతో పాటు భద్రతా సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడులు చేశారని పేర్కొంది.

1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అధికారంలోకి వచ్చిన మతపరమైన పాలనకు ఇది గత మూడేళ్లలోనే అతిపెద్ద అంతర్గత సవాలుగా మారిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆర్థిక సమస్యలపై ప్రజలు నిరసన వ్యక్తం చేయడం సహజమేనని చెబుతూనే, ప్రభుత్వం కఠిన భద్రతా చర్యలను అమలు చేస్తోంది. ఈ అల్లర్ల వెనుక అమెరికా, ఇజ్రాయెల్ వంటి విదేశీ శక్తుల హస్తం ఉందని ఇరాన్ ప్రభుత్వం ఆరోపణలు చేస్తోంది.

ఇదిలా ఉండగా, గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడంతో వాస్తవ పరిస్థితులపై సమాచారం బయటకు రావడం కష్టంగా మారింది. అయినప్పటికీ, భద్రతా బలగాలు మరియు నిరసన కారుల మధ్య జరిగిన ఘర్షణలు, కాల్పులకు సంబంధించిన వీడియోలు బయటకు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఇరాన్ ప్రభుత్వం ఇకపై ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందన్నది దేశీయంగానే కాక అంతర్జాతీయంగా కూడా తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.

బీర్లపై ఉన్న శ్రద్ధ యూరియాపై ఏది?

- శ్రీనివాస్ గౌడ్

విశ్వంభర, హైదరాబాద్ : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్యం అమ్మకాలపై ఉన్న శ్రద్ధ, రైతుల సంక్షేమంపై లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మండిపడ్డారు. ఎక్సైజ్ శాఖ కార్యదర్శి మద్యం కంపెనీల చుట్టూ తిరుగుతూ, పచ్చే ఎండాకాలం కోసం బీర్ల ఉత్పత్తిని పెంచాలని సూచించడం ప్రభుత్వ ప్రాధాన్యతలకు అద్దం పడుతోందని ఎద్దేవా చేశారు. రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. ఎక్సైజ్ అధికారులు మద్యం కంపెనీల చుట్టూ తిరిగే బదులు, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందేలా చూడాలని హితవు పలికారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, సాగు నీరు అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టళ్లు, ఆసుపత్రుల్లో కనీస వసతులు లేక ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక అవసరాలను తీర్చడం మానేసి, కేవలం మద్యం ద్వారా వచ్చే ఆదాయం పెంచుకోవడమే లక్ష్యంగా పాలన సాగించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన పంథా మార్చుకుని సామాన్యుల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

జమ్ము-కాశ్మీర్ సరిహద్దులో కలకలం

(మొదటి పేజీ తరువాయి)

ఇటువంటి బెలూన్లు లభించిన నేపథ్యంలో, వీటి ద్వారా ఏవైనా రహస్య సమాచారాన్ని సేకరిస్తున్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో వరుసగా బెలూన్లు, డ్రోన్లు కనిపించడం వెనుక పాక్ ఉగ్రవాద సంస్థలు లేదా గూఢచారి సంస్థల హస్తం ఉండవచ్చని, డ్రోన్ల ద్వారా ఆయుధాలు, డ్రగ్స్, కరెన్సీని భారత భూభాగంలోకి చేరవేస్తారని భద్రతా దళాలు అనుమానిస్తున్నాయి.

డ్రోన్ల చొరబాటుకు సైన్యం చెక్..

బెలూన్ కనిపించడానికి ఒకరోజు ముందు (ఆదివారం రాత్రి), రాజౌరి జిల్లాలోని నౌషేరాజౌరి సెక్టార్ వద్ద సరిహద్దు దాటేందుకు ప్రయత్నించిన కొన్ని అనుమానాస్పద పాకిస్తాన్ డ్రోన్లను భారత సైన్యం గుర్తించింది. వెంటనే అప్రమత్తమైన సైనికులు మెషీన్ గన్‌లతో కౌంటర్ ఎటాక్ ప్రారంభించడంతో, ఆ డ్రోన్లు వెనుదిరిగి పాక్ భూభాగంలోకి వెళ్లిపోయాయి. జంగర్, కలాల్ ప్రాంతాల్లో భారీగా కాల్పుల శబ్దం వినిపించిందని స్థానికులు తెలిపారు. ఇదే సమయంలో సాంబ, పూంచ్ జిల్లాల్లో కూడా డ్రోన్ల కదలికలు ఉన్నట్లు నివేదికలు అందినట్లు సమాచారం. ఈ ఘటనల నేపథ్యంలో సరిహద్దు వెంబడి హై అలర్ట్ ప్రకటించారు. పోలీసులు, BSF బలగాలు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఉన్నతాధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, సరిహద్దు గ్రామ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



కూకట్‌పల్లి రాజీవ్‌గాంధీ నగర్‌లో భారీ అగ్ని ప్రమాదం

విశ్వంభర, హైదరాబాద్: కూకట్‌పల్లి రాజీవ్‌గాంధీ నగర్‌లోని గ్యాస్ రీఫిల్లింగ్ సెంటర్‌లో మంగళవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. గ్యాస్ రీఫిల్లింగ్ జరుగుతున్న సమయంలో ఒక్కసారిగా గ్యాస్ లీక్ కావడంతో మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ జరుపుతున్నారు.

మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం

- మంచుకొండ ఎత్తిపోతల పథకం జాతికి అంకితం
- నా హయంలో 300 లిఫ్టులను ఏర్పాటు చేశాం
- ఎత్తిపోతల ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

విశ్వంభర, ఖమ్మం : రాబోయే మూడు సంవత్సరాలలో ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ అగ్రస్థానంలో నిలవాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆయన రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్, మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి ప్రారంభించి జాతికి అంకితం చేశారు.అనంతరం మంచుకొండలో ప్రాజెక్టు నీటి డెలివరీ సిస్టం వద్ద పూలతో కృష్ణ నీటికి మంత్రి ఘన స్వాగతం పలికారు. రైతులనుద్దేశించి మాట్లాడుతూ.. గత ఏడాది ఇదే రోజు మంచుకొండ ఎత్తిపోతల పథకం శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఏడాది కాలంలోనే సాగు నీరు విడుదల చేస్తామని హామీ ఇచ్చి మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ల సహకారంతో ఈ పనులను సకాలంలో పూర్తి చేశామని తెలిపారు. రఘునాథపాలెం మండలంలో గిరిజనులు, చిన్న, సన్న కారు రైతులు అధికంగా ఉంటారని, వీరికి కృష్ణ నీరు అందించేందుకు నాగార్జున సాగర్ ఎడమ కాల్వపై లిఫ్ట్ ఏర్పాటు చేసి సాగు నీటీ ఆకాంక్ష తీర్చామని పేర్కొన్నారు.తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు 300 వరకు లిఫ్టు ఏర్పాటు చేశాం. ఎన్ఎస్పీ మీద మంచుకొండ ఎత్తిపోతల పథకం చివరి లిఫ్ట్ అని, సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేసుకుంటే గోదావరి జలాలు పుష్కలంగా మనకు లభిస్తాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా అనేక ఆర్థిక ఆటంకాలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని.. రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు వైపు దృష్టి సారించాలని మంత్రి సూచించారు.

రోడ్డు భద్రత ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత

- ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య

విశ్వంభర, సరూర్ నగర్ : రోడ్డు భద్రత ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత దినోత్సవాల్లో భాగంగా మల్కాజ్గిరి కమిషనరేట్ పరిధిలోని సరూర్నగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ పేరుతో సరూర్నగర్ డివిజన్లోని వెంకటేశ్వర కాలనీ రోడ్ నెంబర్ 3 లో గల కమ్యూనిటీ హాల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాల బారిన పడకుండా మనల్ని మన కుటుంబాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. మనిషి ప్రాణం చాలా విలువైందని అన్నారు. బైక్ నడిపే అప్పుడు హెల్మెట్, కారు నడిపే అప్పుడు సీట్ బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని తద్వారా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. ఎవరైనా ప్రమాదానికి గురైనప్పుడు ఆ ఇన్సిడెంట్ ని వీడియోలు ఫోటోలు తీస్తూ కూర్చోకుండా క్షతగాత్రుని దగ్గరలోని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయాలని కృష్ణయ్య సూచించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అధికారులు, రవాణా శాఖ అధికారులు, ఆర్థోపెడిక్ వైద్యులు ప్రజలకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. అనంతరం సరూర్నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి అందరితో ట్రాఫిక్ రూల్స్ పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సరూర్నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సైలు మహేందర్, లక్ష్మణ్, నారయ్య, శిరీష, కాలనీ అధ్యక్షుడు గండు ధనం రెడ్డి, సెక్రటరీ కనకారావు, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కలకు కుని ఆపరేషన్ చేయాలి

- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

విశ్వంభర, నాగోల్ : వీధి కుక్కలను పట్టుకొని పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయాలని ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సహారా ఎస్టేట్స్ కాలనీ,వీరన్నగుట్ట కాలనీవాసుల కోరిక మేరకు అసోసియేషన్ బస్తి నందు జరిగిన సమావేశంలో వెటర్నరీ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వెటర్నరీ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే పదిహేను రోజుల్లో సహారా మరియు వీరన్నగుట్ట పరిసర ప్రాంతాల్లో రోడ్డు మీద తిరిగే విధి కుక్కలను పట్టుకొని పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయాలని ఆదేశించారు. ఇంట్లో మిగిలిన తినుబండారాలు,అన్నం తదితర వస్తువులు తమ,తమ కాలనీల నందు ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ఒక నిర్దిష్టమైన స్థలం ఎంపిక చేసుకొవలని అన్నారు. లేదా చెత్త బండి వారికి వేయాలని కోరారు. ప్రస్తుతం ఫతుళ్ళగూడ జంతు కేంద్రం నందు దాదాపు 650 కుక్కలకు ప్రతిరోజు భోజనం పెడుతూ సంరక్షణ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే ఆపరేషన్ చేసిన కుక్కలను దూర అడవుల్లో వదలాలని అధికారులను కోరడం జరిగింది. అనంతరం ఎల్.బి.నగర్ వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జంతు సంరక్షణ చట్టం ప్రకారం ఎక్కడ కుక్కలను పట్టుకుంటామో మళ్ళీ తిరిగి ఆపరేషన్ చేసి అక్కడే వదలాలని చట్టం ఉందని అన్నారు. దూర ప్రాంతాల్లో వదిలే హక్కు లేదని అన్నారు. అలాగే వెటర్నరీ సిబ్బందిని పెంచి కుక్కలను పట్టుకొని వాటికి రేబిస్ రాకుండా ఇంజెక్షన్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, మల్లీశ్వరి రెడ్డి, కోసనం ధనలక్ష్మి, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, రుద్ర యాదగిరి, విజయ్ భాస్కర్ రెడ్డి, చంద్రారెడ్డి, అనిల్ కుమార్, కెకెఎల్ గౌడ్, వెంకన్న, పారంద నర్సింగ్, సురేష్ కాలనీవాసులు జానీ, ప్రభాకర్, ఓబి సింగ్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాల్లో దేప సురేఖ భాస్కర్ రెడ్డి

విశ్వంభర, ఎల్బీనగర్ : మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీలో సంక్రాంతి సంబరాలలో రాష్ట్ర నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలలో రామకృష్ణాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు పంచుకున్నారు.ఈ సందర్భంగా దేప సురేఖ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను అందరూ కలిసికట్టుగా జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. కాలనీలలో ఇలాంటి కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సంక్రాంతిని 'కోతల పండుగ' అని కూడా పిలుస్తారు. చేతికి వచ్చిన పంటను చూసి మురిసిపోతూ, ఆ ఆనందాన్ని ప్రకృతితో పంచుకుంటారు. రైతులు తమ శ్రమ ఫలించినందుకు కృతజ్ఞతగా సూర్యభగవానుడికి నైవేద్యాలు సమర్పిస్తారు. ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి, వాటి మధ్యలో ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలను ఉంచి పూలతో అలంకరిస్తారు. ఇది లక్ష్మీ దేవికి ఆహ్వానం పలుకుతుందని నమ్మకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ , చిలక నరసింహారెడ్డి, తోట శ్రీనివాస్, రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నా గణేష్ , బండి మధుసూదన్ రావు, అంజయ్య, ప్రెసిడెంట్ సెక్రటరీలు, వంశీ, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, రామారావు ,సంజీవ రెడ్డి, గట్ల రవీంద్ర,మధు, తలాటి రమేష్ నేత, ముప్పిడి లింగా స్వామి గౌడ్, రామకృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కైట్ ఫెస్టివల్ షురూ

విశ్వంభర, తెలంగాణ బ్యూరో: సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ వేదికగా అంతర్జాతీయ కైట్స్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్ 2026 ఘనంగా ప్రారంభం అయ్యింది. ఈ వేడుకలు నేటి నుంచి జనవరి 15వ తేదీ వరకు జరగనున్నాయి. అంతర్జాతీయ కైట్స్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్ - 2026ను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు. భారీగా సందర్శకులు తరలివచ్చే అవకాశం ఉండటంతో, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక నియంత్రణ చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపులు, రహదారి మూసివేతలు, పార్కింగ్ ఏర్పాట్లపై సమగ్ర అడ్వైజరీ విడుదల చేశారు. వివరాలు పాయింట్ వైజ్‌గా ఇలా ఉన్నాయి.

ట్రాఫిక్ నియంత్రణ – తేదీలు & సమయం

జనవరి 13, 14, 15 తేదీల్లో

ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు పరేడ్ గ్రౌండ్స్ పరిసర ప్రాంతాల్లో అవసరాన్ని బట్టి ట్రాఫిక్ మళ్లింపులు, రహదారి మూసివేతలు అమల్లో ఉంటాయి.

ఈ రోజుల్లో ఆ ప్రాంతాల వైపు వెళ్లే వారు వీలైనంత వరకు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని పోలీసులు సూచించారు.

ట్రాఫిక్ మళ్లింపులు ఉండే ప్రధాన రహదారి

* CTO క్రాస్ రోడ్ - ప్లాజా క్రాస్ రోడ్ - టివోలి క్రాస్ రోడ్ మధ్య రహదారి అవసరాన్ని బట్టి తాత్కాలికంగా మూసివేయబడుతుంది.
* ఈ మార్గాల్లో వెళ్లే వాహనాలను ఇతర రూట్లకు మళ్లిస్తారు.

ఎక్కువ రద్దీ ఉండే జంక్షన్లు

* కింది ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉందని పోలీసులు తెలిపారు:
* సీటీఓ జంక్షన్ & ప్లాజా జంక్షన్
* టివోలి జంక్షన్ & పికెట్ జంక్షన్
* సికింద్రాబాద్ క్లబ్ (ఇన్ గేట్) & ఎన్సీసీ
* స్వీకార్ ఉపకార్, వైఎంసీఏ, ఎస్బీఐ జంక్షన్లు
* బలమ్రాయి, బ్రూక్‌బాండ్, తాడ్‌బండ్ క్రాస్ రోడ్స్, మస్తాన్ కేఫ్ ప్రాంతాలు

ప్రయాణికులకు ముఖ్య సూచనలు

* సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూబ్లీ బస్ స్టేషన్ (JBS)కు వెళ్లే వారు ముందుగానే బయలుదేరాలి.
* ట్రాఫిక్‌లో ఇబ్బందులు తప్పించుకోవడానికి మెట్రో రైలు సేవలను వినియోగించుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

కైట్ ఫెస్టివల్ – పార్కింగ్ ఏర్పాట్లు (వీవీఐపీ/వీఐపీ)

* పరేడ్ గ్రౌండ్స్ వెస్ట్ గేట్ -2 (లోపల)
* ఈవెంట్ ఆర్గనైజర్లకు మాత్రమే
* పరేడ్ గ్రౌండ్స్ ఈస్ట్ గేట్ - ఎడమ వైపు
* పరేడ్ గ్రౌండ్స్ ఈస్ట్ గేట్ - కుడి వైపు (ఉప్పల్, టార్నాక, సికింద్రాబాద్ వైపు నుంచి వచ్చే వారికి)

సాధారణ ప్రజల కోసం

* జిమ్‌ఖానా ఎగ్జిబిషన్ గ్రౌండ్ - పంజాగుట్ట, ట్యాంక్‌బండ్ వైపు నుంచి
* జిమ్‌ఖానా క్రికెట్ గ్రౌండ్ - పంజాగుట్ట, ట్యాంక్‌బండ్ వైపు నుంచి
* తెలంగాణ రాష్ట్ర క్రీడల ప్రాధికార సంస్థ గ్రౌండ్
* ధోబీఘాట్ - కూకట్‌పల్లి, మెడ్చల్, బోయిన్‌పల్లి వైపు నుంచి
* ఇక్కడి నుంచి పరేడ్ గ్రౌండ్స్ ఈస్ట్ గేట్ నెం.11 వరకు షటిల్ బస్సు సేవ అందుబాటులో ఉంటుంది.

పోలీస్ సిబ్బందికి మాత్రమే

* జిమ్‌ఖానా ఎగ్జిబిషన్ & క్రికెట్ గ్రౌండ్ మధ్య గోడల మధ్య ఉన్న పార్కింగ్ స్థలం
* గ్రౌండ్‌లోకి ప్రవేశ ద్వారాలు

సాధారణ సందర్శకులు

వెస్ట్ గేట్ - 1, ఈస్ట్ గేట్ - 11

ధోబీఘాట్ పార్కింగ్ నుంచి ఈస్ట్ గేట్ -11 వరకు షటిల్ బస్సు సౌకర్యం ఉంటుంది.

మాజీ మంత్రులను కలిసిన సర్పంచ్

విశ్వంభర, మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ జిల్లా బాలనగర్ మండలం చిన్నరేవల్లి గ్రామ సర్పంచ్ బత్తుల వెంకటరాములుగౌడ్, ఉప సర్పంచ్ మహేంధర్, వార్డు మెంబర్లు మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బి.శంకర్ గౌడ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యపురి సాయినగర్ కాలనీలో క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న వీ3 న్యూస్, విశ్వంభర దినపత్రిక ఛైర్మన్ డా. కాచం సత్యనారాయణ. -విశ్వంభర,హైదరాబాద్

రేవంత్ చిత్రపటానికి ట్రాన్స్ జెండర్ల పాలాభిషేకం

విశ్వంభర, జగిత్యాల : సమాజంలో అనేక అవమానాలను ఎదుర్కొంటున్న ట్రాన్స్ జెండర్ల కు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఇప్పటికే ట్రాఫిక్ హోం గార్డులుగా, జీహెచ్ఎంసీలో పలు కీలక విభాగాల్లో ట్రాన్స్‌జెండర్లను నియమించింది. ట్రాన్స్‌జెండర్లు కూడా ప్రభుత్వం కల్పించిన అవకాశాలను అందిపుచ్చుకుంటూ సమర్థమంతమైన బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి మున్సిపల్ కోఅప్షన్లలో ట్రాన్స్‌జెండర్లకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి ధన్యావాదాలు తెలుపుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలి

- గట్ల రవీంద్ర

విశ్వంభర, ఎల్బీనగర్ : భారతదేశ గొప్పదనం గురించి ప్రపంచానికి చాటి చెప్పిన స్వామి వివేకానంద జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర బీసీ నాయకులు గట్ల రవీంద్ర(హైటెక్ రాము) పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవం) సందర్భంగా రామకృష్ణాపురం డివిజన్ పరిధిలోని కొత్తపేట రైతు బజార్ రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద గట్ల రవీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలల చాటిచెప్పిన ఆధ్యాత్మిక యోధుడు, యువతకు స్ఫూర్తిప్రదాత అని అన్నారు. లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి అన్న వివేకానందుడి నినాదం నేటి యువతకు దిక్సూచి అని కొనియాడారు. భారతీయ సంస్కృతిని, ఆధ్యాత్మికతను విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడి అడుగుజాడల్లో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, బండి మధు, ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్, రమేష్ నేత, మహేందర్, పగడాల ఎల్లయ్య, విక్రమ్, ఆనంద్, ఏవి.రావు, దుబ్బాక శేఖర్, సైదులు, నబి, పాండు, నర్సయ్య, జంగయ్య, వినోద్ కుమార్ లు పాల్గొన్నారు.

సరూర్నగర్ శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో తిరుప్పావై ప్రవచనములు

విశ్వంభర, సరూర్ నగర్ : ధనుర్మాస ఉత్సవములలో భాగంగా సరూర్నగర్ డివిజన్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో డిసెంబర్ 17వ తేదీ నుండి జనవరి 14వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం శ్రీమాన్ ఎస్ సి వి నరసింహచార్యులు చే తిరుమల తిరుపతి దేవస్థానములు, అల్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారి సౌజన్యంతో తిరుప్పావై ప్రవచనములు నిర్వహిస్తున్నారు. ఈ ప్రవచన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు.

గతుకుల రోడ్ లతో

ప్రజలు అనారోగ్యకరం, అయోమయం

విశ్వంభర, యాదాద్రి భువనగిరి జిల్లా : పోచంపల్లి మున్సిపాలిటీలోని పలు కాలనీలో నీటి పైప్ లైన్లు కొరకు సీసీ రోడ్లని తవ్వి వాటిని కేవలం మట్టితో పూడ్చి రోడ్లని అలాగే వదిలేశారు. ముఖ్యంగా మహమ్మాయి కాలనీ, బీసీ కాలనీ, రాం నగర్ కాలనీ నుండి పోచంపల్లి మెయిన్ రోడ్ వరకు గల సీసీ రోడ్ పూర్తిగా ధ్వంసం అయంది.* దీని వలన రోడ్లు గతుకులు మాయమై వాహనదారులకి చాలా ఇబ్బంధులు ఏర్పడుతున్నాయని అన్నారు... వృద్ధులకు పెద్దలకి నడుము నొప్పి లాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. దుమ్ము, ధూళి లేచి బాటసారులకి, స్కూల్ బలో ప్రయాణించే చిన్న పిల్లలకి కూడా చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఆటోలు బైకులు కార్లు వెళ్లే వారికి ఎదురుగా వచ్చే వాహనాలకి ఇబ్బంది ఏర్పడుచున్నది. అలాగే వదిలేయడం వలన వాహనదారులకి ఇబ్బంది ఏర్పడుతున్నాయి.తక్షణమే సీసీ రోడ్ గుంతలని సిమెంట్ కంక్రీట్ తో పూడ్చి ప్రజలకి వాహన దారులకి ఇబ్బంది లేకుండా చూడాలని మున్సిపల్ మేనేజర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది...ఈ కార్యక్రమంలో బీజేవైఎం పోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, సుంచు చంద్ర కాంత్, వల్లాల రమేష్, గుండేటి వెంకటేశం , నోముల భాస్కర్ పాల్గొన్నారు.

డబ్బు కాదు... సేవే రాజకీయం..

- డబ్బు కాదు.. సేవే నా రాజకీయ బలం ఎత్తరి మారయ్య
- బీసీ బిడ్డల గొంతుగా మారిన నాయకత్వం
- వడ్డెర కార్మికుల భూమి హక్కుల కోసం దశాబ్దాల పోరాటం

విశ్వంభర, ఎల్బీనగర్ : శతాబ్దాలుగా బడుగు, బలహీన వర్గాల జీవితాలు ఒక్కటే ప్రశ్నతో ముందుకు సాగుతున్నాయి.. పని చేస్తున్నాం..కానీ హక్కులు ఎక్కడ? నగరాల్ని నిర్మించే చేతులు, రోడ్లపై చెమట జార్చే శరీరాలు, క్వారీల్లో ప్రాణాలు పణంగా పెట్టే బీసీ కార్మికుల జీవితాలు రాజకీయ అజెండాలో మాత్రం ఎప్పుడూ చివరి పేజీల్లోనే మిగిలాయి. ఓటు బ్యాంకుగా మాత్రమే గుర్తింపు..నేతలుగా మాత్రం అరుదైన అవకాశం. అలాంటి వ్యవస్థలోనే, డబ్బు లేకపోయినా పోరాటం ఉంటుంది అని ధైర్యంగా చెప్పే స్వరం ఒక్కసారిగా వినిపిస్తోంది. హైదరాబాద్ నగర రాజకీయాల్లో ఓ సాధారణ వాస్తవం ఉంది..డబ్బు ఉన్నవాడే నాయకుడు. బలం ఉన్నవాడే అభ్యర్థి..ప్రజల సేవ చేసేవాడు కేవలం కార్యకర్త..ఈ సమీకరణాన్ని ప్రశ్నించే ధైర్యం చాలా మందికి లేదు.కానీ ఈ నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ, డబ్బు కాదు, సేవే నా రాజకీయ బలం అంటూ బీసీ బిడ్డగా ముందుకు వస్తున్న పేరు, ఎత్తరి మారయ్య..

నగరాన్ని మోయే బడుగు, బలహీన వర్గాల జీవితాల నుంచి పుట్టిన ఈ రాజకీయ స్వరం, ఇప్పుడు కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కేంద్రంగా పెద్ద చర్చకు దారి తీస్తోంది.

* బీసీ బిడ్డల గొంతుగా ఎదిగిన ఉద్యమ నేత..

జగద్గిరిగుట్టకు చెందిన వడ్డెర సామాజిక వర్గ నాయకుడైన ఎత్తరి మారయ్య, మూడు దశాబ్దాలుగా రాజకీయ పదవుల కోసం కాదు..ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటమే తన జీవిత లక్ష్యంగా కొనసాగిస్తున్నారు..

* క్వారీ కార్మికుల భూమి హక్కుల కోసం దీర్ఘకాల ఉద్యమం
* కార్మిక ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాలకు న్యాయం
* బస్తీల్లో మౌలిక వసతుల కోసం నిరంతర పోరాటాలు
* మహిళా సంఘాల పునరుద్ధరణ, స్వయం ఉపాధి చైతన్యం,..

ఇవన్నీ మారయ్య రాజకీయానికి ముందే మొదలైన సామాజిక సేవా రాజకీయాలు.. ప్రచారం లేకుండా చేసిన సేవలే అసలైన గుర్తింపు..

కరోనా వంటి సంక్షోభ కాలంలో, పత్రికల్లో ఫోటోలు కాదు, సోషల్ మీడియాలో పోస్టులు కాదు, ఆకలితో ఉన్న కుటుంబాలకు సహాయం, ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు నష్టపరిహారం,ఇవే మారయ్య సేవా ముద్రగా నిలిచాయి. ఈ సేవలే ఆయనను ప్రజల మధ్య నిలబెట్టాయి..ప్రజల మనసుల్లోనే నాయకుడిగా గుర్తింపు తెచ్చాయి..

* బీసీ ఉద్యమానికి బలం... కవిత, తెలంగాణ జాగృతి మద్దతు..

ఇటీవల బీసీ ఉద్యమంలో చురుకుగా పనిచేస్తున్న ఎత్తరి మారయ్యకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బహిరంగంగా బద్ధతు ఉంటానని ప్రకటించడం, ఈ పోరాటానికి కొత్త ఊపిరి పోసింది..తెలంగాణ జాగృతి వేదికలపై కవితతో కలిసి

బీసీ బిడ్డల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని మారయ్య స్పష్టం చేశారు.

ఇది వ్యక్తిగత రాజకీయ మద్దతు కంటే, ఒక సామాజిక వర్గ పోరాటానికి లభించిన రాజకీయ గుర్తింపుగా విశ్లేషకులు చెబుతున్నారు..

* 2029 లక్ష్యం... కుత్బుల్లాపూర్ అసెంబ్లీ..

డబ్బుతో టికెట్లు కొనుగోలు చేసే రాజకీయాలకు భిన్నంగా...

ప్రజల నమ్మకమే పెట్టుబడిగా పెట్టుకుని 2029లో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నుంచి పోటీ చేయడమే లక్ష్యంగా మారయ్య అడుగులు వేస్తున్నారు..నా దగ్గర కోట్లు లేవు, కానీ నా వెంట ప్రజలున్నారు,

అనే ధైర్యమే ఆయన రాజకీయ ప్రయాణానికి ఇంధనం..

డబ్బుతో రాజకీయాలు కొనుగోలు చేసే కాలంలో, సేవతో రాజకీయాలు చేయాలని కలలు కనే నాయకత్వం అరుదు..

బడుగు బలహీన వర్గాల జీవితాల నుంచి పుట్టిన ఈ స్వరం, బీసీ రాజకీయాలకు కొత్త అర్థం,

చెబుతుందా.? ఎత్తరి మారయ్య రాజకీయ ప్రయాణం ఒక వ్యక్తి పోటీ కాదు, ఒక సామాజిక వర్గ ఆశల ప్రతిబింబం. డబ్బు బలం గెలుస్తుందా.? ప్రజల నమ్మకం గెలుస్తుందా.? ఈ పోరాటానికి తుది తీర్పు 2029లో కుత్బుల్లాపూర్ నుంచే రానుంది..ఆ తీర్పు ఒక నాయకుడిని కాదు, ఒక రాజకీయ దిశను నిర్ణయించనుంది.

తిరంగా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫ్లైట్ ఫెస్టివల్ కు రంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్వి అధ్యక్షులు స్పాన్సర్ చేసిన గుండు వల్ల పాండు గౌడ్ ఆహ్వానం మేరకు ఫ్లయింగ్ ఫైట్ ఫెస్టివల్ కార్యక్రమానికి మొహమ్మద్ జాహిద్ ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు . ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ ఉపాధ్యక్షులు ముచింతల జగన్, మార్గదర్శకాలని వాసి బొడ్డుపల్లి బద్రి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

(విశ్వంభర, ఎల్బీనగర్)

అణు విద్యుత్తుకై "శాంతి" చట్టం

భారతదేశంలో విద్యుత్తు డిమాండ్ రోజు రోజుకి భారీగా పెరుగుతుంది . విద్యుత్తు ఉత్పత్తి నేటికీ దేశంలో 50 శాతం వరకు బొగ్గు ఆధారితంగానే ఉంది . గ్రీన్ ఎనర్జి ని ప్రోత్సహించే తరుణంలో అణు విద్యుత్తు ఉత్పత్తి వైపు కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుంది . ప్రభుత్వ పెట్టుబడి , ప్రైవేట్ భాగస్వామ్యంతో అధునాతన సాంకేతికతతో ఇటీవల కేంద్రం శాంతి అనే చట్టాని తీసుకు వచ్చింది . (sustainable Harnessing and Advancement of Nuclear Energy for Transforming India) . ఈ చట్టం ద్వారా అణు విధ్యుత్తు ఉత్పత్తి భారిగే పెరిగే అవకాశం ఉంది . అణు విధ్యుత్తు మన దేశానికి ఏ మేర అవసరం , వాటి లక్ష్యాలు , సవాళ్లను మన తెలుసుకుందాం.

అణు విద్యుత్తు..

భారత దేశంలో రోజుకి దాదాపు 3 లక్షల మెగా వాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది . అందులో సగ భాగం బొగ్గు ద్వారా ఉత్పత్తి అవ్వుంది . 2015 COP - 21 ప్యారిస్ అగ్రిమెంట్ ద్వారా మన దేశం పునరుత్పాదక శక్తి వైపు అడుగులు వేసింది . సోలార్ , పవన విద్యుత్తు ఉత్పత్తి భారీగా పెరిగింది . 2022 సంవత్సరం నాటికి దేశంలో 175 GW ల పునరుత్పాదక శక్తి (Renewable Energy) ఉత్పత్తి జరిగింది . కేసీఆర్ ప్రబుత్వంలో తెలంగాణ రాష్ట్రం సైతం 2014 లో 3 MW సమర్ధ్యం ఉన్న రాష్ట్రం 2023 నాటికి 3500MW పునరుత్పాదక శక్తి ఉత్పత్తిని సాధించింది . కేంద్ర ప్రభుత్వం 2030 నాటికి విద్యుత్తు ఉత్పత్తి వాటలో 50 శాతం వరకు పునరుత్పాదక శక్తి తో పాటు 500 GW సామర్ధ్యం , 2070 నాటికి జీరో కార్బన్ ఉత్పత్తి లక్ష్యాలను పెట్టుకుంది . ఈ లక్ష్యాలను చేరుకోవాలంటే సోలార్ పవన రంగాలతో పాటు భారీ సామర్ధ్యత కల్గిన అణు విధ్యుత్తు అవసరం చాలా ఉంది . దీని కోసం కేంద్ర ప్రభుత్వం అణుశక్తి కి భారీ ప్రాధాన్యతను ఇవ్వడానికి పాత చట్టాలను (Civil Liability Nuclear Damage Act, 2010) Atomic Energy Act ,1962 సవరించి అంతర్జాతీయ అగ్రిమెంట్స్ కి (Vienna Convention) లోబడి SHANTI చట్టాని తీసుకువచ్చారు .

అణు విద్యుత్తు కి ప్రదానంగా కావాల్సింది యురేనియం ముడి సరుకు (Raw Material) మరియు భారీ మౌలిక సదుపాయాలు (Infrastructure)అవసరం . ముడి సరుకైనాటు వంటి యురేనియం దాని నేరుగా వాడడానికి వీలు ఉండదు . యురేనియం శుద్ధి చేయాలసిన అవసరం ఉంది . పవర్ ప్లాంటులతో పాటు అణు రియాక్టర్లను నిర్మించాల్సిన అవసరం ఉంది . థోరియం , ప్లుటోనియం లాంటి పదార్ధాలు వాడి అణు శక్తి నుండి వెలుబడే రేడియేషన్ ద్వారా విధ్యుత్తు ఉత్పత్తి జరుగుతుంది . ఈ అణు విధ్యుత్తు సామర్ధ్యం ఇతర పునరుత్పాదక రంగాలతో పోలిస్తే చాలా ఎక్కువ . దాదాపు ఒక్కో అణు విధ్యుత్తు ప్లాంటు 8001000 MW సామర్ధ్యం ఉంటుంది . దీని ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి వీలు ఉంటుంది .

బిల్లు లోని ముఖ్య అంశాలు..

ప్రైవేటు రంగానికి ప్రేరణ / ప్రవేశం ఇప్పటివరకు భారతదేశంలో న్యూక్లియర్ విద్యుత్ ఉత్పత్తి, ప్లాంట్లు నిర్మాణం, న్యూక్లియర్ వ్యాపారాలు అన్నీ రాష్ట్ర ఎంటిటీలు మాత్రమే నిర్వహించగలవు. SHANTI బిల్లుతో ఈ రంగం ప్రైవేట్ కంపెనీలకూ లైసెన్స్ ద్వారా ప్రవేశం అందిస్తుంది. ప్రైవేట్ కంపెనీలు, జాయింట్ వెంచర్లు ఇప్పుడు అణు విద్యుత్ ప్లాంట్లు నిర్మించడం, వాటిని ఆపరేట్ చేయడం రియాక్టర్ డీకమిషనింగ్ చేయగలవు. Atomic Energy Regulatory Board (AERB) కు statutory status (చట్టబద్ధ అధికారాన్ని) ఇవ్వగా, ఇది ఇకపై పూర్తి స్వతంత్ర న్యూక్లియర్ భద్రత తెలియదారి సంస్థగా పనిచేస్తుంది. లైసెన్సింగ్, నిర్మాణం, ఆపరేషన్, రేడియేషన్ నియంత్రణ, వేస్తేజ్ నిర్వహణ వంటి పనుల కోసం ఒక కఠినమైన, ప్రత్యేక నియంత్రణ విధానంను బిల్లులో ప్రవేశ పెట్టడం జరిగింది . నోఫాల్ట్ లైయబిలిటీ: ప్రమాదం జరిగితే బాధితుడు నిర్లక్ష్యం నిరూపించాల్సిన అవసరం లేదు - నిర్వాహకుడే బాధ్యతను వహించాలి. లైయబిలిటీ కాప్‌లు చేశారు - ప్రమాదాల సమయంలో ఒపరేటర్‌పై ఉన్న పరిమితి ఉంది, తర్వాత ప్రభుత్వ బాకప్ ఉంటుంది. పాత సీఎల్ఎన్డీఏ (2010) లోని "సప్లయర్‌పై కాంట్రాక్ట్ లైయబిలిటీ" వంటి క్లాజులు తీయబడినవి . బిల్లు కొంత విదేశీ పెట్టుబడులను కూడా ఆకర్షిస్తుంది (ఉదా: 49% ఎఫ్డీఐ) . జరిమానాలు సైతం భారీగా ఈ బిల్లులో పొందుపరిచింది . 3000 కోట్ల రూపాయలు లియబిలిటీ కాప్ గా పరిగణించింది .

లక్ష్యాలు..

భారతదేశానికి దాదాపు 7 వేల కిలోమీటర్ల సముద్ర మార్గం ఉంది . యురేనియం నిల్వలు సైతం అధికంగా ఉన్నాయ్ . ఎత్తైన భూమి , సారవంతమైన పుడమి ఉన్నందువలన అణు శక్తి పవర్ ప్లాంటులు నిర్మించడానికి అనువైయన ప్రదేశంగా ఉంది . 2047 నాటికి 100 జీడబ్ల్యూల సామర్ధ్యనికి అణు విధ్యుత్తు ఉత్పత్తి జార్9గే విధంగా లక్ష్యాలను కేంద్రం నిర్దేశించుకుంది . ప్రస్తుతం 7 పవర్ ప్లాంటులు , 22 రియాక్టర్ల సామర్ధ్యం మన దేశంలో ఉంది . అమెరికా , రష్యా , కెనడా , ఆస్ట్రేలియా దేశాల సహకారంతో అణు విధ్యుత్తు ఉత్పత్తి తోడ్పడుతుంది . భారత దేశం ఇటీవలే మద్య ఆసియా దేశాలతో చేసుకున్న ఐఎంఈసీ ఒప్పందం ద్వారా యురేనియం ముడి సరుకు దేశానికి రావడం సులబతరం కానుంది .

సవాళ్ళు..

సవాళ్లలో ముఖ్యంగా దేశంలోని పర్యావరణం అంశం ,కీలకంగా మారనుంది . యురేనియం మైనింగ్ పై ఇప్పటికే అనేక ఆంక్షలు , సుప్రీం కోర్టు ఉత్తర్వులు చాలా ఉన్నాయ్ . న్యూక్లియర్ వ్యర్ధాల సేకరణ ఆయా పట్టణాల మున్సిపాల్ శాఖకు అతి పెద సవాలు . దేశంలో అణు శక్తి కై సరైన మౌలిక సదుపాయం , విప్పత్తు నిర్వహణ లేనందున ప్రబుత్వానికి ఇది పెద్ద సవాలుగా మారనుంది . ప్రైవేట్ రంగం ప్రవేశం ద్వారా , దేశ భద్రత అంశం సైతం ఒక పెద్ద సవాలు . సైబర్ నేరాలు సైతం అణు శక్తి పై ప్రభావం పడే అవకాశం పోలేదు . ప్లాంట్ నిర్మాణానికి అటవీ భూమి , రాడియేషన్ లీకేజి లాంటివి అణు శక్తి పరిశ్రమల వారికి పెద్ద సవాలు . అంతర్జాతీయంగా ఇతర దేశాల నుండి ఒత్తిడి వచ్చే అవకాశాలు సైతం ఉన్నవి .

చివరిగా : దేశంలో విద్యుత్తు ఉత్పత్తి పెంచడం చాలా అవసరం . అణు శక్తి రంగంలో ముందుకు సాగలంటే మొదటగా ప్రబుత్వమ్ ఆ అణు శక్తి కి సంబందించి మౌలిక వసతులను నిర్మించాల్సిన అవసరం ఉంది . పర్యవర్ణ చట్టాలకు లోబడి నిర్మించినట్లైతే అద్భుతంగా విద్యుత్తు రంగంలో దూసుకు పోతం . 2070 నాటికి జీరో కార్బన్ వ్యర్ధాల లక్ష్యాని చేరుకుంటాము .

- కన్నోజు శ్రీహర్ష
ఫోన్ :8985130032

అవి మా పరమ రహస్యాలు! ఎవరికీ చెప్పకూడదు !

అవి మా పరమ రహస్యాలు! ఎవరికీ చెప్పకూడదు ! అని అంటున్నాయి "మన బ్యాంకులు". అప్పుల వివరాలు ఎవరూ అడగకూడదు, మేము చెప్పకూడదు. "వ్యాపార రహస్యాల"ను ఎవరైనా చెబుతారా? అలా ఎలా చెబుతారు?

చెబితే వ్యాపారాలు దెబ్బ తింటాయి కదా. అందుకే వాటిని మేము ఎవ్వరికీ చెప్పం కాక చెప్పం అంటూ ఎంతో గడుసైన జవాబును చెబుతూ సమాచార హక్కును నీరుగార్చి వేస్తున్నాయి

"మన బ్యాంకులు". బ్యాంకుల్లో వందలు వేల కోట్లలో రుణాలు తీసుకొని, వాటిని ఎగవేసిన వారి వివరాలను ఇవ్వ కూడదు అని అంటున్నాయి మన దేశ బ్యాంకులు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్.బీ.ఐ) చెప్పినా ఆ వివరాలు ఇవ్వలేము అని అంటున్నాయి మన బ్యాంకులు. ఎస్. బీ. ఐ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా), బీ.ఓ.బీ (బ్యాంక్ ఆఫ్ బరోడా)అనే రెండు ప్రభుత్వ రంగంలోని బ్యాంకులు, యెస్, ఆర్.బీ.ఎల్ అనే మరో రెండు ప్రైవేట్ బ్యాంకులు. రిజర్వు బ్యాంకు, సమాచార హక్కు కమిషన్ లకే ఇలాంటి జవాబును చెప్పాయి. భారీ స్థాయిలో అప్పులు తీసుకొని వాటిని ఎగవేసి బ్యాంకులకు తీవ్రంగా నష్టం కలిగించిన వారి వివరాలు కావాలని సమాచార హక్కు చట్టం కింద నలుగురు భారతీయ పౌరులు ఆర్.టీ.ఐ(సమాచార హక్కు కమిషనర్)కి ధరఖాస్తు చేసుకున్నారు. ఆ వివరాలను ఇవ్వవలసిందిగా సదరు బ్యాంకులకు సమాచార కమిషన్ ఆదేశించింది. అయినా బ్యాంకులు ఆ వివరాలను ఇవ్వలేము అనే చెప్పాయి. ఈ జవాబుపై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ సమాచార హక్కు కమిషన్ రిజర్వు బ్యాంకుకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదుదారులు అడిగిన వివరాలను ఇవ్వాలని రిజర్వు బ్యాంకు ఆ బ్యాంకులను ఆదేశించింది. అయినా ఆ బ్యాంకులు లెక్క చేయలేదు. దీంతో బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించే రిజర్వు బ్యాంకుకు సమాచార కమిషన్ ఫిర్యాదు చేసింది. దీంతో ఆ వివరాలను ఇవ్వవలసిందిగా రిజర్వు బ్యాంకు ఆ బ్యాంకులను ఆదేశించింది. అయినా బ్యాంకులు ఖాతరు చేయలేదు. పైగా ఆ వివరాలు ఇవ్వలేమని, అడిగిన పౌరులకు, ఇవ్వవలసిందిగా ఆదేశించిన రిజర్వు బ్యాంకుకు కూడా చెప్పలేము అంటూ ఈ నాలుగు బ్యాంకులు జాతీయ సమాచార కమిషన్ కు బదులిచ్చాయి.

ఇదీ ఇప్పుడు పౌరుల సమాచార హక్కు స్థితి. ఇది స్థితి కాదు దుస్థితి. జనం డబ్బుతో నడిచే బ్యాంకులు ఆ సొమ్ము సొంత దారులలైన ప్రజలకే సదరు వివరాలు చెప్పబోమని భీష్మించడం ఏమిటో!

తప్పుడు పత్రాలను తనఖా పెట్టి, ఆ కాగితాలపై డొల్ల, ఫ్యాక్టరీలు, షెల్/ సూట్ కేస్ కంపెనీలు సృష్టించి వందలు, వేల కోట్లు రుణాలు తీసుకొని వాటిని ఎగవేసి విదేశాల్లో విందు, వినోద విలాసాల్లో మునిగి తేలుతున్న ఎందరో వైట్ కాలర్ నేరస్తులను మొత్తం ప్రపంచం చూస్తున్నది. వారిని దేశానికి రప్పించి విచారించడంలో ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదో అందరికీ తెలుసు.

లక్షా, రెండు లక్షలు రుణం అడిగిన సామాన్యులకు అనేక పరీక్షలు చేస్తాయి. ఆయన ఆర్థిక చరిత్రను సమూలంగా పరీక్షిస్తాయి. తాము ఇచ్చే రుణాన్ని వారు తిరిగి ఎలా చెల్లిస్తారో లెక్కలు వేసుకుంటాయి. అలా అనేక పరీక్షలు చేసి రుణాలు ఇవ్వడం కుదరదు, వీలు కాదు అని తేల్చి వేస్తాయి. ఇలాంటి ఉదాహరణలు లక్షల్లో ఉంటాయి. అలాంటి వారిలో ఎవరైనా సామాన్యులకు పొరపాటున రుణాలు మంజూరై చెల్లింపులో కొంత ఆలస్యం జరిగితే దానిని సహించకుండా బ్యాంకులు ఎలా వేధిస్తాయో తరచూ పత్రికల్లో వచ్చే అనేక కథనాలు మనకు చెబుతున్నాయి.

ఇలాంటి వారి రుణ వివరాలను బహిరంగ ప్రకటనల ద్వారా మొత్తం లోకానికి చెబుతాయి. అలా వారికి సమాజంలో ఉన్న కొద్ది పాటి మర్యాదను పాడు చేస్తాయి. అలాంటి రుణ గ్రహీతలను డి ఫాల్టర్ గా ప్రకటించి పారేస్తాయి మన బ్యాంకులు. వారి ఆస్తులను బహిరంగ వేలం ద్వారా విక్రయించి తాము ఇచ్చిన రుణాలను తిరిగి వసూలు చేసుకుంటాయి. బ్యాంకులు మాత్రమే కాదు దేశంలోని ఏ ప్రభుత్వ వ్యవస్థ కూడా పౌరుల సమాచార హక్కును గుర్తించడం లేదు. గౌరవించడం లేదు. కాపాడడం లేదు. పేరుకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు విభాగాలు ఉంటాయి. ఆ కార్యక్రమంలో అదేదో ఒక మూలన ఉంటుంది ఆ విభాగం. దాని బోర్డ్ కూడా సక్రమంగా ఉండదు. బోర్డ్ పై ముద్రించిన వివరాలు సరిగ్గా కనిపించవు. కొన్ని కార్యాలయాల్లో ఆ బోర్డులు శిథిలావస్థకు చేరుకున్న స్థితి. చాలా కార్యాలయాల్లో అలాంటి విభాగంలో ఎవరూ కనిపించరు. కనిపించినా ఫిర్యాదు/ధరఖాస్తుదారుల పట్ల ఏ మాత్రం మర్యాదగా ప్రవర్తించరు. చాలా నిర్లక్ష్యంగా ఏమిటీ, ఎందుకు అనే ప్రశ్నలు వేస్తారు. వచ్చిన ధరఖాస్తు, ఫిర్యాదులను తీసుకొని నిర్లక్ష్యంగా అక్కడ పడేస్తారు. ఫిర్యాదుదారు ఇంకా అక్కడే నిలుచుంటే, పని అయిపోయింది కదా,

ఇంకా ఏమిటయ్యా వెళ్లిపోండి, అంటూ ఆఫీసు వెలుపలికి దారి చూపుతూ ఫిర్యాదు దారులను హేళన చేస్తారు.

స్వీకరించిన ఫిర్యాదు, దరఖాస్తునకు అక్నాలడ్జ్ మెంట్ లాంటి రశీదును ఇవ్వడానికి నిరాకరిస్తూ ఫిర్యాదుదారులను ఎగాదిగా చూస్తున్న ఉదాహరణలు అనేకం ఇక్కడ ఉన్నాయి.

అలా వెళ్లిన ఫిర్యాదులకు జవాబు ఎప్పుడు వస్తుందో తెలియదు. కొన్ని ఫిర్యాదులు మళ్ళీమళ్ళీ చేయవలసి వస్తుందని పలువురు సమాచార హక్కు కార్యకర్తలు, ఉద్యమకారులు చెబుతున్నారు. చాలా ఫిర్యాదులకు సరైన జవాబు ఎప్పటికీ రానేరాదు. ఒకవేళ వచ్చినా ఫిర్యాదు దారు అడిగిన సమాచారం దానిలో ఉండదు. వచ్చిన సమాచారం అసమగ్రమైనదిగా ఉంటున్నదని సమాచార హక్కు ఉద్యమకారులు, కార్యకర్తలు తరచూ వాపోతున్నారు. జాతీయ స్థాయిలోనే రాష్ట్రాల స్థాయిలో సమాచార హక్కు కమిషనర్ పదవులు చాలా కాలం ఖాళీగానే ఉంటున్నాయి. క్రమం తప్పకుండా ప్రభుత్వాలు మారిపోతూనే ఉంటాయి. కాని సమాచార కమిషన్ కార్యాలయాలు మాత్రం కమిషనర్లు లేకుండా బోసి పోయి ఉంటున్నాయి.

నియామకాలు లేకపోవడంతో సమాచార హక్కు కమిషన్ కార్యాలయాలు పని చేయడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో వచ్చిన ఫిర్యాదులు కుప్పలు కుప్పలుగా పేరుకు పోతున్నాయి.

సమాచార హక్కు చట్టం వచ్చిన కొత్తల్లో ప్రజలకు అది ఒక మేరకు బాగానే ఉపయోగపడింది. ఒక మేరకు సమర్థంగానే పని చేసిందనే చెప్పాలి. అప్పట్లో కమిషన్ పనిలో ఎవరూ తల దూర్చే అవకాశమే ఉండేది కాదు. ఒత్తిళ్లకు లొంగిపోకుండా అది స్వతంత్రంగానే పని చేసేది. అప్పటి చట్టం స్వతంత్రంగా పని చేసే వీలు ఉండేది. ఇప్పుడు అలా కాదు. చట్టంలో అనేక సవరణలు తీసుకు వచ్చింది సర్కారు. దీంతో కమిషన్ పని తీరులో చాలా మార్పులు వచ్చాయి. కమిషన్ పనిలో ప్రభుత్వాలు, వ్యవస్థలోని పెద్దల జోక్యం పెరిగిపోయిందనే ఫిర్యాదులు ఎక్కువగానే ఉంటున్నాయనే అనేక ఫిర్యాదులు ఉన్నాయి. స్వతంత్రంగా పని చేసే వీలు లేకుండా పోయిందని కొందరు పూర్వ కమిషనర్లే వాపోతున్నారు. ప్రస్తుత కమిషనర్లు ప్రభుత్వ ప్రభావంతో ఎంతో ఒత్తిడితో మాత్రమే పని చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటి కమిషనర్ల నియామకాలు రాజకీయ నియామకాలే ఎక్కువ. అలా స్వతంత్రంగా పని చేయలేని కమిషన్లు సమాచార హక్కును ఏ మేరకు అమలు చేయగలవో ఊహించవచ్చు. సర్కారీ కమిషన్లుగా మారి పోయినఇలాంటి స్థితిలో పౌరులకు అసలైన, నిజమైన సమాచారం లభించే అవకాశాలు కనీస పక్షానికి కుదించ బడ్డాయి. ఇలాంటి పరిస్థితుల్లో సమాచార హక్కు చట్టం ఉన్నా లేనట్లే లెక్క. ఎంతో గొప్పగా ప్రకటించుకున్న సమాచార హక్కు ఇలాంటి దుస్థితికి పతనమైపోయి పౌరుల ప్రజాస్వామిక హక్కులను వెక్కిరిస్తున్నది ప్రస్తుత సమాచార చట్టం.

- గందె గోవర్ధన్,
ఫోన్ : 9347056621

చైతన్యానికి నాంది సంక్రాంతి

మన దేశంలో అనాదిగా సూర్య చంద్రుల గమనాన్ని బట్టి సంవత్సరంలోని నెలలు లెక్కించటం ఒక ఆచారం. చంద్ర గమనాన్ని బట్టి లెక్కిస్తే చాంద్రమానమని, సూర్య గమనాన్ని బట్టి లెక్కిస్తే సూర్యమానమని అంటారు. సూర్యుడు ధనస్సు రాశిలో ప్రవేశించిన రోజునే ధను సంక్రమణం అంటారు. అప్పటి నుండి మకర రాశిలో ప్రవేశించెంతవరకు ఉన్న నెల రోజులు ధనుర్మాసం అవుతుంది. ఈ ధనుర్మాసం సంక్రాంతి ముందు రోజైన భోగి రోజున ముగుస్తుంది. ధనుర్మాసం ముగిసిన వెంటనే మొదలయ్యే అతిపెద్ద పండుగ మకర సంక్రాంతి. సూర్యుడు మకర రాశిలో సంక్రమిస్తాడు అనగా ప్రవేశిస్తాడు. కాబట్టి దీన్ని మకర సంక్రాంతి అంటాం. ప్రకృతి చైతన్యానికి నాంది సంక్రాంతి. సంక్రాంతి రోజున చేసే దానధర్మాల వల్ల పునర్జన్మ ఉండదని స్కాంద పురాణం చెబుతుంది.

భక్తవత్సలుడైన విష్ణుమూర్తి రాశి మకర రాశి. ఈరోజు నుంచి దక్షిణాయనం పూర్తయిపోయి ఉత్తరాయన పుణ్యకాలం ప్రవేశిస్తుంది. ఉత్తర అంటే మోక్షమని అర్థం కూడా ఉంది. అందుకే మహాభారత యుద్ధ సమయంలో కురుపితామహుడైన భీష్మాచార్యుడు తన తనువును త్యజించడానికి ఉత్తరాయణం వరకు వేచి చూశాడు. మకర సంక్రమణం కాలం నుంచే భూమిలో వెచ్చదనం ప్రారంభమవుతుంది. చలి తగ్గుముఖం పడుతుంది. ఉత్తరాయణ మహా పుణ్యకాలంలో చేసే నదీ స్నానం, జపాదులు అక్షయ ఫలితాలు కలిగిస్తాయని పురాణాలు చెబుతున్నాయి.

చేతికందిన వంటతో రైతన్నల కళ్ళల్లో ఆనందాల వెల్లువ..

పంట చేతికొచ్చిన ఆనందంలో రైతన్నల కళ్ళల్లో ఆనందం వెల్లివిరిసి కోటి కాంతులతో సంతోష కోలాహలంతో ఈ పండుగను మూడు రోజులపాటు జరుపుకోవడం ఎప్పటి నుంచో వస్తున్న ఆచారం ఇది ముఖ్యంగా గ్రామీణ పండుగగా కనబడుతుంది. దీనిని గ్రామీణులు పెద్ద పండుగ అని కూడా పిలుస్తారు. మూడు రోజుల పండుగలో మొదటి రోజు భోగి, రెండవ రోజు సంక్రాంతి, మూడవ రోజు కనుమ జరుపుకుంటారు. కొన్నిచోట్ల నాలుగో రోజున ముక్కనుమను కూడా జరుపుకునే ఆచారం ఉంది. మొదటి రోజు భూమికి పూజ చేస్తారు. రెండవ రోజున పండుగను ఇంట్లో వారందరూ కలిసి జరుపుకుంటారు. మూడో రోజు మాత్రం పాడి పశువులను అందంగా అలంకరించి పండుగ చేసుకుంటారు. పశుపక్ష్యాదులను సమానంగా గౌరవించడం ఈ పండుగలో ఉన్నటువంటి విశిష్టత. మన సంస్కృతిలో ప్రకృతికి ప్రాముఖ్యత ఇచ్చారు అని చెప్పడానికి సంక్రాంతిని పేర్కొనవచ్చు. ఎందుకంటే ప్రకృతి లేనిదే మనం లేము అనే ఈ గొప్ప భావనను ప్రజలందరిలో కలిగించడానికి ఆచారం పేరుతో చేసుకునే ప్రముఖ పండుగ సంక్రాంతి.

భోగ భాగ్యాలను ఇచ్చే భోగి..

ధనుర్మాసం చివరి రోజు భోగి. భోగి రోజు ఉదయాన్నే లేచి అందరూ ఇంట్లోనే పాత వస్తువులన్నింటిని ఆరుబయట ఒకచోట పేరుస్తారు. కొత్త వస్తువులతో నూతన జీవితం ఆరంభించడానికి గుర్తుగా పాత వస్తువులను భోగిమంటల్లో వేస్తారు. భోగి స్నానాలు చేస్తారు. ఇక సాయంత్రం వేళ బొమ్మల కొలువు పెట్టి ఉల్లాసంగా అందరూ పాడుతూ ఆడుతూ గడుపుతారు. ఇంట్లో చిన్నపిల్లలు ఉంటే అందరూ కలిసి రేగి పళ్ళు, సెనగలు, పూలు, చెరుకు గడలు మరియు కొన్ని నాణాలను కొత్త బట్టలు వేసుకున్న పిల్లలపై ఆశీర్వాద సూచకంగా కుమ్మరించి దిష్టి భోగి పళ్ళు పోస్తారు. ఈరోజు సాక్షాత్తు ఆ విష్ణుమూర్తి చిన్న పిల్లలను ఆశీర్వదిస్తాడని పెద్దలు చెపుతారు. అలాగే ఆ సమయంలో పేరంటాలలో పంచిపెట్టే వక్క, తమలపాకు, శనగలు, అరటి పండ్లు మొదలైన వాటితో నవగ్రహాలు శాంతించి గ్రహ పీడ తొలిగే విధానం అంతర్లీనంగా ఉన్నది. తెలంగాణ ప్రాంతంలో సకినాలు పేరుతో పిండి వంటలు చేసుకుంటే, ఆంధ్ర ప్రాంతంలో అరిసెలు చేసుకుంటారు. ఇలా ఆయా ప్రాంతాల ఆచారాలను పాటిస్తూ భోగి పండుగను జరుపుకోవడం అనాదిగా వస్తున్న సంప్రదాయం.

నువ్వుల లడ్డూలతో మకర సంక్రాంతి..

ఇక రెండవ రోజు అసలైన పండుగ రోజు సంక్రాంతి. ఈరోజు తెల్లవారుజామునే నిద్రలేచి ఇంటిని అందమైన రంగవల్లికలతో బంతి పువ్వులతో అలంకరించి, కొత్త బట్టలు వేసుకొని, బంధుమిత్రులందరితో కలిసి సంతోషంగా గడుపుతారు. సంక్రాంతి రోజులలో మనం చూసే ఇంకో సుందర దృశ్యం గంగిరెద్దులవారు. మరో ఆనందకరమైన అలరించే విషయం హరిదాసు. ఈ రోజున "హరిలో రంగ హరి" అంటూ కంచు గజ్జలు ఘల్లు ఘల్లు శబ్దాలతో చిందులు త్రొక్కుతూ, చేతుల్లో చిరుతలు కొడుతూ, తలపై రాగి అక్షయపాత్ర పెట్టుకొని అది కదలకుండా సరి చేసుకుంటూ హరిదాసు ప్రత్యక్షమై సందడి చేస్తాడు. పిల్లలు గాలిపటాలు ఎగరవేస్తూ సరదాగా గడుపుతారు. కొన్నిచోట్ల ఈ రోజున పితృదేవతలకు తర్పణాలు వదులుతారు. మిగిలిన పదకొండు సంక్రమణాలకు ఇవ్వకపోయినా ఈ మకర సంక్రమణానికి మాత్రం తప్పకుండా పితృదేవతలకు తర్పణాలు ఇస్తారు. మహారాష్ట్ర తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు గౌరీదేవిని పూజించి, నువ్వుల లడ్డూలను నైవేద్యంగా పెడతారు. ముత్తయిదువులను పిలిచి వారికి బహుమతులతో పాటు నువ్వుల లడ్డూలను తినిపించి "తీపి తిని తీయగా మాట్లాడు. నువ్వులు తిని ముత్తయిదువుగా ఆరోగ్యంగా ఉండు." అంటూ దీవిస్తారు. కొన్నిచోట్ల బొమ్మల కొలువులు కూడా ఏర్పాటు చేస్తారు. పాడిపశువులను కాపాడుకుంటూ కన్నుల పండుగగా కనుమ..

ఇక మూడవ రోజైన చివరిదైనా కనుమ పండుగ ఆడపిల్లలకు ప్రత్యేకమైనది. ఈరోజు ఆడపిల్లలందరూ గొబ్బెమ్మలు పెడతారు. గొబ్బెమ్మ అంటే గోపిక. గోపికలంటే కృష్ణునికి భక్తురాళ్లు. ఆడపిల్లలు ఈ గొబ్బెమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ నృత్యం చేస్తూ కృష్ణభక్తి తమకూ కలగాలని ప్రార్థిస్తుంటారు. కనుమ రోజు ప్రయాణం చేయడం అంత మంచిది కాదని శాస్త్రాలు చెబుతున్నాయి. మన దేశం వ్యవసాయ ప్రధాన దేశం. అందుకే మనదేశంలో పండుగలు భూమి వ్యవసాయ ఉపకరణాలను పూజించే విధంగా మన పెద్దలు రూపొందించారు. అందుకే కనుమ నాడు పశువులను చెరువు దగ్గరికి తీసుకెళ్లి వాటిని అందంగా అలంకరించి పూజిస్తారు. అందుకే కనుమను పశుపక్ష్యాదులను కాపాడుకుంటూ చేసుకునే పండుగ అని కూడా అంటారు. తమ చేతికి వచ్చిన పంటను తామే కాక పశువులు పక్షులు, పంచుకోవాలనే ఉద్దేశంతో పిట్టల కోసం ధాన్యపు కంకులు ఇంటి గుమ్మాలకు కడతారు. పల్లెల్లో పశువులే గొప్ప సంపద. అవి ఆనందంగా ఉంటే రైతుకు ఉత్సాహం. పంటల్లో వీటి పాత్ర ఎంతో ఉంది. ప్రకృతి లేనిదే ప్రపంచం లేదు. కాబట్టి ప్రకృతిలో అంతర్భాగమైనటువంటి వాటిని ప్రేమగా చూసుకొని కృతజ్ఞతలు తెలిపే రోజుగా కనుమ పండుగను జరుపుకోవాలనే ఆచారం పేరుతో మన పెద్దలు ఇలా నిర్ణయించారని భావించవచ్చు.

ఆధ్యాత్మికం, ఆరోగ్యం, సామాజిక సామరస్యం..

ఈ సృష్టి అంతటా అన్నింటిలోనూ భగవంతుడు ఉన్నాడనే విశ్వాసం పునర్జన్మ పై నమ్మకం ఆధ్యాత్మికతకు ముఖ్య లక్షణాలు. భగవంతుని కీర్తిస్తూ వచ్చే హరిదాసులకు నమస్కరించి బియ్యం పెట్టడం, గంగిరెద్దు పై (పాత) వస్త్రాలేసి ధాన్యం పెట్టడం, అలాగే బుడబుక్కల వాళ్ళు, దాసరులు అందరికీ ఉన్నదాంట్లో పిడికెడు పెట్టడం. తప్ప పండుగ నెలలో లేదు పొమ్మనరు. 'పెట్టినవారికి పెట్టిందే సాక్షి' అనే సామెత ఒకరికి పెడితే రేపటి జన్మలో మళ్లీ పెట్టే ఇంట్లోనే పుడతామనేది హైందవుల విశ్వాసం. పైగా వాళ్ళు బిచ్చగాళ్లు కారు. తమ కళలను ప్రదర్శించి మనల్ని సంతోషపెట్టి ప్రతిఫలంగా మనమిచ్చేవి తీసుకుని స్వాభిమానవంతులు.

సంక్రాంతి పండగ చలికాలంలో వచ్చే పండుగ. కాబట్టి ఈ సమయంలో శీతవాత రోగాలన్నీ ప్రకోపిస్తూ ఉంటాయి. కనుక వాటిని అణిచే పదార్థాలన్నీ తినాలని నియమం కూడా మన పెద్దలు ఏర్పాటు చేశారు. నువ్వుల రొట్టెలు, గుమ్మడి కూర, ముద్దల అన్నం అంటే (పెసరపప్పు, బియ్యం, నెయ్యి, మిరియాలు కలిపి వండినది) నువ్వులు, బెల్లం, చెరుకు ఇవన్నీ వాతాన్ని హరించి ఉష్ణాన్ని పెంచే గుణం కలిగినవి. కనుక ఇవి ఋతుపరమైన రోగాలు నివారిస్తూ రోగనిరోధక శక్తిని పెంచుతాయని ఆయుర్వేద శాస్త్రం తెలుపుతుంది.

ఉన్నత సంస్కారాలు, ఒకే ధర్మం, ఒకే సంస్కృతి, ఆలోచనలలో ఆకాంక్షలలో సమానత్వం ఆధారంగా ఈ దేశపు జాతీయ జీవనం నిర్మాణం అయింది. మకర సంక్రమణం వంటి పర్వదినాలు మన ఈ ప్రాచీన సంస్కారాలను భావనలను సుదృఢం చేస్తాయి. అంతేగాక సంక్రాంతి సమయంలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు అంటే హరిదాసు, బుడబుక్కల వారు, జంగమ దేవరలు, గంగిరెద్దుల వారు, పిట్టలదొరలు, సోదెమ్మ, భట్రాజులు, కొమ్ముదాసులు, రైతులు, గ్రామవాసులు, నగరవాసులు వంటి అందరూ కలిసి పరస్పరం సహకరించుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారు. అందుకే ఈ సంక్రాంతి పండుగ సామాజిక సమరసతకు నాంది పలుకుతుందని భావించవచ్చు. ఇలా సంక్రాంతి పండుగలోని అంతరార్థాలను, వాటి విలువలను తెలుసుకొని మరింత శ్రద్ధగా ఆచరిద్దాం! సనాతన సంస్కృతిని పరిరక్షిద్దాం!

- చౌదూరి

మెగా జాబ్ మేళాకు అపూర్వ స్పందన

విశ్వంభర, హైదరాబాద్ : నారాయణగూడ పద్మశాలి భవన్, రాజ్‌మొహల్లాలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కు అపూర్వ స్పందన లభించింది. అఖిల భారత పద్మశాలి సంఘం, నేతన్న యాత్ర కమిటీ, అఖిల భారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం ఆధ్వర్యంలో బొల్ల శివ శంకర్ నేతృత్వంలో, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమత ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా విజయ వంతంగా నిర్వహించబడింది. ఈ జాబ్ మేళాకు సుమారు 800 మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు.ఈ జాబ్ మేళాలో టెక్ మహీంద్రా, జెన్‌ప్యాక్ట్ వంటి సాఫ్ట్‌వేర్ కంపెనీలు, బ్యాంకులు, ప్రముఖ ఔషధ కంపెనీలు, నగరంలోని ప్రముఖ ఆసుపత్రులు మరియు వివిధ రంగాలకు చెందిన సుమారు 50 కంపెనీలు పాల్గొని ఉద్యోగ ఎంపికలు నిర్వహించాయి.ఈ సందర్భంగా మాట్లాడిన బొల్లా శివశంకర్ త్వరలోనే తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో, మహారాష్ట్రలో సోలాపూర్, అలాగే ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి పట్టణాలలో కూడా ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ జాబ్ మేళాలో సుమారు 100 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వారి తల్లితండ్రులు చాల సంతోషం తెలియజేశారు,ఈ కార్యక్రమానికి అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, గడ్డం జగన్నాథం, గుండు ప్రభాకర్ , వానపల్లి వెంకటరావు, కొక్కుల దేవేందర్, వనం విశ్వనాథం,చిల్వేరు పురుషోత్తం,తిలక్ గారు,జైరాజు ,కటకం రాము మహిళా ప్రముఖులు వనం దుష్యంతుల ,పొరండ్ల శారద,నేతన్న యాత్ర టీమ్ సభ్యులు అరుణ పి,సంతోషి కొండబత్తిని ,అమరావతి,కీర్తన,రేఖ ,స్వప్న తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మేడారానికి 3,495 బస్సులు

- 50 శాతం చార్జీలు పెంచిన ఆర్టీసీ
- వాట్సప్ లోనూ బస్ సర్వీసుల వివరాలు
- 7658912300 నెంబర్ ప్రకటించిన మంత్రి సీతక్క

విశ్వంభర, తెలంగాణ బ్యూరో : జనవరి 28 నుంచి 31 దాకా జరగబోయే మేడారం జాతరకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా టీజీఎస్ ఆర్టీసీ 3,495 ప్రత్యేక బస్సులను నడపనున్నట్టు ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుంచి ఈ బస్సులు అందుబాటులో ఉంటాయని ఆర్టీసీ తెలిపింది. ఈ బస్సుల్లో సాధారణ ఛార్జీల కంటే 50 శాతం అదనంగా వసూలు చేయనున్నట్టు స్పష్టం చేసింది తెలంగాణ ఆర్టీసీ. ప్రత్యేకంగా నడిపే బస్సుల్లో అదనపు ఛార్జీలు వసూలు చేసే అవకాశం ఆర్టీసీకి ఉంటుంది. ప్రస్తుతం సంక్రాంతికి నడుపుతున్న బస్సుల్లోనూ 50 శాతం అదనపు ఛార్జీలు పెంచేశారు.గత మేడారం జాతరకు 3,491 బస్సులను ఆర్టీసీ నడిపినా.. అవి సరిపోక ప్రయాణికులు ఒకింత ఇబ్బందులకు గురయ్యారు. ఈ సారి భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని అవసరం అయితే మరిన్ని బస్సులు పెంచుతామని ఆర్టీసీ తెలిపింది. ఇక మేడారం జాతరకు సంబంధించిన పూర్తి వివరాలను వాట్సాప్ లో తెలుసుకోవచ్చని మంత్రి సీతక్క తెలియజేశారు. 7658912300 నెంబర్ కు భక్తులు వాట్సాప్ లో మెసేజ్ చేస్తే అన్ని వివరాలను తెలుసుకోవచ్చు. మేడారంకు చేరుకునే రోడ్లు, ట్రాఫిక్ విషయాలు, టాయిలెట్లు, హెల్త్ క్యాంపులతో పాటు ఇతర విషయాలను కూడా అందులోనే తెలుసుకోవచ్చని మంత్రి సీతక్క వివరించారు.

ఏడాదిలో లక్ష అమెరికా వీసాల రద్దు



విశ్వంభర, నేషనల్ బ్యూరో : అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఏడాది కాలంలో అమెరికా విదేశాంగ శాఖ కఠిన నిర్ణయాలు తీసుకుంది. జాతీయ భద్రత, చట్టాల ఉల్లంఘన సాకుతో ఏకంగా లక్ష వీసాలను రద్దు చేసినట్లు సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఇది అమెరికా చరిత్రలోనే రికార్డు స్థాయి రద్దు అని అధికారులు వెల్లడించారు.

మొత్తం రద్దు అయిన లక్ష వీసాల్లో 8,000 విద్యార్థి (F, J కేటగిరి), 2,500 ప్రత్యేక (ఉద్యోగ, ఇతర నిపుణులు) వీసాలున్నాయి. 2024తో పోలిస్తే రద్దుల సంఖ్య 150 శాతం పెరిగింది. కేవలం అనుమానంతో కాకుండా, నిర్దిష్టమైన చట్ట ఉల్లంఘనల ఆధారంగానే ఈ చర్యలు తీసుకున్నట్లు విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. రద్దుకు నాలుగు ప్రధాన కారణాలు ఉన్నాయని పేర్కొంది. గడువు దాటిన తర్వాత కూడా అమెరికాలో అక్రమంగా ఉండటం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి పట్టుబడటం, గొడవలకు పాల్పడటం లేదా ఇతరులపై దాడులు చేయడం, క్రైమ్ రికార్డు ఉన్న వారిని తక్షణమే దేశం నుంచి పంపించి వేయడం వంటి కారణాలు ఉన్నాయి.

సోషల్ మీడియాపై నిఘా!

వీసా ఉన్న వారందరిపై ఇప్పుడు ప్రభుత్వం 'సోషల్ మీడియా వెట్టింగ్' ప్రక్రియను వేగవంతం చేసింది. భద్రతా బలగాలతో తలపడిన వారు, అమెరికా వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు సోషల్ మీడియా ద్వారా తేలితే వారి వీసాలు అక్కడికక్కడే రద్దు చేస్తున్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన 'కంటిన్యూయస్ వెట్టింగ్ సెంటర్' ద్వారా వీసా హోల్డర్ల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అమెరికా పౌరుల భద్రతే తమ ప్రథమ ప్రాధాన్యత అని.. చట్టాలను అతిక్రమించే ఎవరినైనా ఉపేక్షించేది లేదని విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపారు.

గ్రామ పంచాయతీలకు 'సంక్రాంతి' కానుక!

- రూ. 277 కోట్ల నిధులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

విశ్వంభర, తెలంగాణ బ్యూరో : రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం సంక్రాంతి కానుక అందించింది. పల్లెల అభివృద్ధి, స్థానిక అవసరాల కోసం ఏకంగా రూ. 277 కోట్ల భారీ నిధులను విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఈ నిధులు మంజూరయ్యాయి. పండుగ పూట గ్రామాల్లో పారిశుధ్యం, మౌలిక వసతులు, ఇతర అత్యవసర పనులకు నిధుల కొరత ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు, గ్రామ ప్రజాప్రతినిధులకు భట్టి విక్రమార్క సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

పెండింగ్ పనులకు మోక్షం..

గత కొంతకాలంగా నిధుల కోసం ఎదురుచూస్తున్న గ్రామ పంచాయతీలకు ఈ విడుదలైన సొమ్ము పెద్ద ఊరటనివ్వనుంది. ఈ నిధులతో గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న చిన్నపాటి అభివృద్ధి పనులు పూర్తి కానున్నాయి. పంచాయతీల రోజువారీ నిర్వహణ ఖర్చులకు వెసులుబాటు కలుగుతుంది. పారిశుధ్య కార్మికుల వేతనాలు, ఇతర అత్యవసర చెల్లింపులకు మార్గం సుగమం కానుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల స్థానిక సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పండుగ వేళ నిధులు విడుదల చేయడం వల్ల గ్రామాల్లో పనులు వేగవంతం అవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈటల, రాజశేఖర్ రెడ్డి మధ్య మాటల యుద్ధం..!!

విశ్వంభర, తెలంగాణ బ్యూరో : మేడ్చల్ జిల్లా మచ్చబొల్లారంలో రైల్వే అండర్‌బ్రిడ్జి నిర్మాణానికి నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమం రాజకీయ ఉద్రిక్తతలకు వేదికగా మారింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులను ఎవరు తీసుకొచ్చారనే అంశంపై ఇరువురు నేతలు పరస్పరం మాటల యుద్ధానికి దిగారు. ఒక్కొక్కరూ తామే ప్రధాన పాత్ర పోషించామని చెప్పడంతో వాతావరణం క్షణాల్లో ఉద్రిక్తంగా మారింది.

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నేతలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడంతో కార్యక్రమ స్థలంలో కొంతసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మాటల తూటాలు కాస్తా తోపులాటకు దారి తీయడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తమైంది. దీంతో పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని ఇరువర్గాలను విడదీశారు.

వాగ్వాదం తీవ్ర స్థాయికి చేరుకున్న సమయంలో ఈటల రాజేందర్ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ కార్యక్రమ స్థలం నుంచి బయటకు వెళ్లిపోయారు. ఈ ఘటన స్థానికంగా రాజకీయ చర్చకు దారి తీసింది. ప్రజాప్రయోజనాల కోసం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమం రాజకీయ వివాదంగా మారడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

వివేకా హత్య కేసులో సునీత మరో అప్లికేషన్

విశ్వంభర, ఏపీ బ్యూరో: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో దర్యాప్తు తీరుపై ఆయన కుమార్తె సునీతారెడ్డి మరోసారి దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సీబీఐ విచారణ కొనసాగింపుపై హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టు (ట్రయల్ కోర్టు) ఇటీవల ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ ఆమె సుప్రీంకోర్టులో అప్లికేషన్ దాఖలు చేశారు.

సీబీఐ దర్యాప్తు కొనసాగింపుపై నిర్ణయం తీసుకోవాలని గతంలో సుప్రీంకోర్టు హైదరాబాద్ సీబీఐ కోర్టును ఆదేశించింది. జస్టిస్ సుందరేశ్ ధర్మాసనం ఈ ప్రక్రియను మూడు నెలల్లోగా పూర్తి చేయాలని స్పష్టమైన గడువు విధించింది. అయితే, ట్రయల్ కోర్టు కేవలం ఇద్దరి పాత్రపై మాత్రమే విచారణ జరపాలని పాక్షికంగా ఆదేశాలు ఇవ్వడాన్ని సునీత తప్పుబట్టారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన మార్గదర్శకాలను ట్రయల్ కోర్టు పరిగణనలోకి తీసుకోలేదని, తాము లేవనెత్తిన కీలక అంశాలను విస్మరించిందని ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నారు. హత్య వెనుక ఉన్న అసలు కుట్ర కోణాన్ని ఛేదించాలంటే పూర్తిస్థాయి దర్యాప్తు అవసరమని, కేవలం ఇద్దరికే విచారణను పరిమితం చేయడం వల్ల అసలు దోషులు తప్పించుకునే అవకాశం ఉందనిపేర్కొన్నారు. సునీతారెడ్డి దాఖలు చేసిన ఈ తాజా దరఖాస్తుతో పాటు ఈ కేసులో పెండింగ్‌లో ఉన్న అన్ని పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది.

వివేకా హత్య కేసులో ఇప్పటికే పలువురు నిందితులు జైలులో ఉండగా, హత్య వెనుక ఉన్న సూత్రధారులు ఎవరన్న దానిపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఈ క్రమంలో దర్యాప్తును కేవలం ఇద్దరికే పరిమితం చేస్తే, కేసులో ఉన్న ఇతర ప్రభావవంతమైన వ్యక్తుల పాత్ర బయటకు రాదని బాధితులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే సునీతారెడ్డి సీబీఐకి పూర్తిస్థాయి విచారణాధికారం ఇవ్వాలని కోరుతున్నారు.

మహిళా ఐఏఎస్‌పై అసభ్య ప్రచారం : రంగంలోకి 'సిట్'

విశ్వంభర, తెలంగాణ బ్యూరో: తెలంగాణలో మహిళా ఐఏఎస్ అధికారిణిని కించపరిచేలా సోషల్ మీడియాలో సాగుతున్న అసత్య ప్రచారంపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపేందుకు రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఎనిమిది మంది సభ్యులతో కూడిన ప్రత్యేక విచారణ బృందాన్ని (SIT) ఏర్పాటు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. నారాయణపేట జిల్లాకు చెందిన ఓ వ్యక్తి, మహిళా ఐఏఎస్ అధికారిణి గౌరవానికి భంగం కలిగించేలా, అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను అసభ్యకరంగా చిత్రీకరించి పోస్ట్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 11న కేసు నమోదైంది. మరోవైపు, తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం కూడా సీసీఎస్‌లో ఫిర్యాదు చేయడంతో ప్రభుత్వం ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.

సజ్జనార్ నేతృత్వంలో హైలెవల్ టీమ్

ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను హైదరాబాద్ సిటీ సీపీ వి.సి. సజ్జనార్ కు అప్పగించారు. ఈ బృందంలో జాయింట్ సీపీ శ్వేత, డీసీపీలు యోగేష్ గౌతమ్, వెంకట లక్ష్మి, సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద బాబు, ఏసీపీ గురు రాఘవేంద్ర, విజిలెన్స్ అదనపు ఎస్పీ ప్రతాప్, సైబర్ సెల్ సీఐ శంకర్ రెడ్డి, కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ ఎస్ఐ హరీశ్ ఉన్నారు.

డీజీపీ స్పష్టమైన ఆదేశాలు

సోషల్ మీడియా వేదికగా మహిళా అధికారుల వ్యక్తిత్వ హననానికి పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే, దర్యాప్తును వీలైనంత వేగంగా పూర్తి చేసి, దోషులపై తక్షణమే చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని డీజీపీ ఈ బృందాన్ని ఆదేశించారు. టెక్నాలజీ సాయంతో ఈ పోస్టుల వెనుక ఉన్న సూత్రధారులను కూడా గుర్తించే పనిలో సిట్ నిమగ్నమైంది.

10 నిమిషాల డెలివరీకి బ్రేక్

విశ్వంభర, నేషనల్ బ్యూరో: ఆన్‌లైన్ డెలివరీ రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది గిగ్ వర్కర్లకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రాణాలకు తెగించి డెలివరీ చేయాల్సిన పరిస్థితిని కల్పిస్తున్న వివాదాస్పద '10 నిమిషాల డెలివరీ' విధానాన్ని తక్షణమే ఎత్తివేయాలని కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. గిగ్ వర్కర్ల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. స్విగ్గీ, జొమాటో, బ్లింకిట్ వంటి అన్ని ఈకామర్స్ సంస్థలు ఈ నిబంధనను పాటించాల్సిందేనని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఒకవేళ నిబంధనలు ఉల్లంఘించి డెలివరీ బాయ్స్‌పై ఒత్తిడి తీసుకొస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది.

కాంగ్రెస్ పార్టీలోకి కవిత.. మహేశ్ కుమార్ గౌడ్ ఏమన్నారంటే..!!

- కాంగ్రెస్ పార్టీలోకి కవిత..!
- స్పందించిన టీపీసీసీ చీఫ్

వార్తలు పూర్తిగా ఊహాగానాలేనన్న మహేశ్ కుమార్ గౌడ్

విశ్వంభర, తెలంగాణ బ్యూరో: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారన్న ప్రచారంపై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టమైన వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడుతూ, ఈ ప్రచారానికి ఎలాంటి ఆధారం లేదని ఆయన తేల్చి చెప్పారు. కవిత కాంగ్రెస్‌లో చేరుతారన్న వార్తలు పూర్తిగా ఊహాగానాలేనని, అందులో నిజం లేదని స్పష్టం చేశారు. అంతేకాదు, కవిత చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని కూడా ఆయన ఖండించారు. బీఆర్ఎస్ పాలనపై కవిత స్వయంగా చేసిన వ్యాఖ్యలే ఆ పార్టీ హయాంలో జరిగిన అవినీతికి నిదర్శనమని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సమయంలో దోపిడీ, అక్రమాలు జరిగాయంటూ కవితనే ఆరోపణలు చేస్తున్నారని గుర్తు చేశారు. అలాంటప్పుడు వాటిని రాజకీయ ఆరోపణలుగా కొట్టిపారేయడం ఎలా సమంజసం అవుతుందో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని ఆయన ప్రశ్నించారు.

రాష్ట్రంలో జిల్లాల విభజన తీరుపై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. గతంలో జిల్లాల విభజన అశాస్త్రీయంగా జరిగిందని, ఒకే నియోజకవర్గం మూడు లేదా నాలుగు జిల్లాల్లో విస్తరించే పరిస్థితి ఏర్పడిందన్నారు. కేసీఆర్ తన కుటుంబ సభ్యుల రాజకీయ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని జిల్లాలను ఏర్పాటు చేశారని ఆరోపించారు.

బీజేపీ రాజకీయ భవిష్యత్తుపై కూడా మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. బీజేపీకి గతం తప్ప భవిష్యత్తు లేదని వ్యాఖ్యానించారు. దేవుడి పేరును ప్రస్తావించకుండా బీజేపీ రాజకీయాలు చేయలేదని, అసలైన హిందువులు కాంగ్రెస్ నాయకులేనని అన్నారు. తాము ఇంట్లో వ్యక్తిగతంగా పూజలు చేస్తామని, ప్రజాజీవితంలో మాత్రం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తామని స్పష్టం చేశారు. తనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎలాంటి విభేదాలు లేవని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టంగా చెప్పారు. మంత్రులకు సీఎం పూర్తి స్వేచ్ఛనిచ్చి పాలన సాగిస్తున్నారని అన్నారు. మేడారంలో మంత్రివర్గ సమావేశం నిర్వహించడం మంచి నిర్ణయమని అభిప్రాయపడ్డారు.

సినిమా టిక్కెట్ల ధరల విషయంలో కూడా ఆయన స్పందించారు. ధరలు పెంచకూడదని ప్రయత్నించినప్పటికీ, సినీ పరిశ్రమను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పార్టీలో ఒకే వ్యక్తికి రెండు నామినేటెడ్ పదవులు ఇవ్వకూడదని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఐఏఎస్ అధికారులపై వచ్చిన ఆరోపణలు వాస్తవ విరుద్ధమని, ఇష్టారీతిన వార్తలు ప్రచురించడం సరికాదని వ్యాఖ్యానించారు. మీడియాలో వచ్చిన అసత్య కథనాలపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయడం సరైన నిర్ణయమని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

పెళ్లి పేరుతో మోసం..

ఎమ్మెల్యే రాహుల్‌కు 3 రోజుల పోలీస్ కస్టడీ

విశ్వంభర, నేషనల్ బ్యూరో: లైంగిక దాడి ఆరోపణల కేసులో చిక్కుకున్న కేరళ ఎమ్మెల్యే రాహుల్ మామ్‌కూటతిల్‌ను విచారణ నిమిత్తం తిరువల్ల జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు మూడు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతించింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనపై అత్యాచారానికి పాల్పడ్డారన్న బాధితురాలి ఫిర్యాదుతో నమోదైన ఈ కేసులో దర్యాప్తు ముమ్మరం చేసేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (SIT) సిద్ధమైంది. పోలీసులు మొదట ఏడు రోజుల కస్టడీ కోరినప్పటికీ, వాదనలు విన్న అనంతరం కోర్టు కేవలం మూడు రోజులకు మాత్రమే అనుమతినిచ్చింది. ఈ కేసులో మరింత లోతుగా సాక్ష్యాలను సేకరించాలని, ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలించాల్సి ఉందని పోలీసులు కోర్టుకు నివేదించారు.

రాజకీయ వేటు..

2024 ఏప్రిల్ లో ఒక హోటల్‌లో తనపై ఎమ్మెల్యే రాహుల్ అత్యాచారం చేశారని బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. దీంతో ఆరోపణలు తీవ్రంగా ఉండటంతో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే రాహుల్‌ను పార్టీ నుంచి బహిష్కరిస్తూ నిర్ణయం తీసుకుంది.

ఆందోళనల మధ్య కోర్టుకు..

తిరువల్ల తాలుకా ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం ఎమ్మెల్యేను పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో DYFI, SFI, యువ మోర్చా కార్యకర్తలు భారీ నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కస్టడీలో ఉన్న మూడు రోజుల పాటు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ బాధితురాలు పేర్కొన్న ప్రదేశాలకు ఎమ్మెల్యేను తీసుకెళ్లి విచారించనుంది. నిందితుడి ఫోన్ డేటా, ఇతర ఫోరెన్సిక్ ఆధారాలను కూడా పోలీసులు పరిశీలించనున్నారు.

విజయవాడ హైవేపై లారీ బీభత్సం

- 6 కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు
- ప్రయాణికుల నరకయాతన!

విశ్వంభర బ్యూరో: హైదరాబాద్‌విజయవాడ జాతీయ రహదారిపై మంగళవారం భారీ ప్రమాదం చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని బాటసింగారం వద్ద ఓ లారీ అదుపుతప్పి రోడ్డుకు అడ్డంగా బోల్తా పడింది. లారీ రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో ట్రాఫిక్ ఒక్కసారిగా నిలిచిపోయింది. ఈ ఘటనతో విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు (ORR) నుంచి ఇనామ్‌గూడ వరకు సుమారు 6 కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. సంక్రాంతి పండుగ నేపథ్యంలో నగరవాసులు భారీ సంఖ్యలో సొంతూళ్లకు వెళ్తుండటంతో, ఈ ప్రమాదం ప్రయాణికులపై తీవ్ర ప్రభావం చూపింది. గంటల తరబడి వాహనాలు కదలకపోవడంతో ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు.

రంగంలోకి పోలీసులు

సమాచారం అందుకున్న అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్రేన్ల సహాయంతో బోల్తా పడిన లారీని పక్కకు తొలగించే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, వాహనాల రాకపోకలను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు. ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని లేదా ట్రాఫిక్ క్లియర్ అయ్యే వరకు సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

ఆరెస్ఎస్ ప్రతినిధులతో కమ్యూనిస్టు పార్టీ నేతల భేటీ

విశ్వంభర, నేషనల్ బ్యూరో: ఢిల్లీలో చైనా ప్రతినిధి బృందం ఆర్ఎస్ఎస్ నేతలతో సమావేశం కావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ముందుగా ఆ బృందం బీజేపీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించగా, అనంతరం నగరంలోని ప్రేరణ బ్లాక్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రతినిధులతో భేటీ అయింది. షక్స్‌గామ్ లోయ అంశంపై చైనా-భారత్ మధ్య ఇప్పటికే మాటల యుద్ధం కొనసాగుతున్న తరుణంలో ఈ సమావేశం జరగడం దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. ఈ పరిణామంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, జాతీయ భద్రతకు సంబంధించిన సున్నిత అంశాలున్న సమయంలో చైనాతో ఇలాంటి సంప్రదింపులు సరికాదని స్పష్టం చేసింది. ఆర్ఎస్ఎస్ వర్గాల సమాచారం ప్రకారం, చైనా ప్రతినిధి బృందం ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలేతో సమావేశమైంది. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా (సీపీసీ) అభ్యర్థన మేరకే ఈ భేటీ జరిగిందని, దాదాపు గంటపాటు చర్చలు కొనసాగినట్లు వెల్లడించారు. అయితే, ఈ సమావేశానికి ఎలాంటి నిర్దిష్ట అజెండా లేదని, ఇది పూర్తిగా మర్యాదపూర్వక సమావేశం మాత్రమేనని ఆర్ఎస్ఎస్ స్పష్టం చేసింది. ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ ప్రస్తుతం పర్యటనలో ఉండటంతో ఈ సమావేశానికి హాజరు కాలేకపోయారని కూడా పేర్కొన్నారు. గత ఏడాది ఆగస్టులో జరిగిన ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పలు దేశాల ప్రతినిధులను ఆహ్వానించినప్పటికీ, పాకిస్థాన్, టర్కీ, చైనా దేశాల ప్రతినిధులను మాత్రం ఆహ్వానించలేదని ఆర్ఎస్ఎస్ వర్గాలు గుర్తుచేశాయి. ప్రస్తుత సమావేశాన్ని కూడా అదే క్రమంలో ఒక సాధారణ పరస్పర మర్యాద భేటీగా మాత్రమే చూడాలని అవి అభిప్రాయపడ్డాయి.

అంతర్జాతీయ స్కేటింగ్‌కు ఎంపికైన చెంగిచెర్ల బాలలు

పది వేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన కొత్త రవి గౌడ్

విశ్వంభర, బోడుప్పల్ :

నేపాల్‌లో ఈ నెల 18 నుంచి 24 వరకు జరగనున్న అంతర్జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైన చెంగిచెర్ల క్రాంతి కాలనీకి చెందిన ఇప్పకాయల విశ్వంక్ తేజ్, ఇప్పకాయల ఇషాన్ తేజ్‌లకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, చెంగిచెర్ల మాజీ ఉప సర్పంచ్ కొత్త రవి గౌడ్ పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇప్పకాయల రాములు, సంధ్య దంపతుల కుమారులైన విశ్వంక్ తేజ్ ఐదో తరగతి, ఇషాన్ తేజ్ ఏడో తరగతి చదువుతున్నారు. కోచ్ సయ్యద్ ముక్తార్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న ఈ ఇద్దరు చిన్నారులు తెలంగాణ స్కేటింగ్ రంగంలో చిచ్చర పిడుగులుగా గుర్తింపు పొందుతున్నారు.ఇప్పటికే వీరు మూడు జాతీయ పతకాలతో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో అనేక పతకాలను సాధించారు. అరవై మూడో నేషనల్ రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్, రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, రైస్ హాకీ స్కేటింగ్ ఫెడరేషన్, తెలంగాణ రోలర్ హాకీ స్కేటింగ్ లీగ్, ఆంధ్ర--మహారాష్ట్ర రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్, నేషనల్ రోలర్ హాకీ సిరీస్ వంటి ప్రతిష్టాత్మక పోటీల్లో పాల్గొని ప్రతి ఈవెంట్‌లో పతకాలు సాధించిన ఘనత వీరిది. అంతర్జాతీయ స్కేటింగ్ పోటీలకు ఎంపికైన సందర్భంగా కొత్త రవి గౌడ్ ఈ స్కేటర్లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. నేపాల్ వేదికగా జరిగే ఈ పోటీల్లో భారత్‌తో పాటు శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్, భూటాన్, నేపాల్ దేశాల జట్లు పాల్గొననున్నాయి. ప్రపంచ స్థాయి మెడల్ సాధించి దేశానికి, తెలంగాణకు, చెంగిచెర్లకు మంచి పేరు తీసుకురావాలని ఆయన

ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు లక్ష్మణ్ నాయక్, ఈదుల రాజుగౌడ్ మరికంటి అశోక్ రెడ్డి ఫైన్ లిఫ్ట్, డాన్ యుగేందర్, గోల్డ్ రాజు, బుల్లెట్ రమేష్, నారాయణ రావు, దయ్యాల కుమారస్వామి తదితరులు పాల్గొని స్కేటర్లను అభి నందించారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులకు ప్రభుత్వం సహకారం అందిస్తే అంతర్జాతీయ స్థాయిలో విశ్వ విజేతలుగా నిలుస్తారని బాలల తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఇప్పటికే సాధించిన జాతీయ పతకాలే వారి ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు.

సెయింట్ ఆడమ్స్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు

విశ్వంభర, చిక్కడపల్లి :

చిక్కడపల్లిలోని సెయింట్ ఆడమ్స్ స్కూల్లో సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల ముగ్గులు వేసి, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. సంక్రాంతి పండుగ ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

మల్లన్న జాతరకు అంకురార్పణ

విశ్వంభర, ముషీరాబాద్ :

భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవానికి సోమవారం అంకురార్పణ కార్యక్రమం జరిగింది. హైదరాబాద్ బోలక్‌పూర్ మల్లన్న ఆలయంలో ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా నిర్వహించే జాతరకు ఆలయ పండితులు హెూమాలతో శ్రీకారం చుట్టారు. దేవాలయ మేనేజింగ్ ట్రస్టీ సభ్యులు నల్లవెల్లి అంజిరెడ్డి, మాజీ చైర్మన్ ఊర్మిళ అంజిరెడ్డి ఆధ్వర్యంలో గోపూజ, గౌరీ పూజ, నవగ్రహ పూజలు నిర్వహించి రుద్రాభిషేకం చేశారు. కరపత్రాల విడుదల అనంతరం నల్లవెల్లి అంజిరెడ్డి మాట్లాడుతూ, మూడు రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. 14వ తేదీన స్వామివారి అలంకరణ సేవలు, 15న మల్లికార్జున స్వామికి కళ్యాణం, అగ్నిగుండాలు, బోనాల సమర్పణ కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. తొలిరోజు పూజల్లో ట్రస్టీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వెంకటాపూర్ లో ముగ్గుల పోటీలు

విశ్వంభర, సదాశివపేట :

మండలం లో వెంకటాపూర్ గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు గ్రామ సర్పంచ్ ఓగ్గు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీసీ సెల్ మండల్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ దుర్గం బోయిని కృష్ణ గారి సహాయ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి , సీఐ వెంకటేశం, ఎంఆర్ఓ బాలరాజు, ఆర్ఐ గంగాధర్, ఆలయ అర్చకులు విజయ సారథి అఖిలేష్ పాండే స్వామి పాల్గొన్నారు.

భక్తుల కోర్కెలు తీర్చే శివయ్య శ్రీ మల్లికార్జున భ్రమరాంబ స్వామి ఆలయం

విశ్వంభర, కుత్బుల్లాపూర్:

నియోజకవర్గం లోని గాజులరామారం డివిజన్లో స్వయంభుగా వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం చిన్న శ్రీశైలం గా పేరు పొంరొందింది. గత 25 సంవత్సరాల క్రితం స్వయంభుగా వెలసి దినదినాభివృద్ధి చెందుతోంది. సోమేశ్ యాదవ్ గురుస్వామి ఆధ్వర్యంలో పుష్య పౌర్ణమి నాడు శివ మాల ధరించి మాఘ పౌర్ణమి అనగా శివరాత్రి నాడు మాల విరమణ చేస్తారు. ఇక్కడికి వచ్చే భక్తుల కోరికలు తీర్చే శివయ్య గా నమ్మకం. ఇక్కడికి వచ్చి ఎవరైతే భక్తులు కోరిన మొక్కలు తీర్చుకోవాలని 12 ప్రదక్షిణాలు చేసి కోరిక నెరవేరిన తర్వాత 108 ప్రదక్షిణాలు చేస్తారు. ఎవరికైతే సంతాన ప్రాప్తి కలగ కుండా ఉన్నట్లయితే అలాంటి భక్తులకు సంతానం కలుగుతుం దని భక్తుల నమ్మకం. ప్రతి సోమవారం నాడు పుష్పాలతో, ఒక వారం పండ్లతో, ఒక వారం బిల్వపత్రితో, ఒక వారం పైస లతో, ఒక వారం చక్కెర, బెల్లం తో అభిషేకం చేస్తారు. ఇక్కడ శివ స్వాములు భక్తిశ్రద్ధలతో శివార్చన గావిస్తారు, తమకు కలిగే బాధల నుండి విముక్తి పొందడానికి, మండలము అర మండ లము దీక్ష స్వీకరిస్తారు. ప్రతిరోజు రెండు పూటలా శివనామ స్మరణ చేస్తారు, ఒకపూట భోజనము మరొక పూట అల్పాహారం సేవిస్తారు అనంతరం శ్రీశైలంలో దీక్ష విరమణ చేస్తారు.

విద్యుత్తు సమస్యల పరిష్కారానికి ప్రజాబాట సూపరింటెండెంట్ విజయేందర్రెడ్డి

విశ్వంభర, కేసముద్రం:

గ్రామాల్లో విద్యుత్తు సమస్యల పరిష్కారా నికి ప్రజాబాట కార్యక్రమం చేపట్టినట్లు విద్యుత్తు శాఖ జిల్లా సూపరింటెండెంట్ విజయేం దర్రెడ్డి తెలిపారు. మండలంలోని కేసముద్రం గ్రామంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో విద్యుత్తు సమస్య లను గుర్తించడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో తుప్పు పట్టిన ఇనుప స్తంభాలను తొల గించాలని, విద్యుత్తు తీగలు కిందికి వేలాడకుండా మధ్య స్తంభాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. ఈ కార్యక్రమం అనంతరం కేసముద్రం మున్సిపాలిటి లో జరుగుతున్న విద్యుత్ పనులను పరిశీలించారు. కొత్తగా నిర్మిస్తున్న కేసముద్రం విలేజ్, ఉప్పరపల్లి సబ్ స్టేషన్లలను పనులను పరిశీలిందిచారు. ఈ కార్యక్రమం లో ఏ డి ఈ ఐలయ్య, ఏఈ రాజుతో పాటు కేసముద్రం సబ్ డివిజన్ విధ్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జైహెూ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

విశ్వంభర, జూబ్లిహిల్స్ :

అసఫ్ జాహీ రాజవంశం 9వ నిజాం రౌనక్ యార్ ఖాన్ ఆతిథ్యంలో జూబ్లిహిల్స్‌లో సంక్రాంతి సద్భావన సంబరాలు ఘనంగా జరిగాయి. జైహెూ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హిందూ-ముస్లింల ఐక్యత, సామరస్యంపై నాయకులు దృష్టి సారించారు. జై భారత్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఖదిజ్జాసి,విజయవిహారం రమణమూర్తిమాట్లాడుతూ,మత సామరస్యానికి రౌనక్ యార్ ఖాన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. రంగోలీ ముగ్గులు, భోగి మంటలు, సంప్రదాయ పాటలు, నృత్యాలు, గంగిరెద్దుల విన్యాసాలు, గాలిపటాల ఎగరవేత వంటి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రౌనక్ యార్‌ఖాన్ మతాలకుఅతీతంగా అన్ని పండుగలను కలిసి జరుపుకోవాలని పిలుపునిచ్చారు. జైహెూ జాతీయ ప్రధాన కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ అభిలాష్ మాట్లాడుతూ, దేశ సమైక్యతకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని అన్నారు.

గంజాయి తాగొద్దు ... నరకానికి వెళ్లొద్దు డ్రగ్స్ నిర్మూలనపై కళాజాత

విశ్వంభర, పెన్ పహాడ్ :

జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల అధికారుల ఆదేశాల మేరకు పెన్‌పహాడ్ మండలం అనంతారం గ్రామంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలన , పరిసరాల పరిశుభ్రత గురించి గ్రామ ప్రజలకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్, టీం లీడర్ మల్లెల లక్ష్మణ్. జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము మాట్లాడుతూ, వాహనాలు నడుపు తున్న ప్రతి ఒక్కరు హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని, ప్రాణాలు కాపాడుకోవాలని కళా కళారూపాల ద్వారా ప్రజలకు అవ గాహన కల్పించినాట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు, గంట బిక్షపతి, గడ్డం ఉదయ్, మాగి శంకర్, పాక ఉపేందర్, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, కుందమల్ల నాగలక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పండుగలకు సెలవులు ఇవ్వాలి ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ డిమాండ్

విశ్వంభర, హైదరాబాదు:

సంక్రాంతి పండుగ రోజుల్లో గ్రామపంచాయతీ కార్మికులకు సెలవులు ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. జనవరి పన్నెండు నుంచి పదిహేడు వరకు గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా, జనవరి పద్నాలుగు, పదిహేను తేదీల్లో కార్మికులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. పండుగ అనంతరం గడువు పెంచి డ్రైవ్ కొనసాగించాలని కోరారు. అనేక జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న నవంబర్, డిసెంబర్ వేతనాలను సంక్రాంతికి ముందే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఘనంగా మర్రి చెన్నారెడ్డి జయంతి

విశ్వంభర, హైదరాబాద్ :

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి 107 వ జన్మదిన సందర్భంగా ఇందిరా పార్క్ వద్ద రాక్ మెమోరియల్ గార్డెన్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు , మాజీ గవర్నర్ దత్తాత్రేయ, కుమారులు మర్రి శశిధర్ రెడ్డి , మనుమలు ఆదిత్య రెడ్డి, కొత్తపల్లి కృష్ణారెడ్డిఆయన సమాధి వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు.కొత్తపల్లి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు.హర్యానా మాజీగవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీద విజేతలకు బహుమతులు అందజేశారు.

కేశవ్ మెమోరియల్ లో సంక్రాంతి సంబరాలు

విశ్వంభర, నారాయణగూడ :

నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ విద్యాసంస్థల ఆవరణలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థినులు వేసిన రంగురంగుల ముగ్గులు, పతంగుల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గంగిరెద్దుల సందడి, భోగిమంటలతో సంప్రదాయ వైభవం ఉట్టిపడేలా వేడుకలు జరిగాయి. విద్యాసంస్థల నిర్వాహకులు అన్నదానం సుబ్రహ్మణ్యం, శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి భారతీయ సంస్కృతి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ వేదుల శాంతి పండుగల ద్వారా ఐక్యత, సాంస్కృతిక విలువలు పెరుగుతా? యని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, నాన్‌టీచింగ్ స్టాఫ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సిగ్నల్ కాలనీలో ముగ్గుల పోటీలు

విశ్వంభర, మహబూబాబాద్:

జిల్లా కేంద్రంలో 26వ వార్డు పరిధిలోని సిగ్నల్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు . ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సం క్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , అభిమానులు , కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

మర్రి చెన్నారెడ్డి 127 వ జయంతి

విశ్వంభర, హైదరాబాదు : మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి 127వ జయంతి సందర్భంగా హైదరాబాదు ఇందిరా పార్కులోని రాక్ గార్డెన్లో మంగళవారం ఆయన సమాధి, విగ్రహం వద్ద పలువురు రాజకీయ ప్రముఖులు అభిమానులు ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున హాజరై నివాళులర్పించారు. చెన్నారెడ్డి కుమారుడు, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి అతిథులను ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంత రావు , బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు, మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, బిజెపి నాయకులు వకుళభరణం కృష్ణమోహన్ రావు , బిజెపి సీనియర్ నాయకులు రమేష్ రామ్ , కార్పోరేటర్ సుప్రియా నవీన్ గౌడ్, భరత్ గౌడ్ , ఆనంద్ గౌడ్, పాల్గొన్నారు.

గోల్నాకలో సంక్రాంతి సంబరాలు

విశ్వంభర, నల్లకుంట :

గోల్నాకలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. టిపిసిసి కార్యదర్శి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లక్పతి యాదగిరి గౌడ్, జ్యోతి దంపతుల ఆధ్వర్యం లో కూరగాయల మార్కెట్‌లో ఈ వేడుక లను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల కోసం ముగ్గుల పోటీలను ఏర్పాటు చేసి, పాల్గొన్న మహిళలకు చీరలను పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లక్పతి యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, సంక్రాంతి సందర్భంగా గాలిపటాలు ఎగరేసే వారు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చైనా మాంజాను ఎవ్వరూ కొనవద్దని, దాని వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవిస్తున్నదని హెచ్చరించారు. ముఖ్యంగా పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చైనా మాంజాను వాడరాదని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటం అనిల్ కుమార్, గడ్డం శ్రీధర్ గౌడ్, సాయి కిరణ్, మల్లేష్, పృథ్వి, ఎంపీ రాజశేఖర్, సన్నీ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన

విశ్వంభర, హైదరాబాద్ :

శ్రీ హిరణ్మయి నృత్యాలయ 12వ వార్షికోత్సవం సందర్భంగా 'ఏకం చతుర్భుజం' అనే కూచిపూడి నృత్య నాట్యాన్ని ప్రియాంక భర్దే శిష్య బృందం ప్రదర్శించారు. హైదరాబాదులోని భారతీయ విద్యా భవన్‌లోప్రియాంక భర్దేతో పాటు 103 మంది విద్యార్థుల నృత్య నాట్యం ఆహూతులను ఆకట్టుకుంది. శ్రీ నారాయణుని చతుర్భుజ స్వరూపం ద్వారా ఏకత్వ భావనను ప్రతిబింబించేలా ఈ నాట్య రూపకాన్ని ఆవిష్కరించారు. ప్రియాంక భర్దే భావన, రచన, దర్శకత్వం, నృత్యరచన చేసిన ఈ నాట్యం ధర్మం, అర్థం, కామం, మోక్షం అనే చతుర్విధ పురుషార్థాల ఆధారంగా జీవన తత్త్వాలను సుందరంగా ఆవిష్కరించింది. సంప్రదాయ కూచిపూడి శైలిలో, యువతకు సైతం ఆకట్టుకునేలా ప్రదర్శన సాగింది. ప్రియాంక భర్దేతో పాటు 103 మంది విద్యార్థులు ఈ నాట్య ప్రదర్శనలో పాల్గొని ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

కేజికేఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశ్వంభర, కేసముద్రం: కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్స్ లో మంగళవారం

కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బబ్బూరు ఉప్పలయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం 2026 సంవత్సర క్యాలెండర్ ను కేజికేఎస్ సభ్యులు, బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామ సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్ ఆవిష్కరించారు. కల్లు గీత కార్మికుల హక్కుల పరిష్కారం కోసం కేజికేఎస్ నిరంతరం కృషి చేస్తుందని కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బబ్బూరు ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరో హెూండా షోరూమ్ యజమాని గుర్రం గణేష్ గౌడ్, కేజికేఎస్ మండల కమిటి సభ్యులు జోగు రవీందర్, కదిర సోమయ్య, సొసైటీ అధ్యక్షులు ఓరుగంటి వెంకన్న, గంధం వెంకన్న, బుర్ర వెంకన్న, బుర్ర కుమారస్వామి, చింతనూరి వెంకన్న, రాంపెల్లి వెంకన్న, బొమ్మగాని ఎల్లయ్య, బుర్ర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ యువతను ప్రోత్సహించేందుకే సీఎం కప్

కలెక్టర్ తేజస్ నంద్ లాల్

విశ్వంభర,సూర్యాపేట:

గ్రామీణ యువతను ప్రోత్సహించేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ 2025 క్రీడా పోటీలను నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా యువజన సర్వీస్ లు, క్రీడా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ ర్యాలీకి జిల్లా ఎస్పీ నరసింహతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్ లాల్‌పవార్ హాజరై క్రీడ జ్యోతి వెలిగించి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి సంతోష్ బాబు చౌరస్తా మీదుగా సద్దల చెరువు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యం గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులకు అవకాశాలు కల్పించడమేనని తెలిపారు. గ్రామ స్థాయి లో జనవరి 17 నుండి 22 వరకు, మండల స్థాయి లో జనవరి 28 నుండి 31 వరకు,నియోజకవర్గ స్థాయి లో పిబ్రవరి 3 నుండి 7 వరకు,జిల్లా స్థాయి లో పిబ్రవరి 10 నుండి 14 వరకు, రాష్ట్ర స్థాయిల్లో పిబ్రవరి 19 నుండి 26 వరకు నిర్వహించ నున్నట్లు చెప్పారు. సీఎం కప్ క్రీడా పోటీలపై జిల్లా యువజన సర్వీసులు,క్రీడ లు,విద్యాశాఖ,మున్సిపల్ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ గ్రామాలలో యువతకు అవగాహన కల్పించాలని చెప్పారు. అర్హత కలిగిన యువత సి ఎం కప్ --2025 పోటీల్లో పాల్గొనేందుకు. ఝ్ఝ్ర్.వశ్రీఖఅ-స్ఖుఖు.స్ర్శజ..అఅ పోర్టల్ లేదా గూగుల్ లో సి ఎం కప్ అని నమోదు చేయటం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. యువత అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకొని అవార్డులు పొందాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఎస్పి కే.నరసింహ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతం లో ఉన్న యువత ప్రతిభను రాష్ట్ర, జాతీయ, ఇంటర్నేషనల్ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. ఆటలు ఆడటం ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢత్వం పొందవచ్చని అన్నారు. యువత చదువుతోపాటు ఆటలు, పాటలు, సంస్కృతిక కార్యక్రమాలలో ఆసక్తి ఉన్న రంగాలలో రాణించాలని అన్నారు. తల్లిదండ్రులు కుడా పిల్లలను వారికి ఆసక్తి ఉన్న రంగాలలో ప్రోత్సహించాలని సూచించారు. సీఎం కప్ క్రీడా పోటీలలో యువత పాల్గొని బహుమతులు పొంది సూర్యాపేట జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ వెంకటరెడ్డి, డి.ఎస్.పి ప్రసన్నకుమార్, డిఎల్పిఓ నారాయణరెడ్డి, తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో బాలకృష్ణ, ఎం ఈ ఓ శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి మన సంస్కృతికి ప్రతీక
మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

విశ్వంభర, హిమాయత్ నగర్ :

సంక్రాంతి పండుగ భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని, మహిళలే ఆ సంస్కృతిని తరతరాలకు ముందుకు తీసుకెళుతున్నారని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సంప్రదాయాల పరిరక్షణలో వారి పాత్ర అమూల్యమని పేర్కొన్నారు. మంగళవారం హిమాయత్ నగర్ డివిజన్లో సంక్రాంతి పండుగను పురస్కరించి పలు ప్రాంతాలలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చింతల రామచంద్రారెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ ప్రత్యేక బహుమతులుగా చీరలు అందజేశారు. అలాగే ప్రతి బూత్ స్థాయిలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు వెండి కాయిన్‌లను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్ డివిజన్లో బిజెపి సీనియర్ నాయకులు పందిళ్ళ ప్రసాద్, నమస్తే హిమాయత్ నగర్ డివిజన్ అధ్యక్షురాలు మాధవి, సాయిరాం, నర్సింగ్ గౌడ్, నర్సింగ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

వాసవి సేవాసమితి క్యాలండర్ ఆవిష్కరణ

విశ్వంభర,సూర్యాపేట:

శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను సూర్యాపేట జిల్లా కేంద్రం లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం లో మంగళ వారం కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగావాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా గౌరవ సలహాదారులు గోపారపు రాజు అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ప్రధాన కార్యదర్శి దేవర శెట్టి నాగరాజు లు మాట్లాడుతూ, సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనముగా స్థాపించిన వాసవి సేవా సమితి ద్వారా సమాజంలోని అట్టడుగు పేద వర్గాలకు సేవలు అందించనున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు పోతుగంటి వెంకటేశ్వర్లు, కలకోటి నరసయ్య సహాయ కార్యదర్శులు బచ్చు శ్రీనివాస, తప్సి అనిల్ కుమార్, వీరవేల్లి విజయ్ శంకర్, మహంకాళి ప్రణీత్, వాసా చంద్రశేఖర్, కమిటీ సభ్యులు పోలా లక్ష్మీనారాయణ,కోట శివ, చల్లా శశిధర్,కొండ అనిల్, బిక్కుమల్ల సంతోష్,మిర్యాల పవన్, బెలిదే అంజయ్య,గుడిపాటి రమేష్,గోళ్ళ శ్రీనివాసు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషి చేయాలి
ఎమ్మెల్యే పరిటాల సునీత

విశ్వంభర, రాప్తాడు:

పార్టీ పటిష్టత కోసం సమర్థవంతంగా కృషి చేయాలని రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీతఅన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పార్లమెంటు స్పోక్స్ పర్సన్ గా ఎన్నికైన పాలచర్ల ముత్యాలప్ప, పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీగా నూతనంగా ఎన్నికైన బండమీద పల్లి గ్రామానికి చెందిన సాకే వెంకట రాముడు, మండల యూత్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి వెంకటాపురం గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ , నూతనంగా ఎన్నికైన కమిటీకి అభినందనలు తెలిపారు. అనంతరం హిందూపురం పార్లమెంట్ స్పోక్స్ పర్సన్స్ పాలచర్ల ముత్యాలప్ప మాట్లాడుతూ, తమపై నమ్మకం నుంచి ఈ అవకాశం ఇచ్చిన రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీతమ్మకి , ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ కి , రాప్తాడు మండల ఇంచార్జ్ ధర్మవరపు మురళికి కృతజ్ఞతలు తెలిపారు . హిందూపురం పార్లమెంటు పరిధిలో తెలుగుదేశం పార్టీకి కంచుకోటలా ఉండే విధంగా పార్టీ కోసం క్రమశిక్షణతో పనిచేసి సంపూర్ణం సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీగా నూతనంగా ఎన్నికైన రాప్తాడు మండలం బండమీద పల్లి గ్రామానికి చెందిన సాకే వెంకట రాముడు, మండల యూత్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట కిష్టా, రాప్తాడుఫీల్డ్‌అసిస్టెంట్‌శివ తెలుగుదేశంనాయకులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం

విశ్వంభర, ఛత్రినాక :

ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణారెడ్డి నగర్, మంగళ ముఖి హనుమాన్ మందిరం ప్రాంతంలోని ఇంటింటికి వెళ్లి ప్రజ లకు సైబర్ నేరాలపై, కరపత్రాలు పంచుతూ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛత్రినాక క్రైమ్ ఇన్స్పెక్టర్ గోపాల్ రావు, ఎస్సై అఖిల్, క్రైమ్ టీం కి సంబంధించిన పోలీసులు పాల్గొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ యొక్క కార్యక్రమం నిర్వీ రామంగా సాగుతుందని క్రైమ్ కు సంబంధించిన ఎలాంటి ఫిర్యాదులైన మేము తీసుకుంటామని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటామని ఇన్స్పెక్టర్ గోపాల్ రావు తెలిపారు.

బోగారంలో సంక్రాతి సంబరాలు

విశ్వంభర, రామన్నపేట:

యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, బోగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ సాయికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి. బోగారం గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించగా, అందులో పాల్గొని విజేతలుగా గెలిచిన మహిళలందరికీ బహుమతులు అందజేశారు. సంక్రాంతి ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ కూడా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతటిపద్మ రమేష్ గౌడ్, ఉపసర్పంచ్ మైకాని ఉమా మహేష్ యాదవ్, వార్డు మెంబర్లు గోగు ప్రమీల రమేష్, బైకాని ఉమా, మేడి ఆంజనే యులు, దేవి, కడారి పావని, నేరటి మానస, గోగు సురేష్ యాదవ్, వనం అండాలు, భోగ సహదేవ, మాజీ వార్డ్ మెంబర్ పంచాయతి కార్యదర్శి అయ్యప్ప రెడ్డి,కందగట్ల శ్రీనివాసులు, గండూరువెంకటేష్, బద్దుల నరసింహయాదవ్, నేరటి రమేష్ యాదవ్, అంతటి మల్లేష్, కునూరు రాజు, కునూరు వెంకటేష్, పంజాల నరేష్ గౌడ్, శ్యామల సత్తయ్య, గోగు మహేష్, పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

విశ్వంభర, రామన్నపేట:

యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోడ్డు భద్రత గురించి అవగాహనా కార్యక్రమంను రామన్నపేట సి.ఐ ఆద్వర్యంలో జరిగింది. రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండ, హెల్మట్ ధరించి ఉండాలని, అదే విదంగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్.సీ, ఇన్సురెన్స్ తప్పకుండ ఉండాలని ప్రజలకు సి.ఐ తెలిపారు. మొబైల్ ఫోన్ మాట్లా డుతూ, మద్యం తాగి వాహనాలను నడప కూడదని చెప్పారు. రోడ్డు ప్రమాదం వలన ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, వార్డు మెంబెర్, డాన్ బాస్కో స్కూల్ హెడ్మాస్టర్ జానీ, పోలీసు స్టేషన్ సిబ్బంది ఏ.ఎస్.ఐఎం.సురేందర్, కమలాకర్, మల్లికార్జున్, సత్యనారాయణ,స్వామి, నరసింహ,ప్రవీణ్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పార్టీ పటిష్టానికి సమష్టిగా కృషి చేయాలి

విశ్వంభర, సంగారెడ్డి:

పార్టీ పటిష్టానికి సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు.మున్సిపల్ ఎన్నికలనేపథ్యంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంగారెడ్డి పట్టణంలో సమన్వయకర్తలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను గడప గడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పార్టీలకు అతీతంగా పట్టణంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తు చేశారు. పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని, ప్రజల్లోకి వెళ్లి ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు.గెలుపు సాధించే సామర్థ్యం ఉన్న అభ్యర్థులకే పార్టీ టికెట్ ఇస్తుందని స్పష్టం చేశారు. అనంతరం సంగారెడ్డి మున్సిపాలిటీ సమన్వయకర్త రాజానర్స్ మాట్లాడుతూ, టికెట్ రాకపోయినా పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు అందరూ కలిసి పని చేయాలని అన్నారు. పార్టీ ప్రతి కార్యకర్తను కాపా డు కుం టూ తగిన స్థానం కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. రాను న్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు.సమావేశంలో సం గారెడ్డి పట్టణంలోని 38వ వార్డుకు చెందిన ముఖ్య నేతలు, గ్రామాల సమన్వయ కర్తలు పాల్గొని ఎన్నికల వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు.

ఉల్లంఘనల కోసం సిఫారాసులొద్దు:ఎస్ ఐ
కోమటిపల్లిలో అరైవ్ అలైవ్ పై అవగాహన

విశ్వంభర,ఇనుగుర్తి:

రోడ్డు భద్రత నియమాలను ఉల్లంఘించిన వారి కోసం ఎవరు సిఫారసులు చేయవద్దని ఎస్ఐ గంగారపు కరుణాకర్ హెచ్చరించారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ శివధర్ రెడ్డి నేతృత్వంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎస్ఐ తెలిపారు. ఈనెల 24 వరకు నిర్వహించే అరైవ్ అలైవ్ ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు మంగళవారం ఇనుగుర్తి మండలం కోమటిపల్లిలో ఎస్సై కరుణాకర్ టి పి సి సి ఓబీసీ విభాగం రాష్ట్ర చైర్మన్ మేకల వీరన్న,స్థానిక సర్పంచి మద్దెల భిక్షం తదితరులతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరాలని ఆయా కుటుంబాలు ఎదురు చూస్తుంటాయని ఇందుకోసం రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరగవని, మన నిర్లక్ష్యం, అతివేగం, అజాగ్రత్త కారణంగానే ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని , మైనర్లకు వాహనాలు ఇవ్వద్దన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలన్నారు. ఈ మేరకు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి ఇస్లావతు బాబురావు, నాయకులు సతీష్, నీలం యాకయ్య, మల్లేశం, పూజరి కొమురయ్య, వివిధ పార్టీల నాయకులు, వార్డు సభ్యులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బతుకమ్మకుంటలో పతంగులు ఎగురవేసిన వీహెచ్

విశ్వంభర, అంబర్ పేట:

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బాగ్ అంబర్‌పేట్ డివిజన్ బతుకమ్మకుంట పార్కులో మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు పతంగులు ఎగురవేశారు. స్థానిక ప్రజలు, నాయకులతో కలిసి ఆయన ఉత్సాహంగా పతంగులు ఎగురవేశారు.ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ చైనా మాంజా అత్యంత ప్రమాదకరమని, దానిని ప్రభుత్వం నిషేధించిందని తెలిపారు. చైనా మాంజాను కొనుగోలు చేసినా, విక్రయించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఇప్పటికే పలువురు చైనా మాంజా వల్ల గాయపడి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిన ఘటనలున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు, సీనియర్ నాయకులు శంభుల శ్రీకాంత్ గౌడ్, తోలుపునూరి కృష్ణ గౌడ్, పంజాల వెంకటేశ్ గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్, కోటం అనిల్ కుమార్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వివేక్ ను కలిసిన అత్తు ఇమామ్

విశ్వంభర,సిద్దిపేట:

జిల్లా కేంద్రంలోని అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వచ్చిన రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ ను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ అత్తు ఇమామ్ ను ఆప్యాయంగా పలకరించారు. త్వరలో మున్సిపల్ పరిధిలోని వార్డు నాయకులతో సమావేశం నిర్వహించాలని అత్తు ఇమామ్ కు సూచించారు. కార్యక్రమంలో గయాజుద్దీన్, హర్షద్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగపుత్ర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశ్వంభర, మహబూబాబాద్:

గంగపుత్ర సంఘం ఫిషర్మన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ గంగపుత్రులకు ఎల్లవేళలా నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. గంగపుత్రులం టేనే చేపల వృత్తిపై జీవించే వారని చేపలు పట్టే సమయంలో ఏర్పడే ఇబ్బందులను అధిగమించి వృత్తినికొనసాగాలించాలన్నారు . అంతేకాకుండా ఎవరికైనా కష్ట నష్టాలు వచ్చినప్పుడు నన్ను నేరుగా కలవచ్చని గంగపుత్రులకు హామీ ఇచ్చారు . గంగపుత్రులకు నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు దేశబోయిన రాధాకృష్ణ , కార్యదర్శి పొక్కుల శ్రీనివాస్ , కోశాధికారి దేశబోయిన శ్రీకాంత్ , చంద్రగిరి, యాదగిరి, నాగుల శ్రీధర్ పాల్గొన్నారు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: సిఐ నాగేశ్వరరావు

విశ్వంభర, నాగారం:

ప్రయాణ సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంద ని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా లో రోడ్డు భద్రత మసోత్సవాల లో భాగంగా అధికారులకు ప్రజా ప్రతినిధులకు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు భద్రత అధికారులు సూచించే నియమ నిబంధనలు తప్పక పాటించాలని కోరారు. ప్రయాణ సమయంలో హెల్మెంట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాల ని అన్నారు.ఏదైనా ప్రమాదం జరిగితే అక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ తో క్షత్ర గాత్రులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం ఈటూర్ హెల్త్ సబ్ సెంటర్ డాక్టర్ నాజీయ సి పి ఆర్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరి కిషోర్ శర్మ, ఎంపీడీవో భీమ్ సింగ్, ఎం ఈ ఓ ప్రభాకర్, ఎస్ ఐ చిరంజీవి, కార్యదర్శి అరుణ్, సర్పంచులు బయ్యం సుజాత, వెంకన్న, ఆకుల బుచ్చిబాబు , బుక్క శ్రీను, వడ్డే వెంకన్న, గుంటకండ్ల రామచంద్రారెడ్డి, తరాల కవిత, సంధ్య గోవర్ధన్ ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

సిరిపురంలో ముగ్గుల పోటీలు

విశ్వంభర, రామన్నపేట:

యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ఆద్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలలో ప్రథమ బహుమతి మామిడి విజయ, ద్వితీయ బహుమతి రాపోలు నాగలక్ష్మి, తృతీయ బహుమతి రాపోలు రూపశ్రీ లు గెలుపొందారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప-సర్పంచ్ ముదుదుడ్ల అనూష రమేష్, వార్డు సభ్యులు జెల్ల సూర్యకళ, గాదె శంకరయ్య, కూనూరు రమేష్, పున్న వెంకటేష్, పగుడాల లక్ష్మి, మోటె స్వామి, కంకల అర్చన, కట్ట భానుశ్రీ, గాదె యాదయ్య, గుంటోజు కృష్ణమాచారి, సంగిశెట్టి మహేష్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, కారోబార్ తుంగ యాదగిరి, కంకల హరీష్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలకు ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు

విశ్వంభర,సూర్యాపేట:

మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే మకర సంక్రాంతి ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు నింపై సుఖ శాంతులతో జీవించాలని మాజీమంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు.ప్రజలందరికీ ఆయన భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య ఈ పండగలను జరు పుకోవాలన్నారు. ప్రధానంగా ఈ పండగ సందర్భంగా బోగిమంటలు, పతంగులు ఎగురవేసే ప్రతి ఒకరు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

విశ్వంభర, సంగారెడ్డి:

సింగూర్ జలాశయం నుంచి నీటి విడుదల కొనసాగుతున్న నేపథ్యంలో రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గ్రౌండ్ వాటర్ నివేదికను సమర్పించాలని సూచించారు. ఈ మేరకు నారాయణఖేడ్ ప్రాంతంలో ఈ నెల 20 నుంచి 29వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడంతో పాటు, జిల్లావ్యాప్తంగా ఫిబ్రవరి 1 నుంచి 20వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు. బోర్వెల్ పంప్‌సెట్ల పూర్తి వివరాలు సేకరించి, మరమ్మతులకు అవసరమైన బోర్లను వెంటనే రిపేర్లు చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా నారాయణఖేడ్ ప్రాంతంలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి తాగునీటి సమస్య రాకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలు సంయుక్తంగా జాయింట్ ఇన్‌స్పెక్షన్లు నిర్వహించి సమస్యలు తలెత్తకముందే పరిష్కరించాలని స్పష్టం చేశారు.

క్రీడా సదుపాయాలపై సమీక్ష..

అంతకు ముందు యువజన సంక్షేమ, క్రీడల శాఖ, ఈఈ పీఆర్, వైద్య శాఖ అధికారులతో క్రీడా సదుపాయాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి పట్టణంలోని స్విమ్మింగ్ పూల్ మరమ్మతులను వేగవంతంగా పూర్తి చేసి, నైపుణ్యం గల సిబ్బందిని నియమించి ఏడాది పొడవునా నిర్వహణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంబేద్కర్ స్టేడియంలోని జిమ్‌లో పాడైన క్రీడా పరికరాల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయాలని, స్టేడియం మరమ్మతుల ప్రస్తుత స్థితిగతులపై నివేదిక సమర్పించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. అలాగే మెడికల్ కళాశాలలో సీఎస్ఆర్ ఫ్రెండ్స్ సహకారంతో చేపట్టిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులను వెంటనే ప్రారంభించాలని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల విద్యుదీకరణ, మరమ్మతులు..

అంగన్‌వాడీ కేంద్రాల విద్యుదీకరణ, చిన్న మరమ్మతులపై ఏసీఎల్‌బీ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి (డీడబ్ల్యూ ఓ), విద్యుత్ శాఖ ఎస్ఈ, సీపీఓ, ఈఈ పీఆర్ అధికారులతో కలెక్టర్

సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సదుపాయం లేని అంగన్‌వాడీ కేంద్రాలకు వెంటనే విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని, భవనాల్లో అవసరమైన చిన్న మరమ్మతులు పూర్తి చేసి పిల్లలకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు.

సదరన్ క్యాంపులు, పరీక్షలపై సూచనలు..

సదరన్ క్యాంపుల్లో పరీక్షలు పూర్తయిన వారికి కార్డులు ఆలస్యం లేకుండా ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసి అందించాలని, ఎటువంటి సాంకేతిక లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రుల్లో సదరన్ క్యాంపు పరీక్షలకు వచ్చే వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదుపు కలెక్టర్ పాండు, జడ్పి సీఈవో జానకి రెడ్డి, యువజన సంక్షేమ క్రీడా శాఖల అధికారి అఖిలేష్ రెడ్డి, ఎస్ ఈ మిషన్ భగీరథ రఘువీర్, ఈఈ మిషన్ భగీరథ పషా, ఇరిగేషన్ ఎస్సీ భీమ్, ఈఈ పి ఆర్ యుగంధర్, డి డబ్ల్యు ఓ లలిత కుమారి, డిడి గ్రౌండ్ వాటర్ మోహన్, ఎలక్ట్రిసిటీ ఎడి లావణ్య, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

హెల్త్ క్యాంపు నిర్వహణ

విశ్వంభర ,త్రిపురారం:

త్రిపురారం మండలం లోని పలుగుతండా, లచ్చతండ గ్రామపంచాయతీలలో హెల్త్ క్యాంప్ పెట్టమని లాల్ సింగ్ కలెక్టర్ కి పిటిషన్ ఇచ్చిన కారణంగా ఆ విషయంపై తేదీ13-01-2026 మంగళవారం రోజున త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో పలుగుతండ, లచ్చతండలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగినది. ఇట్టి క్యాంపులో 106 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా మొత్తానికి మొత్తంగా బీపీ షుగర్ పేషెంట్లు బాడీ పెయిన్స్ వారు మాత్రమే హాజరై చూపించుకోవడం జరిగినది .ఒక్క ఫీవర్ కేసు కూడా రాలేదు . ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సంజయ్ గారి సమక్షంలో హెల్త్ క్యాంప్ నిర్వహించి విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాలోతు సంజయ్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకయ్య, మోతిలాల్ , అసిస్టెంట్ పుట్ట గోపాల్ రెడ్డి ఎం.ఎల్.హెచ్.పి లు శాంతి, బాబు, శ్రవణ్ క ుమార్, ఏఎన్ఎం వీణ ఆశా కార్యకర్తలు తంగెళ్ల ప్రేమలత, పానుగోతి మంజుల, పొట్టి పాక నాగమణి, లచ్చ తండ సర్పంచ్ వాన గోత్రం లక్ష్మీ నాగు, పలుగుతండ సర్పంచ్ సునీత రమేష్, కలెక్టర్ గారికి పిటిషన్ ఇచ్చిన లాల్ సింగ్ నాయక్, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత పట్ల ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలి

ఓ ఉద్యమంలా రోడ్డు భద్రత

అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో ఎస్పీ నరసింహ

విశ్వంభర,సూర్యాపేట:

అరైవ్ –ఎలైవ్ సురక్షిత గమ్యం – సజీవ ప్రయాణం అనేది కేవలం ఒక్క రోజు కార్యక్రమం కాదని, నిరంతర సామాజిక ఉద్యమమని జిల్లా ఎస్పీ నరసింహ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో కిరాణా ఫ్యాన్సీ మర్చంట్ హాల్ని లో ర్వహించిన రోడ్డు భద్రతా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అరైవ్ – ఎలైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు భద్రత పట్ల ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాల నివా రణ కోసం బాధ్యతగా ఉండడం, ప్రయాణ సమయంలో సురక్షిత గమ్యాలను చేరుకోవడం లక్ష్యంగా రాష్ట్ర డిజిపి ఆధ్వర్యంలో అరైవ్ – ఎలైవ్ అనే కార్యక్రమం ప్రారంభించి నట్లు చెప్పారు. ఇది ఈరోజు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రతి కాలనీలో ప్రతి మండలంలో పోలీసులు, పౌరుల భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత పట్ల పౌరులకు విస్తృత అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కృషి చేస్తామని అన్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు అని సూచించారు, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలను నూటికి నూరు శాతం అరికట్టవచ్చని అన్నారు. వాహన చోదకుల నిర్లక్ష్యమే ప్రాణాంతకమవుతోందని చెప్పారు. ద్విచక్ర వాహనదారులు మాత్రమే కాకుండా, వెనుక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేనిపక్షంలో కఠిన జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటు బెల్ట్ ధరించాలని, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్ మృత్యువుకు ఆహ్వానం పలకడమేనని అన్నారు. మద్యం సేవించి వాహనం నడిపేవారి పట్ల రాజీలేని కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రహదారి నియమాలు పాటించి ఇతరులకు

ఆదర్శంగా నిలిచే పౌరులను 'రహవీర్ణ అని ఆయన అభివర్ణించారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రజలు బాధ్యతగా మెలగాలని ఎస్పీ కోరారు. అంతరం రోడ్డు భద్రత పట్ల ఆటో డ్రైవర్లు, విద్యార్థులు, పౌరులు, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ప్రసన్న కుమార్, ఇంచార్జీ ఆర్టీవో జయప్రకాష్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఆర్టిసి డిఎం సునీత, జిల్లా ఆస్పత్రి ఆర్ఎంఓ గీతావాణి, ఆర్ఐఓ ప్రశాంతి, ఎస్ఐ లు సాయిరాం, ఏడుకొండలు, మహేందర్, ఐలయ్య, వెంకన్న సిబ్బంది పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకం పేద ప్రజలకు వరం

విశ్వంభర, రామన్నపేట:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన గృహజ్యోతి పథకం పేద ప్రజలకు వరమని చౌటుప్పల్ విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ ఎస్.మల్లికార్జున్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కే. శ్రీకాంత్ లు అన్నారు. మంగళవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని రామన్నపేట, వెల్లంకి, సిరిపురం గ్రామాలలోని వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందజేస్తున్నామని తెలుపుతూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజలకు సందేశం ఇవ్వడంతో పాటు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ జారీ చేసిన ప్రతులను లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రామన్నపేట సబ్-డివిజన్ పరిధిలోని రామన్నపేట మండలంలో గృహజ్యోతి పథకం ఉచిత విద్యుత్ లబ్ధిదారులు 10,267, వ్యవసాయ రైతులు 8,582 మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఏఈ వి.కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి

సిల్వర్ జూబ్లీ కబడ్డీ పోటీల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

విశ్వంభర. మహేశ్వరం :

క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, స్వామి వివేకానంద బోధనలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా మహేశ్వరంమండలం పెండ్యాల గ్రామంలో నిర్వహించిన 25వ సిల్వర్ జూబ్లీ స్వామి వివేకానంద కబడ్డీ టోర్నమెంట్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశానికి అపారమైన యువశక్తి ఉందని, ఆ యువశక్తే 'వికసిత్ భారత్ణ లక్ష్యాన్ని సాధించే ప్రధాన శక్తిగా మారనుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడంపై దృష్టి సారిస్తోంది అని అన్నారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలునిర్వహించడం పోటీల నిర్వహణకు కృషి చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు, జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్య గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు యాదిష్, మాజీ ఎంపీపీ కుండె వెంకటేష్, గ్రామ సర్పంచ్ జగ్గిరెడ్డి, టోర్నమెంట్ ఫౌండర్ విష్ణువర్ధన్,జిల్లా కార్యదర్శియాదయ్య గౌడ్,

సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గిరిజన మోర్చా నాయకులు దేశ్యా నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, ఉపేందర్, మండల ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

రోడ్డు మంజూరి చేయాలని వినతి

విశ్వంభర,ఇనుగుర్తి:

మండలంలోని లక్ష్మీపురం గ్రామ పరిధి కొత్త తండా నుంచి మంగలి తండా వరకు రోడ్డు మంజూరు చేయాలని ఆ గ్రామ సర్పంచి ముదిరెడ్డి కళావతి శ్రీనివాస్ రెడ్డి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్ లకు ఎస్టిమేషన్ తో కూడిన వినతి పత్రం అందజేశారు.కేసంద్రంలోని నరేందర్ రెడ్డి ని వాసంలో మంగళవారం వారిని కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సన్మానించారు.అనంతరం లక్ష్మీపురం అభివృద్ధి కోసం కావలసిన సిసి రోడ్లు,తదితర పనులను మంజూరు చేసి నిధులు కేటాయించాలని కోరారు.నరేందర్ రెడ్డి తో పాటు ఎంపీ బలరాం నాయక్ లు సానుకూలంగా స్పందించినట్లు సర్పంచి తెలిపారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ బద్రి నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్,ఎఎంసి డైరెక్టర్ రాము,వార్డు సభ్యులు అశోక్,శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు మల్లయ్య,యాకుబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

విశ్వంభర, భద్రాచలం:

వాసవి క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భద్రాచలం పట్టణం తాతగుడి సెంటర్ ఆంజనేయస్వామి ఆలయం ఎదుట ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వాసవి క్లబ్ భద్రాచలం అధ్యక్షుడు వనమా కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పెనుగొండ సంతోష్ కుమార్, కోశాధికారి నాళ్ల సాయి చంద్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గవర్నర్ చారుగుళ్ల శ్రీనివాస్ చారుగుళ్ల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ, క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్‌లో భాగంగా సంప్రదాయ విలువలను కాపాడుతూ ముగ్గుల పోటీలు నిర్వహించిన వాసవి క్లబ్ భద్రాచలం బాధ్యులను అభినందించారు. ముగ్గులు శుభారంభానికి, సానుకూల శక్తికి ప్రతీకలని తెలిపారు. భవిష్యత్తులో జిల్లాలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా వాసవి క్లబ్ భద్రాచలం సేవా కార్యక్రమాలతో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా క్యాబినెట్ సెక్రటరీ అడ్మిన్ చింతల వినోద్ కుమార్, క్యాబినెట్ సెక్రటరీ సర్వీస్ రేపాక ధనుంజయ రాజ మనోహర్, క్యాబినెట్ ట్రెజరర్ ఉడతా నగేష్ కుమార్, రీజియన్ చైర్ పర్సన్ బండారు కృష్ణయ్య, జోన్ చైర్మన్ భూమా వెంకట చంద్రశేఖర్ హాజరయ్యారు. ముగ్గుల పోటీల్లో భద్రాచలం పట్టణ మహిళలు , చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా రేపాక రూపవతి, యమ్ పద్మ, గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షురాలు చిట్టే లలిత వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు చారుగుండ్ల రామకృష్ణ, పచ్చిపులుసు

వెంకట సుబ్బారావు, సముద్రాల అనిల్ కుమార్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు కటకం అలేఖ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు రేపాక శ్రీహరి, తూనుగుంట్ల లీలా కృష్ణమూర్తి, గోండేల పద్మ, చిరు నోముల పుష్పావతి, కోటగిరి సుజాత, వనమా రామారావు, రమాదేవి, రేపాక శ్లోక , పాల్గొన్నారు.

ఘనంగా ముగ్గుల పోటీలు

విశ్వంభర, సిద్దిపేట:

సంక్రాంతి పండుగ సందర్భంగా నారాయణరావుపేట మండలం మల్యాల గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దోతి రఘు మాట్లాడుతూ ముగ్గుల పోటీ ద్వారా తెలుగు సాంస్కృతి సాంప్రదాయాలు వెల్లివిరిసినట్టుగా ఉందన్నారు. కార్యక్రమంలో మహిళలు పోటీపడి ఒకరిని మించి ఒకరు వారి ప్రతిభను కనబరిచారని అభినందించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ప్రతీ ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మురికి కాలువల్లో దోమల నివారణకు స్ప్రే చేశారు.

కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయంటి.పి.సి.సి.ఓబిసి రాష్ట్ర చైర్మన్ మేకల వీరన్న

విశ్వంభర,నెల్లికుదురు:: దేశీయ క్రీడ కబడ్డీ పోటీలను ప్రోత్సహిస్తూ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని టిపిసిసి ఓబిసి డిపార్ట్మెంట్ స్టేట్ వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం కోమటిపల్లి లో గ్రామంలో శ్రీకృష్ణ యాదవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్,ఖమ్మం జిల్లాల కబడ్డీ క్రీడా టోర్నమెంట్ ను మేకల వీరన్న ఎస్పై గంగారపు కరుణాకర్,స్థానిక సర్పంచి మద్దెల భిక్షపతి గౌడ్ లతో కలిసి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు యువతలో జాతీయ భావాన్ని పెంపొందించి ఐకమత్యంతో పాటు దేహదా దారుఢ్యానికి దోహదపడతాయన్నారు.క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభ,నైపుణ్యత క్రీడా మెళకువలు బహిర్గతమవుతాయని చెప్పారు.విజయం ఎవరిని వివరించినా పోటీలల పాల్గొని ఆడడంగొప్ప విషయమన్నారు. సంబంధిత మంచి కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇస్లావత్ బాబు రావు,వార్డు సభ్యులు నీలం వెంకన్న,పోలేపాక ప్రభాకర్, పూజరి లింగన్న,ఇస్లావత్ రవి,నూనావతు,నీలమ్మ ఎస్కే యాకూబి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్,మాజీ సర్పంచులు నీలం యాకయ్య,రావుల మల్లేశం,యూత్ బి ఆర్ఎస్ నాయకులు పూజరి కొమురయ్య, అధ్యక్షులు దొండ వెంకన్న, ఉపాధ్యక్షులు కొట్టం యాకమూర్తి,ప్రధాన కార్యదర్శి కొట్టం మహేష్, నిమ్మల వెంకన్న, కనబోయిన వెంకన్న,గోసుల మల్లేష్,దొండ శ్రీనివాస్ సతీష్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

విశ్వంభర, ఆమనగల్లు:

మండల పరిధిలోని మేడిగడ్డ తండా నుంచి రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు పార్టీలో చేరారు. పార్టీ లో కలిసిన నాయకులను ఆహ్వానిం చిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారు, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఏడ్మ సత్యం, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పత్య నాయక్, అర్జున్ రావు, బాలస్వామి,శంకర్ నాయక్, పార్టీ నాయకులు ు పాల్గొన్నారు.

ఇరాన్‌లో ఆందోళనలు: వందలు కాదు.. వేలాది మంది మృతి?

విశ్వంభర, నేషనల్ బ్యూరో:

ఇరాన్‌లో అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనల్లో భారీ సంఖ్యలో మరణాలు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఆరు వందల మందికి పైగా చనిపోయినట్లు అధికారిక సమాచారం రాగా.. ఈ సంఖ్య రెండు వేల వరకు ఉండొచ్చని ఇరాన్ అధికారులు సంకేతాలిచ్చారు. అక్కడ పెరుగుతోన్న హింస చాలా భయపెడుతోందని ఐరాస మానవ హక్కుల సంఘం కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఇదే సమయంలో ఇరాన్‌కు చెందిన వెబ్‌సైట్ మాత్రం ఇటీవల ఆందోళనల్లో పది వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సంచలన కథనంలో పేర్కొంది.

కనీవినీ ఎరుగని హింస..!

దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనల్లో పౌరులతో పాటు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు ఓ అంతర్జాతీయ మీడియా సంస్థతో ఇరాన్ అధికారులు వెల్లడించారు. ఈ మరణాల వెనక ఉగ్రవాదులు ఉన్నారని ఆరోపించారు. మరోవైపు ఇటీవల ఘర్షణల్లో 12 వేల మంది చనిపోయినట్లు 'ఇరాన్ ఇంటర్నేషనల్' కథనం పేర్కొంది. భద్రతా సంస్థలు, అధ్యక్ష కార్యాలయం, ప్రత్యక్ష సాక్షులు, వైద్యాధికారులు.. తదితర వర్గాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ అంచనా వేసినట్లు తెలిపింది. జనవరి 8, 9 తేదీల్లోనే ఈ మరణాలు చోటుచేసుకున్నాయని, ఓ ప్రణాళిక ప్రకారమే ఈ హింసాత్మక ఘటనలు జరిగాయని వెల్లడించింది. ఆధునిక ఇరాన్ చరిత్రలో ఈ తరహా హింస ఎన్నడూ చోటుచేసుకోలేదని పేర్కొంది.

మరణశిక్ష భయం..?

దేశవ్యాప్తంగా 31 ప్రావిన్సుల్లో 600లకుపైగా ప్రదేశాల్లో నిరసనలు కొనసాగినట్లు అమెరికా కేంద్రం

గా నడిచే మానవ హక్కుల కార్యకర్తల వార్తా సంస్థ పేర్కొంది. వందలాది మంది మృతి చెందగా, 10వేలకు పైగా నిరసనకారులను అక్కడి పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపింది. అయితే, ఈ భయంకరమైనహింసాత్మక ఘటనలు ఇలాగేకొనసాగితే చాలా కష్టమని.. ఇరాన్ పౌరుల న్యాయమైన డిమాండ్లను తప్పకవినాల్సిందేనని ఐరాస మానవహక్కుల హైకమిషన్ పేర్కొంది. మరణాలు వందల సంఖ్యలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయని ఆ సంస్థ అధికార ప్రతినిధి జెరెమీ లారెన్స్ పేర్కొన్నారు.

ఇరాన్‌తో వ్యాపారం చేసే దేశాలపై 25 శాతం సుంకాలు: ట్రంప్

విశ్వంభర, వాషింగ్టన్:

తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన ఇరాన్‌కు పిడుగులాంటి వార్త. రెండు వారాలకు పైగా పౌరులు వీధుల్లో తీవ్ర నిరసనలు కొనసాగిస్తున్న వేళ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్‌తో వాణిజ్యం జరిపే అన్ని దేశాలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ నిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుందన్నారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ట్రూత్‌లోపోస్టు చేశారు. ఇరాన్‌తోఎక్కువగా వాణిజ్యం చేసే దేశాల్లో చైనా, తుర్కియే, యూఏఈ, ఇరాక్,భారత్ ఉన్నాయి ఇరాన్ నిరసనలపై ట్రంప్‌సైనిక చర్య చేపడతారనే ఊహాగానాల నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. ఇరాన్‌పై చర్యల్లో భాగంగా ఆ దేశంపై వైమానిక దాడులు చేపట్టడం ఒక ఆప్షన్ కావొచ్చని శ్వేతసౌధం ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ ఇప్పటికే పేర్కొన్నారు. నిత్యావసర ధరలు ఆకాశాన్నంటడం, కరెన్సీ విలువ భారీగా పతనమవడంతో గతనెల 28 నుంచి ఇరాన్‌వ్యాప్తం గా నిరసనలుప్రారంభమయ్యాయి. ఈ ఘర్షణల్లో ఇప్పటివరకు 646 మంది ప్రాణాలు కోల్పోయారు.

ఇరాన్‌ను వీడండి..

మరోవైపు, ఇరాన్‌లోని అమెరికా పౌరులకు అగ్రరాజ్యం అడ్వైజరీ జారీ చేసింది. ఉద్రిక్తతలు మరింత హింసాత్మకంగా మారే అవకాశం ఉందని, తక్షణమే ఆ దేశాన్ని వీడాలని తమ పౌరులను హెచ్చరించింది. ఒకవేళ దేశం నుంచి బయటకు రాలేని పరిస్థితుల్లో ఉంటే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించింది. ఇరాన్‌పై అమెరికా వైమానిక దాడులు చేపట్టే అవకాశాలున్నట్లు వార్తలు వస్తోన్న వేళ ఈ హెచ్చరికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

అతడికి మరణశిక్ష..?

ఇదిలాఉండగా.. ఖమేనీకి వ్యతిరేకంగా నిరసనకారులపై ఉక్కుపాదం మోపుతోన్న ఇరాన్ సంచలన

నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆందోళనల్లో పాల్గొన్న 26 ఏళ్ల ఇర్ఫాన్ సోల్తానికి మరణశిక్ష అమలుచేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. జనవరి 8న టెహ్రాన్ శివారు ప్రాంతంలో ఇర్ఫాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. జనవరి 14న అతడిని ఉరితీసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు మానవహక్కుల సంఘాలు, మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

ప్రతి కుక్క కాటుకు.. భారీ జరిమానా: రాష్ట్రాలకు సుప్రీంకోర్టు హెచ్చరిక

విశ్వంభర, ఢిల్లీ:

వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై భారీ జరిమానాలు వేస్తామని హెచ్చరించింది. ప్రతి కుక్క కాటుకు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టంచేసింది. కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది."ఏదైనా సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మర ణిస్తే.. అప్పుడు ఎవరిని బాధ్యుల్ని చేయాలి? ఆ ప్రాణనష్టానికి సదరు సంస్థ బాధ్యత వహించదా? వీధి కుక్కల బెడదను నివారించేందుకు రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రతి కుక్క కాటుకు, కుక్కల దాడిలో జరిగిన ప్రతి మరణానికి గానూ ఆయా రాష్ట్రాలపై మేం నిర్దేశించిన భారీ పరిహారాలను చెల్లించాలి" అని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇక, వీధికుక్కలకు ఆహారం పెట్టే వారి గురించి మాట్లాడుతూ.. "మీకు శునకాలపై అంత ప్రేమ ఉంటే.. వాటిని మీ ఇంటికి తీసుకెళ్లి పెంచుకోండి. వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని అంటున్నారు. మీ భావోద్వేగం కేవలం కుక్కల పైన మాత్రమేనా? మేం మనుషుల గురించి కూడా సమానంగా ఆందోళన చెందుతున్నాం. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయపెట్టే పరిస్థితిని మేం ఆమోదించబోం" అని ధర్మాసనం వెల్లడించింది.దేశవ్యాప్తంగా వీధి కుక్కల దాడుల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో గతేడాది నవంబరులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. విద్యాసంస్థలు,

బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల సమీపంలోని వాటిని షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది.

గ్రీన్‌లాండ్ విలీనం కోసం.. అమెరికాలో బిల్లు

విశ్వంభర, నేషనల్ బ్యూరో:

గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునే దిశగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. తాజాగా రిపబ్లికన్ పార్టీకి చెందిన చట్టసభ సభ్యుడు రాండీఫైన్ 'గ్రీన్‌లాండ్ విలీనం - రాష్ట్ర హోదా' పేరుతో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లుతో ఆ ద్వీపాన్ని అమెరికాలో విలీనం చేసుకునేలా ట్రంప్ చర్యలు చేపట్టేందుకు అవకాశం లభిస్తుందని రాండీ అభిప్రాయం వ్యక్తంచేశారు. అమెరికా విరోధులు ఆర్కిటిక్‌లో పట్టు సాధించేందుకు ప్రయత్ని స్తున్నారని, తాము అలా జరగనివ్వబోమని వ్యాఖ్యలు చేశారు. ఆర్కిటిక్‌లో రష్యా, చైనాను ఎదుర్కోవ డానికి ఈ చర్యలు కీలకమని వెల్లడించారు. వెనెజువెలా మాజీ అధ్యక్షుడు మదురో నిర్బంధం తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ .. గ్రీన్‌లాండ్‌పై కన్నేశారు. ఆ ద్వీపాన్ని డెన్మార్క్ నుంచి దూరం చేసేందుకు.. అక్కడి ప్రజలకు డబ్బును ఎరగా వేయాలని యోచిస్తున్నట్లు అంతర్జాతీయ మీడి యా కథనాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. ఒక్కో వ్యక్తికి 10వేలడాలర్ల నుంచి లక్ష డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.9 లక్షల నుంచి రూ.90 లక్షల) మధ్య డబ్బు ఇచ్చేందుకు అమెరికా అధికా రులు ప్రతిపాదనలు చేసినట్లు తెలుస్తోంది. అలాగే ఇంకో 20 రోజుల్లో ఈ ద్వీపం గురించి మాట్లాడ దామంటూ ట్రంప్ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. కాగా.. యూఎస్ నగదు చెల్లింపు ప్రణాళిక లను గ్రీన్‌లాండ్ నాయకులు తిరస్కరించారు. తమ ప్రాంత భవిష్యత్తును విదేశాలు నిర్ణయించలేవని

గ్రీన్‌లాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ పేర్కొన్నారు. నాటో దేశాలు కూడా యూఎస్ ప్రణాళికపై ఆందోళన వ్యక్తంచేశాయి. ఈ ద్వీపంలో మొత్తం 57 వేల మంది ప్రజలు ఉన్నారు.

ట్రంప్ సుంకాల వేళ.. అమెరికాకు ఖమేనీ హెచ్చరికలు

విశ్వంభర, నేషనల్ బ్యూరో:

ఇరాన్‌తో వాణిజ్యం జరిపే అన్ని దేశాల పైనా 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చ రికలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హెచ్చరికలు చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఒక పోస్టు పెట్టా రు."మా ఇరాన్ దేశం శత్రువుల ముందు తలొగ్గదని పలుమార్లు చాటిచెప్పాం. ఇప్పటికైనా అమె రికా రాజకీయ నాయకులు తమ మోసపూరిత చర్యలు ఆపాలని, మా దేశానికి ద్రోహం చేస్తోన్న కిరాయి వ్యక్తులపై ఆధారపడటం మానేయాలని హెచ్చరిస్తున్నాం. ఇరాన్ బలమైన, శక్తిమంతమైన దేశం. మాకు శత్రువు గురించి తెలుసు. వారిని ఎదుర్కోవడానికి మేం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉం టాం" అని ఖమేనీ ఖాతాలో రాసుకొచ్చారు. ఇరాన్‌పై చర్యల్లో భాగంగా ఆ దేశంపై వైమానిక దాడులు చేపట్టడం ఒక ఆప్షన్ కావొచ్చని ఇటీవల ట్రంప్ యంత్రాంగం ప్రకటించింది. ఈ క్రమం లోనే 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు, అవి తక్షణమే అమల్లోకి వస్తాయని అధ్యక్షుడు వెల్లడిం చారు. ఇరాన్‌తో ఎక్కువగా వాణిజ్యం చేసే దేశాల్లో చైనా, తుర్కియే, యూఏఈ, ఇరాక్, భారత్ ఉన్నాయి. ఆర్థిక సంక్షోభం వల్ల ఇరాన్‌లో ఆందోళనలు జరుగుతున్నాయి. అదే సమయంలో ప్రభుత్వానికి అనుకూలంగా రాజధాని నగరం టెహ్రాన్‌లోని ఎంఘెలాబ్ స్క్వేర్ వద్ద వేల మంది ప్రదర్శన కారులు గుమిగూడారు. దేశాధ్యక్షుడు పెజెష్కియాన్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి తదితరులు అందులో భాగం కావడం గమనార్హం.

స్కూల్‌కు వచ్చి పిల్లల కిడ్నాప్.. కట్ చేస్తే సీన్ రివర్స్..!

విశ్వంభర, నేషనల్ బ్యూరో:

కర్ణాటకలోని ధార్వాడ్‌లో స్కూల్ పిల్లల కిడ్నాప్‌నకు యత్నించిన ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. ప్రభుత్వ పాఠశాలకు వచ్చిన దుండగుడు పిల్లల్ని అపహరించుకుపోవడం చర్చనీయాంశమైంది. అయితే, అనుకోనివిధంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆ పిల్లలు కిడ్నాపర్ బారినుంచి బయటపడ్డారు. అసలేం జరిగిందంటే.. ధార్వాడ్‌లోని కమలాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మూడోతరగతి చదువుతున్న ఎనిమిదేళ్ల వయసున్న ఇద్దరు పిల్లలు మధ్యాహ్నభోజనం తర్వాత తిరిగి క్లాస్‌రూమ్‌లోకి రాలేదు. స్కూల్ యాజమాన్యం, సిబ్బంది ఎంత వెతికినా కనిపించకపోవడంతో వారి తల్లిదండ్రులను ఆరా తీశారు. పిల్లలు వారి ఇళ్లకు కూడా వెళ్లలేదని తెలియడంతో స్థానికంగా ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌లను చూశారు. దీంతో వారు కిడ్నాప్‌నకు గురైనట్లు తెలిసింది. లంచ్ బ్రేక్ సమయంలో ఓ వ్యక్తి స్కూల్ ప్రాంగణంలోకి వచ్చి పిల్లలతో మాట్లాడినట్లుగా సీసీటీవీలో రికార్డ్ అయ్యింది. ఆ తర్వాత పిల్లలిద్దరినీ బైక్‌పై ఎక్కించుకొని ఆ వ్యక్తి అక్కడి నుంచి వేగంగా వెళ్లిపోయాడు. దీంతో స్కూల్ యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారమిచ్చింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పిల్లల కోసం ముమ్మర గాలింపు చేపట్టారు.అదే సమయంలో పిల్లలను తీసుకెళ్తుండగా ఉత్తర కన్నడ జిల్లాలోని దండేలీ ప్రాంతంలో దుండగుడు నడుపుతున్న బైక్‌కు ప్రమాదం జరిగింది. పోలీసులు అక్కడికి చేరుకుని ఆరాతీయగా అతడు పొంతన లేని సమాధానాలు చెప్పాడు. దీంతో పిల్లలను కిడ్నాప్ చేసినట్లు గుర్తించిన పోలీసులు.. ధార్వాడ్ పోలీసులకు సమాచారమిచ్చారు. వారు అక్కడికి చేరుకుని పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించారు. నిందితుడిని కరీమ్ మేస్త్రీగా గుర్తించారు. అతడిని అరెస్ట్ చేసి ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కిడ్నాప్ వెనక పిల్లల అక్రమ రవాణా ముఠా ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పిల్లల్లో ఒకరికి నిందితుడు తెలుసని, జాతర చూపిస్తానని ఆశ పెట్టి అతనివెంట తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు.

'జననాయగన్'ను కేంద్రం అడ్డుకుంటోంది: రాహుల్ గాంధీ

విశ్వంభర, నేషనల్ బ్యూరో:

ప్రముఖ నటుడు విజయ్ నటించిన 'జననాయగన్' సినిమా వివాదంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఈ సినిమాను కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించారు. తమిళ సంప్రదా యాలపై భాజపా ప్రభుత్వం దాడి చేస్తోందని దుయ్యబట్టారు. "విజయ్ సినిమా విడుదల కాకుండా కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అడ్డుకుంటోంది. అధికారంతో తమిళ ప్రజల గొంతును నొక్కాలని ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారు. అది ఎప్పటికీ సాధ్యం కాదు" అని రాహుల్ విమర్శిం చారు.హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌కు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఉత్తర్వులతో విజయ్ అభిమానులతో సహా, చిత్ర బృందం ఊపిరి పీల్చుకుంది. కానీ, ఆ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. కేసు విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై తాత్కాలిక స్టే విధించింది. తదుపరి విచారణను జనవరి 21వ తేదీకి వాయిదా వేసింది. దీనిపై చిత్ర నిర్మాతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

పాక్-చైనా ఒప్పందం చెల్లదు.. షక్సాగామ్ వ్యాలీపై భారత్ పునరుద్ఘాటన

విశ్వంభర, నేషనల్ బ్యూరో:

వివాదాస్పద షక్సాగామ్ వ్యాలీలోని ప్రాంతం తమ దేశంలో భాగమేనని చైనా చేసిన వాదనను భారత్ మరోసారి తిప్పికొట్టింది. ఆ వ్యాలీ అప్పగింతకు సంబంధించి 1963లో పాకిస్థాన్, చైనా మధ్య జరిగిన ఒప్పందం చట్టవిరుద్ధమని భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వివాదంపై స్పందించారు. "షక్సాగామ్ వ్యాలీని చైనాకు అప్పగిస్తూ బీజింగ్‌తో పాకిస్థాన్ చేసుకున్న ఒప్పందంచెల్లదు. ఆ ప్రాంతంలో జరిగే ఏ కార్యకలాపాలను మేం గుర్తించబోం. చైనా-పాక్ ఆర్థిక కారిడార్ విషయాని కొస్తే.. అది ఆ రెండు దేశాలు సంయుక్తంగా చేస్తోన్న చట్టవిరుద్ధమైన చర్యగానే మేం పరిగణిస్తాం" అని జనరల్ ఉపేంద్ర ద్వివేది స్పష్టం చేశారు.షక్సాగామ్ వ్యాలీ ప్రాంతంలో చైనా చేపట్టిన అభివృద్ధి పనులపై ఈ నెల 9న భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. "పాకిస్థాన్-చైనా పేర్కొంటున్న 1963 నాటి సరిహద్దు ఒప్పందాన్ని మేం ఎప్పటికీ గుర్తించబోం. దీనిపై మా నిర్ణయం మారదు. షక్సాగామ్ వ్యాలీ మా దేశంలో భాగమే" అని స్పష్టం చేసింది. దీనిపై చైనా స్పందిస్తూ.. భారత్‌పై అక్కసు వెళ్లగక్కింది. ఆ ప్రాంతం తమ దేశంలో భాగమేనని, అక్కడ తాము చేపడుతున్న అభివృద్ధి పనులపై భారత్ అభ్యంతరం చెప్పడానికి అవకాశం లేదని పేర్కొంది.

అసలేంటీ షక్సాగామ్ వ్యాలీ..?

షక్సాగామ్ వ్యాలీ కీలకమైన కారకోరమ్ రహదారిలో ఉంది. స్వాతంత్ర్యం రాగానే పాకిస్థాన్ దీన్ని ఆక్రమించుకుంది. అనంతరం దీనిని చైనాకు ధారాదత్తం చేసింది. భారత్‌కు చెందిన ప్రాంతాన్ని ఆక్రమించుకుని మరొక దేశానికి ఇవ్వడం అంతర్జాతీయ చట్టాల ప్రకారం విరుద్ధం. ఈ వ్యాలీని బీజింగ్‌కు అప్పగించడం ద్వారా పాకిస్థాన్‌తో చైనాకు రహదారి సౌకర్యం ఏర్పడింది. దీని మీదుగానే చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవాను బీజింగ్ నిర్మిస్తోంది.

అప్పుడు భూతల దాడులకూ సిద్ధమయ్యాం ఆపరేషన్ సిందూర్‌పై ఆర్మీ చీఫ్

విశ్వంభర, నేషనల్ బ్యూరో:

ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని, త్రివిధ దళాల సమన్వయానికి ఇది నిదర్శనమని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్ సైనిక సంసిద్ధత దీనిద్వారా స్పష్టమైందని పేర్కొన్నారు."ఆపరేషన్ సిందూర్‌ను చాలా కచ్చితత్వంతో అమలుచేశాం. 88 గంటల పాటు సాగిన ఆ ఆపరేషన్‌లో మన సైనిక దళాలు అత్యంత సమర్థంగా పనిచేశాయి. ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేయగలిగాం. దాదాపు 100 మంది ఉగ్రవాదులను హతమార్చాం. ఆ సమయంలో పెద్దఎత్తున బలగాలను సరిహద్దులకు తరలించాం. పాకిస్థాన్ చిన్న తప్పు చేసినా.. భూతల దాడులను ప్రారంభించేందుకు కూడా నాడు మేం పూర్తి సన్నద్ధంగా ఉన్నాం" అని ఆర్మీ చీఫ్ నాటి పరిస్థితులను వివరించారు.అలాగే ఈశాన్య సరిహద్దులో పరిస్థితులు స్థిరంగానే ఉన్నాయని, అయితే అప్రమత్తంగా ఉండటం కీలకమని వెల్లడించారు. చైనా సరిహద్దులోని భద్రత గురించి మాట్లాడుతూ.. భారత మోహరింపులు బలంగా ఉన్నాయని చెప్పారు. భవిష్యత్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటామని పాకిస్థాన్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు చేశారు. జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు సున్నితంగానే ఉన్నా.. ప్రస్తుతం అవి నియంత్రణలోనే ఉన్నాయన్నారు.

హిందువులకు రక్షణ లేదు.. ప్రత్యేక పోలింగ్ బూత్‌లు కావాలి: బంగ్లాదేశ్ హిందూ సంఘం డిమాండ్

విశ్వంభర, నేషనల్ బ్యూరో: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో.. ఆ దేశంలోని ప్రముఖ హిందూ సంఘం అక్కడి ఈసీతో సమావేశమైంది. ఫిబ్రవరిలో పార్లమెంటరీ ఎన్నికలు జరగనున్న వేళ.. హిందూ ఓటర్లకు ఎన్నికల సంఘం అదనపు రక్షణ కల్పించాలని డిమాండ్ చేసింది. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల్లో తమకు రక్షణ లేదని.. ముఖ్యంగా మైనార్టీలపై దాడులు జరుగుతోన్న ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పేర్కొంది. సురక్షితమైన ఓటింగ్ కోసం తమకు ప్రత్యేక పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసింది.బంగ్లాదేశ్ విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్యతో దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. అప్పటినుంచి హిందువులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికే పలువురు ప్రాణాలు కోల్పోయారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట రహదారి భద్రతా చర్యలు: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

విశ్వంభర సంగారెడ్డి:

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పటిష్టమైన రహదారి భద్రతా చర్యలు చేపట్టడం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ప్రావీణ్యఅన్నారు.మంగళవారం కలెక్టరేట్‌లోని మినీసమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయిరహదారి భద్రతా కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఆయా లైన్ డిపార్ట్మెంట్ల అధికారులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలపై కలెక్టర్ సమీక్షించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద గుర్తించిన అంశాలు, ప్రమాదాలకు కారణాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యల పై అధికారులతో విస్తృతంగా చర్చించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ,రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని, ఇందుకోసం అన్ని శాఖల మధ్య సమన్వయం తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి సమగ్ర ప్రణాళికతో ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.నేషనల్ హైవే--65లో గుర్తించిన జంక్షన్ల వద్ద సరిపడా లైటింగ్, సూచిక బోర్డులు, స్టడ్స్, బ్లింకర్స్ ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథరిటీ అధికారులకు ఆదేశించారు. పెద్ద చెట్ల వల్ల లైటింగ్ స్పష్టంగా కనిపించని చోట్ల మున్సిపల్ కమిషనర్, డీపీఓ సహకారంతో రహదారికి ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలనుతొలగించాలని సూచించారు.అదేవిధంగా నేషనల్ హైవే--161పై ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్స్ వద్ద సూచిక బోర్డులు, స్టడ్స్ వంటి రహదారి సూచనలుఏర్పాటు చేయాలనితెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా పటిష్ట చర్యలుచేపట్టాలన్నారు.రోడ్డు ప్రమాదాల్లో అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు ప్రతిపాదిత ప్రాంతాల్లో ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, 108 అంబులెన్స్ వాహనాలకు అవసరమైన పరికరాల కోసం ప్రతి పాదనలు పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. అంబులెన్స్ డ్రైవర్లకు, ఎన్‌హెచ్‌ఏఐ అంబులెన్స్ డ్రైవర్లకు అత్యవసర వైద్య సేవలు, సీపీఆర్‌పై శిక్షణ అందించాలని ఆదేశించారు.

సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు తదుపరి సమావేశానికి యాక్షన్ టేకెన్ రిపోర్టుతో హాజరుకావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, డీఎం అండ్ హెచ్ఓ వసంత్ రావు, ఆర్డీవో రాజేందర్, జిల్లా రవాణా అధికారి అరుణ, తదితరులు పాల్గొన్నారు.అనం తరం నిమ్జ్, టీజీఐఐసి, ట్రిపుల్ ఆర్ తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ, రైతులకు మంజూరైన పరిహార అవార్డుల చెల్లింపుల వివరాలు, పెండింగ్ భూసేకరణ ప్రక్రియ పురోగతి ,రైతులకు ఇంకా చెల్లించాల్సిన చెల్లింపులపై కలెక్టర్ సమీక్షించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

తల్లిదండ్రులను పట్టించుకోని ప్రభుత్వ ఉద్యోగులకు హెచ్చరిక...

విశ్వంభర, రామన్నపేట:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన వివరాల ప్రకారం, తల్లిదండ్రులను పట్టించుకోని ప్రభుత్వ ఉద్యోగుల మీద ఫిర్యాదు అందితే చాలు, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చట్టం చేసి వారి జీతంలో 10-15 శాతం కట్ చేసి నేరుగా వారి తల్లిదండ్రుల అకౌంట్లో వేసే విధంగా చట్టం చేస్తామని అంటున్నారు. కానీ ఏ తల్లిదండ్రులు పిల్లల మీద ఫిర్యాదు చేయరు, అది తల్లిదండ్రుల గొప్పతనం. కానీ మానసికంగా కృంగిపోతుంటారు, ఫిర్యాదు చేస్తే లేని పోని సమస్యలు, కుటుంబ కలహాలు వస్తుంటాయి, ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్న ఇళ్లలో తల్లిదండ్రులు పిల్లల భాగస్వామ్యంలో పడి నిరాదరణకు గురి అవుతున్నారు. అందరూ అలా చేస్తున్నారని తాను అనడం లేదని, కానీ కొంతమంది తల్లిదం డ్రులు నిరాదరణకు గురి అవుతున్నారని ఇది వాస్తవమని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, యాదాద్రి భువనగిరి జిల్లా,రామన్నపేట మండలం, సిరిపురం గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసి రాపోలు నిర్మలా నరసింహా అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఫిర్యాదు చేసినా, చేయకపోయినా తల్లిదండ్రుల అకౌంట్లో ఎంతో కొంత డబ్బులు పడే విధంగా చట్టం చేయాలని, లేదా ఎలాంటి షరతులు లేకుండా వయసుని ప్రామాణికంగా తీసుకొని ఉద్యోగాలు ఉన్నా భూములు ఉన్నా, ఎవర్ని పక్కకు పెట్టకుండా ప్రభుత్వానికి అప్లై చేసుకున్న వారందరికీ వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వాలని, 60 సంవత్సరాల దాకా ప్రత్యక్షంగానో పరోక్షంగానో ప్రభుత్వాలకు పన్నులు కట్టినారని, వృద్ధాప్యంలో వారికి ప్రభుత్వం ఇస్తున్న గౌరవం పెన్షన్ అని, పెన్షన్ వస్తే వారు మానసికంగా ఆత్మాభిమానంతో సంతోషంగా ఉంటారని, న్యాయ శాస్త్రంలో వందమంది దోషులు తప్పించుకున్నా, ఒక్క నిర్దోషికి శిక్ష పడకూడదు అని అంటారని, అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఒక్క వృద్ధుడు కూడా కంటనీరు పెట్టుకోకుండా రాష్ట్ర పెద్దగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనసుతో ఆలోచించి వృద్ధులందరికీ పెన్షన్ ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.

డిండి ఎత్తిపోతుల పునరావాస భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

విశ్వంభర, డిండి:

డిండి మండల కేంద్రంలో డిండి ఎత్తిపోతుల పథకం కింద భూసేకరణ,పునరావాస సమస్యలను అధిగమించి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బిచంద్రశేఖర్ అన్నారు.మంగళవారం డిండిసమీపంలోని మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు డిండి రిజర్వాయర్ ను సందర్శించారు. ఇరిగేషన్ శాఖ అతిథి గృహంలో ఇంజనీరింగ్ అధికారులతో నిర్మాణంలో ఉన్న డిండి ఎత్తిపోతల పథకం పై సమీక్ష నిర్వహించారు.ఇంజనీరింగ్ అధికారుల ద్వారా డిండి లిఫ్ట్ ఇరిగేషన్ వివరాలను అడగ్గా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, ఎలమందయ్య, యాదన్ కుమార్, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ వివరాలను జిల్లా కలెక్టర్ కు తెలియజేస్తూ మూడు లక్షల 41 వేల ఎకరాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం పనులను 6190 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగిందని, భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ తదితర పనులకు ఇప్పటివరకు 4450 కోట్ల రూపాయల చెల్లింపులు సైతం పూర్తయినట్లు తెలిపారు. హెడ్ వర్క్ కు సంబంధించి ప్రభుత్వం ఇటీవలే నిర్ణయం తీసుకున్నందున పనులు ఊపందుకున్నాయని,7 ప్యాకేజీలలో ఈ ప్రాజెక్టు పనుల ు జరుగుతున్నట్లు తెలిపారు. ప్రాజక్ట్ పనులలో భాగంగా అక్కడక్కడ భూ సేకరణ సమస్యలు, ఆర్ అండ్ ఆర్ సమస్యలు ఉన్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ భూసేకరణ చెల్లింపులు, పెండింగ్ ఆర్ అండ్ ఆర్ సమస్యలన్నింటిని తనకు సమర్పించాలని ఆదేశించారు. అవార్డు జారీ చేసినప్పటికీ ఇంకా ఎక్కడైనా చెల్లింపులు జరగని చోట త్వరగా పూర్తిచేయాలన్నారు. అలాగే భవిష్యత్తు భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ చెల్లింపులపై కూడా పూర్తి వివరాలు సమర్పించాల్సిం

దిగా ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమం లోఆర్డీవో రమణారెడ్డి , ఇంజనీరింగ్ అధికారులు, ఎమ్మార్వో శ్రీనివాస్ గౌడ్,తదితరులు హాజరయ్యారు.

ప్రతి నియోజకవర్గానికి ఒక జర్నలిస్టుకు కార్పొరేటర్‌గా అవకాశం ఇవ్వాలి

విశ్వంభర, మేడ్చల్:

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా విశ్వంబర: రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈసారి జర్నలిస్టులకు అన్ని నియోజకవర్గాల్లో ఒక డివిజన్ కు కార్పొరేటర్‌గా సముచిత అవకాశాలు కల్పిం చాలిఅని భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యంగౌడ్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియాకు తగిన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనాఉందని, ప్రజాసమస్యలు పరిష్కరించడంలో అభివృద్ధి చేయడంలో ఒక జర్నలిస్టుకు తెలిసినట్టు మరి ఎవరికి తెలియదని ,ప్రాంతీయ సమస్యలను ప్రభుత్వాల ముందుకు తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి వారిని రాజకీయంగా ప్రోత్సహించడం ద్వారా ప్రజాస్వామ్యం మరిం త బలోపేతం అవుతుందని సత్యంగౌడ్ పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ నియోజకవర్గాల్లో ప్రజలతో నిత్యం మమేకమై ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించగలసామర్థ్యం కలిగి ఉన్నారని,యూని ఫామ్ లేకుండా,జీతాలు లేకున్నా నిస్వార్థంగా ప్రజాసేవ చేసే జర్నలిస్ట్ లకు రాజకీయ అవకాశాలు కల్పిస్తే ప్రజలకు మరిన్ని సేవాలం దించగలరని,ఇప్పటి వరకు కొన్ని నియోజకవర్గాలకే పరిమితమైన అవకాశాలు ఈసారిరాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జర్నలిస్టులకు అవకాశంఇవ్వాలని రాజకీయపార్టీలు ఆదిశగా ఆలోచించాలని, దీనివల్ల రాజకీయాల్లో అభివృద్ధి, పారదర్శకత పెరుగుతాయని జర్నలిస్ట్ సంఘాలు అభిప్రాయం వ్యక్తశీ చేస్తున్నాయని సత్యంగౌడ్ అన్నారు.ఈ అంశంపై రాజకీయ పార్టీల అధిష్టానాలు ఎలాస్పందిస్తాయో,జర్నలిస్టులకువాస్తవంగా ఎలాంటి అవకాశాలు కల్పిస్తారో వేచి చూడాల్సి ఉంది. అయితే ఈ డిమాండ్ మాత్రం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంటుందనే చెప్పాలి.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుంది, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,

విశ్వంభర, మహబూబాబాద్:

ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం సమన్వయంతో అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంగళవారం, మహబూబాబాద్ పట్టణ పరిధిలో గల పలు అభివృద్ధి పనులకు గాను శంకుస్థాపనలు, శిలాఫలకాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి మంత్రి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అలాగే శిలాఫలకాలను ప్రారంభించారు.ఇందులో భాగంగా మహబూబాబాద్ పట్టణంలో గల ఇల్లందు రోడ్ లోని 17వ వార్డులో రూ. 55 లక్షల విలువ కలిగిన సీసీ రోడ్లు, మురుగు కాలువలు, పైపు లైన్ నిర్మాణం, అదే విధంగా బేతోలు పరిధిలోని 6వ వార్డులో రూ. 50 లక్షల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, అలాగే రూ. 7 కోట్లతో బంధం చెరువు సుందరీకరణ పనులు, రూ. 64 లక్షల వ్యయంతో 19వ వార్డులోని పలు అభివృద్ధి పనుల కోసం, అంతే కాకుండా రూ. 40 లక్షల వ్యయంతో 33వ వార్డు, తహసిల్దార్ కార్యాలయం వద్ద అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, రూ. మూడు కోట్లతో 23వ వార్డులో అంతర్గత రోడ్లు, రూ. 59 లక్షల వ్యయంతో జంక్షన్ పరిధిలో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, రూ. 12 కోట్ల వ్యయంతో 11వ వార్డులోని నందన గార్డెన్ రోడ్డు నందు హస్తినాపురం కాలనీ అభివృద్ధి, వరద ముంపు నివారణకు మురుగు కాలువల నిర్మాణ పనులు, రూ. 50 లక్షల వ్యయంతో ఇల్లందు రోడ్డులో గల 6, 17వ వార్డు జ్యోతిరావు ఫూలే జంక్షన్ ప్రాంతం అభివృద్ధి పనులు, సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, రూ. కోటి రూపాయల వ్యయంతో 32, 18వ వార్డులలో బొడ్రాయి సెంటర్ ప్రాంతం అభివృద్ధి పనులకు, రూ. కోటి వ్యయంతో 13, 14వ వార్డుల్లో మోర్ సూపర్ మార్కెట్ వద్ద బస్టాండ్ రోడ్డు అభివృద్ధి పనులకు గాను శంకుస్థాపనలు చేసి, శిలాఫలకాలు వేసి, పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రతి పేదవాడికి అండగా నిలుస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిబద్ధతతో అమలు చేస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమాన ప్రాధాన్యతతో అమలు చేస్తూ ప్రజలకు ప్రత్యక్ష లబ్ధి చేకూరుస్తున్నట్లు తెలిపారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని అన్నారు,ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశ్వంభర, దేవరకొండ:

రాష్ట్ర ప్రజలకు, నల్గొండ జిల్లా ప్రజలకు దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో మకర సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలు నింపాలని కోరు కున్నారు. మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమన్నారు. ఈసంక్రాంతి ప్రజలజీవితాల్లో ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు నింపాలని, నూతన వెలుగులు, సరి కొత్త విజయాలు కలగాలని, ఆకాంక్షించారు.ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండగను ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలన్నారు.

గ్రామపంచాయతీకి నూతన ట్రాలీ అందజేత

విశ్వంభర, ఆమనగల్లు :

శెట్టిపల్లి గ్రామ పంచాయతీ కొత్త ట్రాక్టర్ ట్రాలీని పారిశుద్ధ్య కార్మికులకి అందజేసిన నూతన సర్పంచ్ జంగమ్మ-వెంకటయ్య మరియు ఉప సర్పంచ్ కృష్ణ ప్రసాద్.మెరుగైన మౌలిక సదుపాయాలే లక్ష్యంగా.మన గ్రామ అభివృద్ధి పథంలో మరో అడుగు వేశామని సర్పంచ్, ఉప సర్పంచ్ తెలిపారు. ఆమనగల్ మండలం,శెట్టిపల్లి గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ద్వారా ట్రాక్టర్ ట్రాలీని పారిశుద్ధ్య కార్మికులకి అందజేయడం జరిగింది.మరియు "అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మ్యాన్‌హోల్కవరు నిర్మించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగమ్మ-వెంకటయ్య మరియు ఉప సర్పంచ్ కృష్ణప్రసాద్ ,వార్డు సభ్యులు యు.దామోదర్ మరియు టి.రాములు,యాదయ్య,రాములు గౌడ్, రవి, కేశయ్య ,శంకర్, పర్వతాలు ,ప్రసాద్, రవి,యాదగిరిరావు,ఎల్లయ్య పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యం

విశ్వంభర, నాగారం:

గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయడం లక్ష్యం గా ప్రభుత్వం పని చేస్తుందని డి పి వో యాదయ్య అన్నారు.మంగళవారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామ పంచాయతీలో సి ఎం కప్ క్రీడల ప్రారంభోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడా కారుల నైపుణ్యని వెలికి తీయడం కోసం సీఎం కప్ క్రీడలు నిర్వహిసున్నామని అన్నారు.క్రీడా కారులలో గ్రామ స్థాయిలో మట్టిలో మాణిక్యాలు ఉంటాయని అన్నారు. ఆర్థిక కారణాలతో వెనుకబడిపోతున్నారు అని అన్నారు. సిఎంకప్ క్రీడ ద్వారా జిల్లా రాష్ట్ర స్థాయి వరకు వెళ్ళే అవకాశం ఉందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సి ఐ నాగేశ్వరరావు తహసిల్దార్ హరి కిషోర్ శర్మ ఎంపీడీవో భీమ్ సింగ్ ఎస్ ఐ చిరంజీవి ఎం ఈ ఓ ప్రభాకర్ ఏ పి వో రవి కార్యదర్శులు అరుణ మల్లీశ్వర్ చంద్ర శేఖర్ సతీష్ నరేష్ భవానీ సర్పంచులు బయ్యం సుజాత వెంకన్న ఆకుల బుచ్చిబాబు బుక్క శ్రీను గుంటకండ్ల రామచంద్రారెడ్డి వడ్డే వెంకన్న తారల కవిత ఆంజనేయులు దోమలపెల్లి సంధ్య గోవర్ధన్ ఉపసర్పంచ్ లు నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ధర్మాజీపేటలో మంత్రికి నిరసన సెగ మంత్రి హామీతో విరమణ

విశ్వంభర, సిద్దిపేట:

దుబ్బాకమున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేటలో సీసీ, డ్రైనేజి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ కి చేదు అనుభవం ఎదురైంది. అయ్యా.. మంత్రిగారు రెండు లక్షల రుణమాఫీ ఎటుపాయే, అయ్యా మంత్రి గారు రైతు భరోసా ఎప్పుడిస్తారూ అంటూ ప్లకార్డులతో ధర్మాజీపేట వార్డులో రైతులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతు రుణమాఫీ, రైతు భరోసా కానీ వారి వివరాలను అధికారులు సేకరించి నివేదిక తెప్పించుకుని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి హామీతో రైతులు నిరసన విరమించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశ్వంభర, మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరణ, ఈ కార్యక్రమానికి జిల్లా డీఈవో రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ఎగ్జామ్ బ్రాంచ్ ఇన్‌చార్జి శ్రీరాములు సార్, చింతపల్లి హెడ్మాస్టర్ శంకర్ సార్, డీఆర్ కాలేజ్ మల్లేశం సార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు గండు మురళి ప్రైవేట్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ తరపున ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను డీఈవో గారికి తెలియజేశారు. వాటిపై సానుకూలంగా స్పందించాలని కోరారు.అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చేపూరు రవి, కోశాధికారి రాంబాబు, వ్యాయామ ఉపాధ్యాయుడు వినోద్, మహేశ్వర్ సార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యా రంగ అభివృద్ధికి ప్రైవేట్ ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వక్తలు పేర్కొన్నారు.

దుబ్బాక మున్సిపాల్టీ అభివృద్ధికి కృషి: మంత్రి వివేక్ వెంకటస్వామి

విశ్వంభర,సిద్దిపేట:
మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ప్రభుత్వం దుబ్బాక మున్సిపాలిటీలోని 20 వార్డుల అభివృద్ధి కోసం విడుదల చేసిన 10కోట్ల రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీ పనులకు ఎస్సీ ఎస్టీ కమిషన చైర్మన్ బక్కి వెంకటయ్య , మెదక్ ఎంపీ రఘునందన్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిలతో కలిసి ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో మున్సిపాలిటీలో నిధులు లేకున్నా సాంక్షన్ లెటర్ చూపించి నిధులు ఉన్నాయని చెప్పడం జరిగిందన్నారు. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి 8లక్షల కోట్లు అప్పుతో రాష్ట్రం వెనుకబడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి నాయకత్వంలో 11 శాతం ఉన్న రుణాలకు ఎక్కవ సమయం కేటాయించి 10 కోట్ల రూపాయలు దుబ్బాక మున్సిపాలిటీ కి విడుదల చేసిందన్నారు.ఒక్కో వార్డ్ కి రూ. 50 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇండ్లు, పేద ప్రజలకు సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, గ్యారెంటీ కార్డు అమలు చేయాలని సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. రూ. రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ జరిగేలా చూస్తానని, ప్రభుత్వం సన్నరకం వరి పండించిన రైతులకు అదనంగా 500 బోనాస్ కేటాయించిందని తెలిపారు. మంత్రి వెంట కలెక్టర్

హైమవతి, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, బురాని శ్రీకాంత్ ఉన్నారు.

మహిళకు లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం

విశ్వంభర,భద్రాచలం:
లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతిని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ ఆధ్వర్యంలో సేవాభావంతో కూడిన మానవతా కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు క్లబ్ నాయకులు తెలిపారు. బూర్గంపాడు మండలం నాగినేనిప్రోలు గ్రామానికి చెందిన వలదాసు వెంకటమ్మ అనే మహిళ నరాల సంబంధిత అరుదైన వ్యాధితో గత తొమ్మిది నెలలుగా బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో నిరంతర వైద్య చికిత్స పొందుతున్నారు. దీర్ఘకాలిక చికిత్స కారణంగా ఆమె కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ సభ్యులు వెంటనే స్పందించి సహాయానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా బాధితురాలి భర్త వలదాసు సోమయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు చల్ల గుళ్ల నాగేశ్వర రావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అనేది సేవకే అంకితమైన సంస్థగా సమాజంలో బాధలో ఉన్నవారికి తోడుగా నిలుస్తుందని తెలిపారు. అనారోగ్యం కారణంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు చేయూతనివ్వడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని పేర్కొన్నారు. కోశాధికారి భరత్ కుమార్ మాట్లాడుతూ సభ్యుల సమిష్టి సహకారంతోనే ఇలాంటి మానవతా కార్యక్రమాలు సాధ్యమవుతున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ క్లబ్ అధ్యక్షులు చల్ల గుళ్ల నాగేశ్వర రావు, కోశాధికారి భరత్ కుమార్, సభ్యులు సిద్ధారెడ్డి, నరసింహాచారి, సూర్యనారాయణ తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా నిలిచారు. లయన్స్ క్లబ్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం స్థానికంగా అభినందనలు అందుకుంటూ మానవతా విలువలకు ప్రతీకగా నిలిచింది.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

విశ్వంభర, భద్రాచలం:
మహిళలు చదువు, ఉద్యోగం, సామాజిక సేవతో పాటు అన్ని రంగాల్లో ముందుండి రాణించాలని భద్రాచలం పట్టణ సర్పంచ్ పూనెం కృష్ణ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని భద్రాచలం పట్టణంలోని ఏఎస్ఆర్ కాలనీలో జిమ్ రవి ఆధ్వర్యంలో మహిళల కోసం నిర్వహించిన ముగ్గుల పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి అనేది తెలుగు ప్రజల ప్రధాన పండుగ అని, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కలిసి ఆనందంగా జరుపుకునే పండుగగా నిలిచిందన్నారు. ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసి పండుగ శోభను పెంచే సంప్రదాయం మన సంస్కృతిలో ప్రత్యేకతగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఏఎస్ఆర్ కాలనీలో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీల్లో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారని, ప్రతి ఒక్కరూ ఎంతో అందంగా ముగ్గులు వేసి పండుగ వాతావరణాన్ని సృష్టించారని ప్రశంసించారు. 17వ వార్డు మెంబర్ సున్నం భూలక్ష్మి మాట్లాడుతూ మహిళల ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతో అవసరమని అన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ కృష్ణ ప్రసాద్ మహిళల ఆరోగ్యం కుటుంబ సంక్షేమంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. జర్నలిస్ట్ స్థానికంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ అధినేత విజ్జిగిరి రాజా కిరణ్, శ్రీ వాసవి మాత సేవ నిధి చలవాది చారిటీస్ ఫౌండర్ రవి మాట్లాడుతూ మహిళల కోసం ఇలాంటి కార్యక్రమాలు

నిర్వహించడం అభినందనీయమని భవిష్యత్తులో కూడా సహకారం అందిస్తామని తెలిపారు. ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు.

నూతన పాలకవర్గానికి ఘన సన్మానం

విశ్వంభర, నిజామాబాద్:

కామారెడ్డి జిల్లా,లరామారెడ్డి మండలం,అన్నారం గ్రామందలోని డ్వాక్రా మహిళా సంఘం సభ్యులు, సీసీ శ్రీనివాస్,వోఏలులతో పాటు నూతన సర్పంచ్ లతా శ్రీనివాస్, ఉపసర్పంచ్ దయానంద్‌లను పాల కవర్గానికి మంగళవారం ఘన సన్మానం చేశారు. ఈ ఉత్సవాత్మక కార్యక్రమం గ్రామ ప్రజలలో ఉత్సాహాన్ని రేకెత్తించింది.కార్యక్రమంలో మద్దికుంట లావణ్య, పద్మ, భవాని, లావణ్య గ్రామ సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. నూతన పాలకుల పట్ల గ్రామస్తులు చూపిన ఈ మమత, గ్రామాభివృద్ధికి కొత్త ఊపిరి పోస్తుందని అందరూ భావించారు. ఈ సందర్భంగా పాలకులు గ్రామ శ్రేయస్సు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సన్మానోత్సవం గ్రామంలో ఐక్యత, సహకార భావాన్ని మరింత బలపరిచింది. ప్రజల పాల్గొన్న ఈ కార్యక్రమం గ్రామ పంచాయతీ వ్యవస్థలో ప్రజాసమీక్షణకు ముఖ్యమైనదిగా నిలిచింది.

రాళ్ల భూమిలో విరబూసిన మామిడి తోట..

విశ్వంభర,ఇనుగుర్తి:

వ్యవసాయానికి అనువుగా లేని రాళ్లు,బోళ్ళ భూమిలో మామిడి తోటలవిరబూసినఉదంతం మహ బూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే అయ్యగారు పల్లి సేంద్రియ రైతు పెండెం వెంకన్న పటేల్ తమకు ఉండబడిన 9 ఎకరాల భూమి రాళ్లు బోళ్ళతో ఉండేది.వ్యవసాయ సాగుకు యోగ్యంగా లేదు. దీంతో ఆ రైతు 18 సంవత్సరాల క్రితం మామిడి చెట్లను నాటాడు. ఈ సందర్భంగా రైతు వెంకన్న పటేల్ మాట్లాడుతూ..తమ భూమిని కౌలు కు సైతం ఎవరు తీసుకోని సమయం లో మామిడి తోట పెట్టాలనే ఆలోచన వచ్చింది. కేసరి రకం తో పాటు బెంగనపల్లి కొన్ని చెట్లను నాటామన్నారు. రాళ్ల బోళ్ళ భూమి లో తేమశాతం తో పాటు పోషక పదార్థాలు మామిడి తోటకు అనుముగా ఉంటాయని చెప్పారు. అందుకే తన మామిడి తోట అధికంగా దిగుబడిన సైతం ఇస్తుందని తెలిపారు. కేసరి రకం మామిడి పండ్లకు ధర సైతం ఎక్కువ గానే ఉంటుందన్నారు.ఇతర పంటల కన్నా తక్కువ ఖర్చులతో అధిక ఆదాయం పొందుతున్నట్లు వెల్లడించారు.

రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాలు..

విశ్వంభర, సంగారెడ్డి:

రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్ 2026 పేరిట ప్రత్యేక ఉద్యమం ప్రారంభం జిల్లా పరితోష్ పంకజ్ ఆదేశాల సదాశివ పేట మండల్ వెల్దూర్ గ్రామంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా పోలీస్, రవాణా, ఆరోగ్య శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఉద్యమమే "అరైవ్ అలైవ్ – 2026 అని, జిల్లా వ్యాప్తంగా 10 రోజుల రోడ్డు భద్రత పై వివిధ రకాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, ఫస్ట్ ఎయిడ్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలపై క్లుప్తంగా వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ విదిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించాలని, తమతో పాటు ఇతరుల ప్రాణ భద్రతకు సహకరించి, క్షేమంగా వాహనాలు నడపుతూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. ప్రజలను చైతన్యపరచడం జరుగుతుంది.

శ్రీ రామగిరి సర్పంచ్ కు 'వేం'సన్మానం..

విశ్వంభర,నెల్లికుదురు: మండలంలోని శ్రీరామగిరి సర్పంచి మాదరి ప్రశాంత్ ను ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి శాలువాతోసన్మానించారు.మహబూబాబాద్‌లోనికార్యక్రమం కోసం వెళ్తున్న క్రమంలో నెల్లికుదురు లో పార్టీ శ్రేణులు మంగళవారం నరేందర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ ప్రశాంత్ ను ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి గుర్తించి సత్కరించారు. ప్రశాంత్ మాట్లాడుతూ తమను వేం సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. పెద్దల ఆశీస్సులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. వేం తో పాటు పార్టీ జిల్లా మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీ

విశ్వంభర, భద్రాచలం:

భద్రాచలం పట్టణంలోని నాలుగో వార్డు మేదర్ బజార్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రేపాక సాయి అఖిల్ మరియు త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమం అత్యంత ఘనంగా ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి నాలుగో వార్డు మహిళలు అధిక సంఖ్యలోరంగురంగుల ముగ్గులు వేసి అందరినీ ఆకట్టుకున్నారు ఈ ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావుచేతుల మీదగా బహుమతులు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ప్రతిభను ప్రోత్సహించే ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మరింతగా జరగాలని యువత ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు అదేవిధంగా భద్రాచల సర్పంచ్ పూనం కృష్ణ భద్రాచల పట్టణ ఎస్సై స్వప్న గారు నాలుగో వార్డు మెంబర్ బండారు శరత్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలను అభినందించారు మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు కళలను ముందుకు తీసుకెళ్లడం గర్వకారణమని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో రేపాక సాయి అఖిల్ సందీప్ త్రిశూల్ యూత్ సభ్యులు విశేష కృషి చేశారు వార్డు ప్రజల సహకారంతో పాటు యువత ఉత్సాహం ఈ కార్యక్రమాన్ని ఘనవిజయంగా నిలిపిందని నిర్వాహకులు తెలిపారుఈ కార్యక్రమానికి ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ కే సురేష్ వీ3 విశ్వంభర న్యూస్ జిల్లా ప్రతినిధి భద్రాచలం వి ఎన్ కెసిజిఎఫ్ చారుగుండ్ల రామకృష్ణ పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించారు మొత్తం మీద ఈ ముగ్గుల పోటీ కార్యక్రమం మహిళల ప్రతిభకు వేదికగా నిలిచి ప్రజల మన్ననలను పొందుతూ విజయవంతంగా ముగిసింది.

చైనా మాంజాతో తృటిలో తప్పిన ప్రమాదం

విశ్వంభర, నిజామాబాద్:
వ్యవసాయ పనులు పూర్తి చేసుకుని ఇంటికి వెళ్తున్న రైతు గొంతును చైనా మాంజ కోసిన ఘటన నిజామాబాద్ జిల్లాలో జరిగింది. మంగళవారం నవీపేట మండలంలోని నాళేశ్వర్ గ్రామానికి చెందిన రైతు ఆర్మూర్ మణికాంత్ పొలం నుంచి గడ్డిమోపులతో బైక్ పై తీసుకుని వెళ్తుండగా గొంతుకు చైనా మాంజతగిలి తీవ్ర గాయమైంది.మణికాంత్ స్పీడ్‌తక్కువ నడుపడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదం వలన గొంతు భాగంలోగాయం జరిగింది.హుటాహుటిన నందిపేట్ లో ప్రైవేటు ఆసుపత్రికి గ్రామస్తులు తరలించారు.

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

విశ్వంభర, కడ్తాల్:

గ్రామం ఆదర్శంగా నిలవాలంటే పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమని సర్పంచ్ బొప్పిడి గోపాల్ అన్నారు. మంగళవారం కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ..పారిశుధ్య కార్మికులుచేస్తున్న సేవలు మరువలేనివని అన్నారు. జీతాలు తక్కువగా ఉన్నా సమాజ సేవలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. నూతనంగా గెలుపొందిన పాలకవర్గానికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని వారిని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదయ్య, వార్డు సభ్యులు హనుమంతు నాయక్, అనిల్, రమేష్, మంజుల, రాణీ,బొగురమ్మ, శోభ, సరిత పాండు,పంచాయతీ కార్యదర్శి తిరుపతి, తదితరులున్నారు.

గ్రూపు రాజకీయవల్ల పార్టీకి నష్టం

విశ్వంభర, ఆమనగల్లు:

కల్వకుర్తి నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ చేస్తున్న గ్రూపు రాజకీయ వల్ల పార్టీ కి నష్టం జరిగే అవ కాశం ఉందని ఆమనగల్లు పట్టణంలో మంగళవారం ప్రెస్ మీట్ లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఖండించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు గుమ్మకొండ రాజు మాట్లాడుతూ.స్థానిక మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో కల్వకుర్తి మరియు ఆమనగల్ మున్సిపాలిటీ సమన్వయ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసుకొని హా కార్యక్రమానికి మాజీ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కి సమాచారం ఇవ్వకుండా ఏర్పాటు చేస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ మీటింగ్ కు జేరగబోయే మున్సిపల్ ఎలక్షన్ లో తీవ్రమైన నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ గ్రూపు రాజకీయాల వల్ల పార్టీకి నష్టం చేయబో తుందన్నారు. కాబట్టి మాజీ ఎమ్మెల్యే కల్వకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ జైపాల్ యాదవ్ ఇకనైనా ఆమనగల్ మున్సిపాలిటీ ఎలక్షన్లో బిఆర్ఎస్ పార్టీ గెలవాలంటే ఉప్పల్ వెంకటేష్ కి ఆమనగల్ మున్సిపాలిటీ ఎలక్షన్ ఇంచార్జిగా నియమిస్తే ఆమనగల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపొందడం ఖాయమన్నారు.గ్రూపు రాజకీయాల వల్ల పార్టీకి నష్టం జరుగుతుంది.కాబట్టి మీరు అందరూ సమన్వయంతో ఉండి రాబోయే ఎలక్షన్ లో కల్వకుర్తి మరియు ఆమనగల్ మున్సిపల్ ఎలక్షన్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని గుమ్మకొండ రాజు తెలిపారు.కార్యక్రమంలో ఎన్ ఎన్ ఆర్ జగన్ ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ ఇంచార్జ్ ఆమనగల్, వరికుప్పల గణేష్, కిషోర్ నాయక్, జంతుక కిరణ్, కర్రే సుదర్శన్, లక్ష్మణ్ వస్పుల, ఇమ్మానుయేలు వస్పుల, వస్పుల శ్రీ , విమలమ్మ, లలితమ్మ, అమ్మ అమృత, మంగమ్మ, శివ, ముజీద్, హలీం, అఫ్రోజ్, హైమద్, బాల వర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

62వ డివిజన్‌లో సమీక్షా సమావేశం

విశ్వంభర, హనుమకొండ:
హనుమకొండ జిల్లా 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఇంద్రమ్మ ఇండ్లకు సంబంధించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమీక్ష సమావేశంలో , సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో కార్పొరేటర్ జక్కుల రవీంద్ర యాదవ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రొసీడింగ్ లెటర్స్ వచ్చినప్పటికీ, ఆర్థిక కారణాల వల్ల ఇల్లు కట్టుకోలేని లబ్ధిదారుల కోసం తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వంలో రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , వరంగల్ పచ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. తీసుకున్న నిర్ణయం మేరకు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్వయంగా ఇల్లు నిర్మించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. దీనికి సంబంధించిన, ఇల్లు ఏ విధంగా నిర్మించబడుతుందో వివరించే వీడియోను ప్రజలకు ప్రదర్శించారు.ఈ కార్యక్రమం 62 కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో అష్టోనిక్ బిల్డర్స్‌తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.,ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లకుసం బంధిత అధికారులు హౌసింగ్ ఏఈ వెంకటరమణ, వార్డ్ ఆఫీసర్ నర్సింహా రెడ్డి , 62వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు కుమ్మరి నీల, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మంతుర్తి బొంద్యాలు, రామ్,ఆవుల రాజేష్,రవి,తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నియమించిన బిల్డర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

కామారెడ్డిలో సమ్మెపై వినతి పత్రాలు

విశ్వంభర, నిజామాబాద్:
దసరా నుంచి సంక్రాంతి వరకు వేతనాలు రాకపోవడంతో ఎన్‌హెచ్ఎం (జాతీయ ఆరోగ్య మిషన్) కాంట్రాక్ట్,అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు తీవ్రఅసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.తక్కువ జీతాలతో, ఎలాంటి ప్రయోజనాలు లేకుండా ప్రజల ఆరోగ్య సేవలు అందిస్తున్నామని, ప్రభుత్వ పథకాలు పల్లెలు, సామాన్య ప్రజల వరకు చేరేలా చేస్తున్నా మని వారు తెలిపారు.ఈ బుధవారం జిల్లా డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఎన్‌హెచ్ఎం జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు డీఎంహెచ్ఓకు, బాన్సువాడ ఆర్ఎంఓ డాక్టర్ సుజాతకు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న వేతన భత్యాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, జనవరి 14 నుంచి 21 వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి వైద్యారోగ్య సేవలు కొనసాగిస్తూ నిరసన తెలియజేస్తామని హెచ్చరించా రు.ఈ నెల 21 వరకు జీతాలు రాకపోతే 22వ తేదీ నుంచి సమ్మె తీర్చుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి నెల 5వ తేదీలోపు ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించా లని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఎన్‌హె చ్ఎం ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు ఆక్షేపించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయ కులు తాళ్లపల్లి సుమన్, వెంకటరమణ, రాజు, శ్రీకాంత్, పద్మజ, అశ్విని, సుభాషిణి, శోభ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన సదస్సు

విశ్వంభర, కామారెడ్డి:

రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామీణ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రామారెడ్డి మండల కేంద్రంలో నిర్వహించిన సదస్సు సఫలంగా ముగి సింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామా రెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి ని స్థానికు లు ఘనంగా సన్మానించారు.స్థానిక ఎస్ఐ రాజశేఖర్ మార్గదర్శకత్వంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు. రోడ్డు నియమాల పాటించడం, హెల్మెట్ ధరించడం, వేగ పరిమితి పాటించడం వంటి అంశాలపై అడిష నల్ ఎస్పీ వివరించారు.ప్రతి రోడ్డు ప్రమాదం ఒక కుటుంబ దుఃఖానికి కారణం. అవగాహనే ఏకైక మార్గం అని నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ గ్రామ పెద్దలు అడి షనల్ ఎస్పీ లను శాలువతో ఘనంగా సత్కరిం చారు.రామారెడ్డి ప్రాంతంలో రోడ్డు భద్రతను మరిం త పెంచేందుకు భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమా లు నిర్వహిస్తామని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రవీణ్ ఉప సర్పంచ్ నవీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వా హకులు, తదితరులు పాల్గొన్నారు.

క్యూరియాసిటీ పెంచేస్తున్న స్పిరిట్ అప్ డేట్..

రెబల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్ సినిమా థియేటర్స్ లో సందడి చేస్తోంది. మరోవైపు ఆయన అప్ కమింగ్ మూవీ స్పిరిట్ షూటింగ్ కూడా జరుగుతోంది. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ వంగా ఈ సినిమాను తెరకెక్కిస్తుండటంతో అంచనాలు స్కై రేంజ్ లో ఏర్పడుతున్నాయి. స్పిరిట్ సినిమా అనౌన్స్ చేసినప్పటి నుంచే ఈ ప్రాజెక్ట్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యింది. యానిమల్ వంటి వెయ్యి కోట్ల గ్రాసర్ తర్వాత సందీప్ వంగా ప్రభాస్ తో అదే ఫీట్ రిపీట్ చేస్తాడనే రెబల్ ఫ్యాన్స్ ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు. ఇటీవల స్పిరిట్ సినిమా నుంచి న్యూ ఇయర్ స్పెషల్ గా పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ప్రభాస్ కూడా తన బెస్ట్ పోస్టర్ అంటూ చెప్పాడు. గతంలో స్పిరిట్ నుంచి రిలీజ్ చేసిన ఇంట్రో వీడియో కూడా మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. ఇప్పటికే స్పిరిట్ నుంచి రెండు అప్ డేట్స్ రాగా.. ఇక ఇప్పుడు మూడో అప్ డేట్ కూడా ఇవ్వనున్నారనే వార్త ఆసక్తి కలిగిస్తోంది. ఈ సంక్రాంతికి స్పిరిట్ సినిమా నుంచి అప్డేట్ ఇస్తారనే టాక్ వినిపిస్తోంది. మరి ఈ అప్డేట్ ఎలా ఉంటుందనే క్యూరియాసిటీ ఏర్పడుతోంది. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా నటిస్తున్న ఈ చిత్రంలో తిప్రి డిమ్రి హీరోయిన్ గా నటిస్తోంది. టీ సిరీస్ తో కలిసి సందీప్ వంగా నిర్మిస్తున్నారు. సంక్రాంతికి వచ్చే స్పిరిట్ అప్ డేట్ అయినా డార్లింగ్ ఫ్యాన్స్ లో జోష్ తీసుకువస్తుందేమో చూడాలి.

అలాంటి వాడు కావాలి..

- మీనాక్షి చౌదరి

గతేడాది 'సంక్రాంతికి వస్తున్నాం'తో హిట్ కొట్టింది యంగ్ బ్యూటీ మీనాక్షి చౌదరి. ఈ సంక్రాంతికి అనగనగ ఒక రాజు చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమా ఈనెల 14న థియేటర్స్ లోకి రాబోతోంది. ప్రమోషనల్ యాక్టివిటీస్ జరుగుతున్నాయి. రీసెంట్గా జరిగిన ఈవెంట్లో సినిమా విశేషాలతో పాటు తన పర్సనల్ లైఫ్ గురించి కూడా ఇంట్రెస్టింగ్ విషయాలు వెల్లడించింది మీనాక్షి. తనకు కాబోయో లైఫ్ పార్టనర్ ఎలా ఉండాలో ఆమె క్లియర్ గా చెప్పేసింది. తనకు కాబోయో వాడికి కనీస వంద ఎకరాల వరి పొలం, రాజ్మా పంట ఉండాలని చెప్పింది. ఎందుకంటే ఆమెకు రాజ్మా చావల్ తినడం ఇష్టమట. అలాగే తనకు రోజుకు మూడు గిఫ్టులు ఇవ్వాలని అంది. గిఫ్టులు తీసుకోకుండా ఉండటం తన వల్ల కాదని చెప్పింది. తన భర్తకు గతంలో బ్రేకప్స్ జరిగినా పట్టించుకోనని చెప్పడం ఆమె విశాల హృదయానికి నిదర్శనం. సినిమా ఇండస్ట్రీ నుంచి ఎవరినీ కోరుకోవడం లేదని, ఉమ్మడి కుటుంబంలోని అత్తగారు కావాలనుకుంటున్నట్లు మీనాక్షి తెలిపింది. అత్తగారి ఉమ్మడి కుటుంబంలోని డ్రామా ఎక్సిపీరియన్స్ చేయాలని ఉందని ఆమె చెప్పింది. మీనాక్షి తనకు కాబోయో వాడి గురించి చెప్పిన ఈ వీడియో బాగా వ్యూస్ రాబడుతోంది. కెరీర్ పరంగా చూస్తే.. మీనాక్షికి 'అనగనగ ఒక రోజు' సినిమా మరో హిట్ ఇచ్చేలా కనిపిస్తోంది. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్కు వస్తున్న రెస్పాన్స్ తో సినిమా మీద కూడా అంచనాలు బాగానే ఏర్పడుతున్నాయి. లాస్ట్ సంక్రాంతి సక్సెస్‌ను ఆమె రిపీట్ చేస్తే మరింత క్రేజీ హీరోయిన్‌గా మారడం ఖాయం.

ఈమె అక్కినేని హీరోతో ప్రేమలో ఉంది అంటూ కథ కొంతకాలంగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ వార్తలపై పలు సందర్భాలలో మీనాక్షి చౌదరి స్పందిస్తూ ఈ వార్తలను ఖండించారు అయితే తాజాగా నేను చేసుకోబోయే వాడు నటుడు మాత్రం కాకూడదు అంటూ మాట్లాడటంతో మరోసారి అక్కినేని హీరోతో వస్తున్న వార్తలకు పూర్తిగా చెక్ పెట్టినట్టు అయింది. ప్రస్తుతం మీనాక్షి చౌదరి చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక అనగనగా ఒక రాజు సినిమా విషయానికి వస్తే ఈ సినిమా ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇప్పటివరకు సినిమా నుంచి విడుదల చేసిన అప్డేట్స్ మంచి అంచనాలను పెంచుతూ ఈ సంక్రాంతికి మీనాక్షి మరో సక్సెస్ అందుకోబోతున్నారని కూడా స్పష్టమవుతుంది.

నరేష్ 3.0.. మళ్లీ పెళ్లి చేసుకుంటే తప్పేంటి?

శర్వానంద్ హీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కిన 'నారీ నారీ నడుమ మురారి' సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదలవుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో సీనియర్ నటుడు నరేష్ మాట్లాడుతూ సినిమాపై ధీమా వ్యక్తం చేశారు. 'సామజవరగమన' తో తనలో 2.0 వెర్షన్ చూశారని, ఈ సినిమాతో 'నరేష్ 3.0' వెర్షన్ చూస్తారని ఆయన పేర్కొన్నారు. థియేటర్‌లోకి అడుగుపెట్టినప్పటి నుంచి సినిమా ముగిసే వరకు ప్రేక్షకులు నవ్వుతూనే ఉంటారని, తన కెరీర్‌లో ఇది ఒక బెస్ట్ రోల్ అని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సినిమా కచ్చితంగా 'గన్ షాట్' హిట్ అవుతుందని నరేష్ జోస్యం చెప్పారు. అలాగే ఇక సినిమాలో తన పాత్రకు రెండో పెళ్లి జరగడం, దీనిపై వస్తున్న జోక్స్ గురించి నరేష్ తనదైన శైలిలో స్పందించారు. 'సినిమాలో నా పాత్రకు మళ్లీ పెళ్లి అవుతుంది, దానివల్ల వచ్చే ఫన్‌ను అందరూ ఎంజాయ్ చేస్తారు. అయిన మళ్లీ పెళ్లి చేసుకుంటే తప్పేంటి. ఈ కాలంలో ఎంతమంది మళ్లీ పెళ్లి చేసుకోవడం లేదు?' అంటూ నవ్వుతూ సమాధానమిచ్చారు. అలాగే ఈ తరం దర్శకుల్లో రామ్ అబ్బరాజు టీమ్.. కామెడీ సినిమాలకు ఒక వరమని, జంధ్యాల, ఈవీవీ సత్యనారాయణ సినిమాల్లాగే ఈ చిత్రం కూడా ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుందని నరేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజంట్ ఈ మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

'ఎల్లమ్మ' గ్లింప్స్ రిలీజ్ డేట్ ఫిక్స్

హాస్య నటుడిగా మొదలై, దర్శకుడిగా తొలి సినిమాతోనే ఫిల్మ్‌ఫేర్ అవార్డు సాధించిన ఈ యువ దర్శకుడు వేణు యెల్దండి. 'బలగం' సినిమాతో తెలుగు సినీ ప్రేక్షకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు ఈ డైరెక్టర్. ఒక చిన్న గ్రామం.. సరళమైన కథ.. హృదయాన్ని తాకే భావోద్వేగాలు.. ఇవన్నీ కలిసి రూపుదిద్దుకున్న చిత్రమే 'బలగం'. ఇప్పుడు మరోసారి అదే మ్యాజిక్ రిపీట్ చేయడానికి రెడీ అయ్యాడు ఈ డైరెక్టర్. తన నెక్స్ట్ సినిమాను ప్రముఖ నిర్మాత దిల్ రాజు బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌లో రాబోతుందని వెల్లడించారు. తాజాగా వేణు యెల్దండి తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక వీడియోను పోస్ట్ చేశారు. "జనవరి 15న సాయంత్రం 4:05 గంటలకు 'ఎల్లమ్మ' గ్లింప్స్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. దిగ్గజ నిర్మాత దిల్ రాజు, సిరిష్ నిర్మాణంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం, బలగం తర్వాత వేణుకు రెండోది. ఈ సినిమాకు టైటిల్ 'ఎల్లమ్మ' అని సమాచారం. ఇప్పటికే ఈ చిత్రంలో టాలీవుడ్ టాప్ స్టార్స్ నటిస్తున్నారని టాక్. ఇందులో హీరోయిన్‌గా కీర్తి సురేష్, హీరోగా మ్యూజిక్ డైరెక్టర్ దేవీశ్రీ ప్రసాద్ డెబ్యూ చేసే అవకాశాలు ఉన్నాయని సినీ సర్కిల్‌లో జోరుగా ప్రచారం జరుగుతుంది. అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇప్పటి వరకు 'ఎల్లమ్మ'పై ఉన్న ప్రచారాలకు 15 వ తేదీన రిలీజ్ కాబోతున్న గ్లింప్స్‌తో తెరదించే అవకాశం ఉంది. ఈ 'ఎల్లమ్మ' సినిమా కూడా .. బలగం మాదిరిగానే మరో బ్లాక్‌బస్టర్‌గా నిలుస్తుందని వేణు అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

టాక్సిక్‌కు సెన్సార్ అవసరం లేదు..

కన్నడ స్టార్ హీరో యశ్ కేజీఎఫ్ సిరీస్ తో సూపర్ క్రేజ్ తెచ్చుకున్నాడు. ఆ సినిమాలతో యశ్ పాన్ ఇండియా వైడ్ బాగా పాపులర్ అయ్యాడు. ప్రస్తుతం యశ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'టాక్సిక్'. ఈ మూవీ కోసం యశ్ ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఇటీవల ఈ మూవీ నుంచి రిలీజ్ అయిన టీజర్ వివాదాస్పదంగా మారింది. ఈ టీజర్‌లో అశ్లీల సీన్లు ఉన్నాయని ఆరోపిస్తూ కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆప్ రాష్ట్ర యూనిట్ మహిళా విభాగం నాయకులు రాష్ట్ర మహిళా కమిషన్ అధికారులను కలిసి, టీజర్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేసింది. కార్యదర్శి ఉషా మోహన్ సమర్పించిన పిటిషన్‌ను మేరకు కమిషన్ కార్యదర్శి సీబీఎఫ్‌సికు లేఖ రాశారు. యూట్యూబ్‌లో విడుదల చేసే టీజర్స్‌కు సెన్సార్ సర్టిఫికేట్ అవసరం లేదని తాజాగా సీబీఎఫ్‌సి తెలిపింది. థియేటర్స్‌లో ప్రదర్శించే సినిమాలకే సెన్సార్ పర్మిషన్ అవసరం అని యూట్యూబ్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ కావడంతో తమ పరిధిలోనికి రాదని తేల్చి చెప్పింది.

అనిల్ రావిపూడికి

నాగార్జున ఫ్యాన్స్ రిక్వెస్ట్

వరుస విజయాలతో టాలీవుడ్‌లో హిస్టరీ క్రియేట్ చేస్తున్నాడు దర్శకుడు అనిల్ రావిపూడి. తాజాగా 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో మరో భారీ సక్సెస్‌ను తన ఖాతాలో వేసుకున్నారు ఈ యంగ్ డైరెక్టర్. మెగాస్టార్ చిరంజీవిని వింటేజ్ లుక్‌లో చూపిస్తూ ఆయన చేసిన మ్యాజిక్ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. ఈ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఇప్పుడు అక్కినేని అభిమానులు సోషల్ మీడియా వేదికగా అనిల్ రావిపూడికి ఒక ఆసక్తికరమైన రిక్వెస్ట్ పెడుతున్నారు. అదేంటి అంటే.. కింగ్ నాగార్జునతో కూడా ఒక ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్టైనర్ ప్లాన్ చేయమని కోరుతున్నారు. నాగార్జున కెరీర్‌లో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ హిట్ అయిన 'హలో బ్రదర్' తరహాలో, నాగ్ స్టైల్ అండ్ స్వాగ్‌కు అనిల్ రావిపూడి మార్క్ కామెడీ తోడైతే థియేటర్లు దద్దరిల్లడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. నిజానికి అనిల్ రావిపూడి కూడా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో నాగార్జునను డైరెక్ట్ చేయాలని చాలా కాలంగా కోరిక ఉందని తెలిపారు. అయితే ప్రస్తుతం ఆయన చేతిలో 'సంక్రాంతికి వస్తున్నాం' సీక్వెల్ తో పాటు, బాలయ్యతో మరో సినిమా లైన్ లో ఉన్నాయి. ఇవన్నీ పూర్తయిన తర్వాత భవిష్యత్తులో అనిల్‌నాగ్ కాంబినేషన్ సెట్ అయితే మాత్రం ప్రేక్షకులకు అది అసలైన 'కమర్షియల్ ట్రీట్' అవుతుందని చెప్పడంలో సందేహం లేదు.

బాలీవుడ్‌లో హద్దులు దాటుతున్న 'పీఆర్ గేమ్' : తాప్సీ

టాలీవుడ్ యంగ్ హీరో మంచు మనోజ్ తో కలిసి 'ఝుమ్మంది నాదం' అంటూ అల్లరిగా తెలుగు తెరపై అడుగుపెట్టిన కర్లీ హెయిర్ బ్యూటీ తాప్సీ పన్ను. గ్రామర్ కు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ఈ కర్లీ హెయిర్ భామ అగ్రహీరోలతో నటించి మెప్పించింది. వరుస అవకాశాలు దక్కించుకుంటూ.. టాప్ హీరోయిన్ గా ఎదిగింది. ఆ తర్వాత బాలీవుడ్ బాటపట్టి అగ్ర నటీమణులలో ఒకరిగా తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, 'పింక్', 'తాప్పాడ్', 'శభాష్ మిథు' వంటి చిత్రాలతో నటనలో తన సత్తా చాటారు. అయితే, ఇటీవల కాలంలో సినిమాల కంటే తన ముక్కుసూటి తనంతోనే తాప్సీ వార్తల్లో నిలుస్తున్నారు. లేటెస్ట్ గా బాలీవుడ్ పబ్లిసిటీ కల్చర్‌పై ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చిత్ర పరిశ్రమలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ప్రస్తుతం సినిమా ప్రమోషన్స్ అంటే కేవలం తమ సినిమా గొప్పతనాన్ని చెప్పుకోవడం మాత్రమే కాదని, ఇతరులను తక్కువ చేసి చూపించడం కూడా ఒక భాగమైపోయిందని తాప్సీ ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండేళ్లలో బాలీవుడ్ పీఆర్ వ్యూహాలు మరో స్థాయికి చేరాయి. ఇప్పుడున్నది ఆరోగ్యకరమైన పోటీ కాదు. మనల్ని మనం ప్రమోట్ చేసుకోవడానికి, అదే సమయంలో ఇతరులను కిందకు లాగడానికి పీఆర్ టీమ్స్‌కు భారీగా డబ్బులు చెల్లిస్తున్నారు అంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది.

కొన్ని పీఆర్ సంస్థలు తమ క్లయింట్స్ కోసం ఇతర నటులపై నెగటివ్ వార్తలు రాయించడం, సోషల్ మీడియాలో ట్రోల్స్ చేయించడం వంటి 'డర్టీ గేమ్స్' ఆడుతున్నాయని తాప్సీ విమర్శించారు. సినిమా బాగుంటే ప్రేక్షకులు ఆదరిస్తారు. కానీ, ఇతరులపై నిందలు వేసి హైప్ క్రియేట్ చేయాలనుకోవడం తప్పుదారి పట్టించే విధానం అని అన్నారు. ఇలాంటి పీఆర్ యుద్ధాలకు నేను చాలా దూరం అని స్పష్టం చేశారు. ప్రస్తుతం తాప్సీ చేసిన ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతూ.. తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. RNI No : TGTEL/25/A1676, Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com